ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

బుధవారం 05, నవంబర్ 2025 16 పేజీలు






2వ పేజీలో...

## దీపారాధనకు సిద్ధమైన శివాలయాలు

ఖమ్మం కల్చరల్, నవంబరు4 ప్రభాతవార్త

కార్తీక పౌర్ణమి జరుపుకునేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు సిద్ధమయ్యారు. కార్తీక శుద్ధ పౌర్ణమి లేదా కార్తీక పున్నమి అంటే కార్తీకమాసంలో శుక్లపక్షంలో పున్నమి తిథి కలిగిన 15వ రోజు కార్తీక మాసంలో పౌర్ణమి రోజు చాల పవిత్రంగా భావిస్తారు.



మా అధికారం ముందు అంతా తలవంచాల్సిందే

పేటలో పేట్రేగిపోతున్న మట్టి మాఫియా

ఓ ప్రైవేట్ అవసరాలకు రూ.కోట్ల ఎర్త్‌ఫిల్లింగ్

అధికార్లు అడ్డుకున్నా బేఖాతర్

యదావిధిగా అక్రమాలు

తహశీల్దార్ మెడకు కాంగ్రెస్ ఉరితాడు

అడ్డం పెట్టి వార్తలు రాసేయమన్న ఓ కీలక అధికారి

2వ పేజీలో...

# జిల్లా కలెక్టరా.. అయితే మాకేంటి?

అశ్వారావుపేటప్రభాతవార్త : అశ్వారావుపేటలో మట్టి మాఫియా పేట్రేగిపోతున్నది. ఓ ప్రైవేటు అవసరాలకు రూ.కోట్ల విలువైన ఎర్త్ ఫిల్లింగ్. దీనిపై గడచిన కొద్దిరోజులుగా అనేక ఫిర్యాదులు వెల్లువెత్తిన క్రమంలో.,పేట తహశీల్దార్, మైనింగ్ ఎడి లు ఈ దురాగతాన్ని స్వయంగా సందర్శించి తక్షణం ఆపేయాలని హెచ్చరించినా.,విషయం ఏకంగా జిల్లా కలెక్టర్ దృష్టిలో ఉందని చెప్పినా.,దందా యదావిధిగా సాగిపోతున్నది. మొన్న సోమవారం నాడే పైన పేర్కొన్న యంత్రాంగం స్పందించింది. మళ్ళీ ఎలాంటి మట్టి తోలకాలూ జరుపరాదని ఖచ్చితంగా వార్నింగ్ ఇచ్చినా.,ఇక్కడ వీరి ఆదేశాలకు దిక్కుమొక్కూ లేదు. తిరిగి మంగళవారం నాడు యదేచ్ఛగా నిబంధనలు.,అధికారిక ఆదేశాలూ ధిక్కరిస్తున్నారంటే అసలు అశ్వారావుపేటలో ఓ ప్రజాస్వామిక పాలనంటూ ఉందా లేకపోతే అధికారం ఎవరి చేతుల్లో ఉంటే వాళ్ళ పెత్తనమే శాసనమా అనేది ఇప్పుడు తేలాల్సిన అంశం.



2వ పేజీలో...

# సివిల్ డిపార్ట్‌మెంట్‌లోనూ.. అవినీతి?

రోజురోజుకు పెరిగిపోతున్న అవినీతి ఆరోపణలు

క్వాటర్స్ లను తమ అనుచరులకు కట్టబెడుతున్నారు

పర్సంటేజీల కోసం కాంట్రాక్టర్లకు వేధింపులు

పసిగట్టాల్సిన విజిలెన్స్ జాడలేదు

డైరెక్టర్ (పా) ప్రత్యేక దృష్టి సారించాలి

కొత్తగూడెం సింగరేణి, ప్రభాతవార్త: ఎంతో ఘన కీర్తి కలిగిన సింగరేణి సంస్థలో కొంతమంది అవినీతిపరులైన అధికారుల వల్ల సంస్థ ప్రతిష్ట దిగజారుతోంది. ఇటువంటి అవినీతి పరుల వల్ల సంస్థకి కోట్లలో నష్టం వాటిలుతున్న అధికారులు నిమ్మకి నీరెత్తినట్టు ఉండడం విస్మయానికి గురిచేస్తుంది. కొత్తగూడెం కార్పొరేట్ సివిల్ డిపార్ట్మెంట్ లో అధికారుల తీరు వల్ల సంస్థకు అనేక రకాలుగా నష్టం వాటిల్లుతుంది. సంస్థలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు పేరుతో అన్ని గనులు డిపార్ట్మెంట్లలో అధికారులు, కార్మికులకు అవగాహన కల్పిస్తూ అవినీతి ఆక్రమాలకు పాల్పడకుండా సంస్థ ప్రగతికి పాటుపడతామంటూ ప్రతిజ్ఞలు కూడా చేయిస్తున్నారు. ఇన్ని జరుగుతున్నా కానీ కొంతమంది అవినీతిపరులతో మార్చుకోవడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు.




2వ పేజీలో...

# పార్టీ ఆఫీస్ కోసం మా పొట్టలు కొడుతున్నారు

మణుగూరు లో ఘర్షణ ఎవరి వైఫల్యం..

జ్వాల రగిల్చింది ఎవరు?

బలై పోతుంది ఎవరు?

పినపాక నియోజకవర్గ ప్రతినిధి ,ప్రభాతవార్త

పోట్ల గిత్తలు పోరాడుకుంటే లేగ దూడ చనిపోయిందని వెనకటి నానుడి పినపాక నియోజకవర్గం మణుగూరులో ఇదేనానుడిని నిజం చేస్తూ రెండు ప్రధాన పార్టీలు పార్టీ కార్యాలయం కోసం యుద్ధం చేస్తే సమీపంలోని చిరు వ్యాపారుల బతుకులు చిద్రమైపోయాయి. ఆదివారం మణుగూరు పట్టణంలో తెలంగాణ భవన్ వద్ద చోటుచేసుకున్న విధ్వంసకర ఘటన నేపథ్యంలో

## సుడా మాస్టర్ ప్లాన్‌పై ప్రజల స్పందన

ఏళ్ల తరబడి నిలిచిన సుడా మాస్టర్ ప్లాన్‌కి ఇప్పుడు కదలిక

613 అభ్యంతరాలు పరిశీలనలో చివరి రోజు 330 అభ్యంతరాలు

ప్రజల అభ్యంతరాలు రికార్డు స్థాయిలో




ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త

2వ పేజీలో...

## జిల్లా కలెక్టరా.. అయితే మాకేంటి ?

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈలాటి మైనింగ్ కి చాలా అనుమతులు కావాలి. అంత ఆషామాషీ వ్యవహారం కాదు. అయినా మాఫియా లెక్క చేయడంలేదు. ఇది కోట్లల్లో వ్యవ హారం. ఇదేదో ప్రజాహితం కోసం సాగుతున్నది కాదు. ప్రైవేటు వ్యక్తుల స్వార్ధ ప్రయోజనాలకోసం. కాగా కొందరు కీలక నాయకులు మాత్రం పబ్లిక్‌పర్పస్..టౌన్ డెవలెప్‌మెంట్.. వంకాయలు.. బెండకాయలు.. అంటూ అధికార యంత్రాంగాన్ని హడలెత్తిస్తున్నారం టూ కొందరు కీలక అధికారులే ప్రభాతవార్త వద్ద ఆవే దన వ్యక్తం చేయడంతో పాటు., అడ్డం పెట్టి వార్తలు రాయండి.,అప్పుడైనా మేం బయటపడతాం అంటూ తమ నిస్సహాయతను బయటపెట్టుకుంటున్నారంటే పరిస్థితి ఏ స్థాయికి చేరిందో మళ్ళీ చెప్పక్కర్లేదనుకుంటా.

**మాఫియాకి అండగా నిలబడుతున్న నాయకులెవరు**

నేరుగా అధికారులే గగ్గోలు పెడుతున్నారనే విషయాన్ని పై పంక్తిలో చెప్పడం జరిగింది. వారు చాలా మధనపడుతున్నారు. అడ్డగోలుగా పట్టపగలే రూ.కోట్ల విలువైన మట్టిని తవ్వేసి పట్టణ నడిబొడ్డున ఎర్త్ ఫిల్లింగ్ చేస్తున్నా..మీరేం చేస్తున్నారని మంగళవారం సాయంత్రం ప్రభాతవార్త సదరు అధికార్లను ప్రశ్నించినప్పుడు వారు ఇచ్చిన సమాధానం చూస్తే అధికార కాంగ్రెస్ దందాయిజం ఎంతదాకా వెళ్ళిందో అవగతమవుతుంది. ఓ పక్కన జిల్లా కలెక్టర్ ఆదేశాల నేపథ్యంలో తాము పరిస్థితిని అదుపు చేసే ప్రయత్నం చేసినా.,ఈ రాజకీయాలు తమ మెడకు ఉరితాడవుతున్నాయని, కరవమంటే కప్పకీ.., విడవమంటే పాముకీ.,కోపం అన్న సామెతలా తమ పరిస్థితి తయారైందని వారు వాపోయారు. చివరికి ఈ పర్యవసానాలు తమ ఉద్యోగాలకు ఎసరు తెచ్చేదాకా చేరుతుందే మోనని కుటుంబాలు ఆందోళన పడుతున్నాయని నొచ్చుకుంటున్నారంటే.,ఈ దుర్మా ర్గాన్ని ఎవరు అడ్డుకోవాలో అంతా ఆలోచించాలి. ఎవరో ఏదో ఇల్లు కట్టుకుంటున్నారంటే.,ఇంకేదో అంటే ఎవరూ అభ్యంతరం పెట్టరు. కానీ ఇది అది కాదు కదా. నిత్యం లక్షల్లో వ్యాపారం చేసే నలుగురైదుగురు వ్యక్తుల వ్యక్తిగత వ్యాపార కేంద్రం. ఇక్కడ పార్కింగ్ కోసం ఇన్ని కోట్ల విలువైన మట్టిని తవ్వితెచ్చుకు పోసుకుం టున్నారు. సోమవారం అధికారులు వచ్చి ఆపేయమని ఆదేశిస్తే తిరిగి మంగళవారం దర్జాగా నిర్భయంగా మట్టి ట్రాక్టర్లు పెద్దసంఖ్యలో ఇక్కడ ఫిల్లింగ్ చేస్తున్నాయంటే ఈ కాంగ్రెస్ అధికార మదాన్ని ఏమని నిందించాలి. అడ్డుకోవాల్సిన అధికారులు (మైనింగ్ లేదా రెవెన్యూ) బేలతనాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ కాంగ్రెస్ నేతల వల్ల తాము అవస్థలు పడుతు న్నాం.,మీరే వార్తలు రాయండి అంటూ చేతులెత్తేస్తున్నప్పుడు., అసలిక ఇక్కడ వ్యవ స్థలు ఉన్నట్టా మరణించినట్లా. సమాజమంతా ఆలోచించాలి. అయినదానికీ కానిదా నికీ ప్రభాతవార్త ఇలాంటి మట్టి తవ్వకాల విష యంలో ఏనాడూ జోక్యం చేసుకోలేదు. కానీ ఇప్పుడుకూడా వదిలేస్తే పరిస్థితి మరింత దిగజారి పోతుంది. నిరుపేదలెవరైనా ఈ పని చేస్తే అటు రెవెన్యూ ఇటు మైనింగ్ వారు వారిమీద విరుచుకుపడిపోతారు. మరి ఇప్పుడు ఎందుకు చేతగానివాళ్ళలా మిగిలిపోతున్నారు. పెద్దల జోలికి వెళ్ళే ధైర్యం మీకు లేదా. అలాంటప్పుడు ఈ వ్యవస్థలు ఇంకెందుకు. రేపటినుంచీ దీనికి సంబంధించిన సమస్త వ్యవహారాలనూ సీరియల్ గా అందించడం జరుగుతుంది.

## సివిల్ డిపార్ట్మెంట్లో కూడా...

**(మొదటి పేజీ తరువాయి..)**

**క్వాటర్స్ లను తమ అనుచరులకు కట్టబెడుతున్నారు...**

సింగరేణి కార్మికుడు 30 నుండి 40 సంవత్సరాలు తన రక్తాన్ని కరిగించి సంస్థకు లాభాలు తెచ్చి పెడుతున్నా, రిటైర్ అయిన తర్వాత ఒకటి లేక రెండు నెలలకే క్వాటర్ ను ఖాళీ చేస్తే తప్ప కార్మికులకు రావాల్సిన డబ్బులను విడుదల చేయరు. కానీ కొంతమంది అధికారుల అండదండలు ఉంటే ఏళ్ల తరబడి సింగరేణి క్వార్టర్స్ లో నివాసం ఉండవచ్చు అనటానికి సివిల్ డిపార్ట్మెంట్ అధికారుల పనితీరు నిదర్శనం. కార్పొరేట్ సివిల్ డిపార్ట్మెంట్ లో ఒక అధికారి తన వద్ద కాంట్రాక్ట్ లేబర్ గా పనిచేసే తన అనుచరుడికి ఏకంగా ఐదు సంవత్సరాలుగా క్వార్టర్ ఇప్పించడం లో విజయం సాధించాడనే చెప్పాలి. తన వద్ద పనిచేసే వ్యక్తికి క్వార్టర్ కేటాయించడం తో సదరు వ్యక్తి ఏకంగా ఐదు సంవత్సరాలు నుండి ఉచిత కరెంటు ఉచిత నీరు, నివాసం ఏర్పర చుకొని యదేచ్ఛగా తన జీవితాన్ని కొనసా గిస్తున్నాడు. ఐదు సంవత్సరాల నుండి ఎంత కరెంట్ వాడారు అనేది అధికారులు లెక్కలు వేయగలరా, ఒక సామాన్య వ్యక్తికి హెచ్ డి కోటర్స్ కేటాయించడంపై కార్మికులకు ఆశ్చర్యాన్ని కలిగించింది.

**పర్సంటేజీల కోసం కాంట్రాక్టర్లకు వేధింపులు**

ఇదిలా ఉంటే సింగరేణి ఇచ్చే వేతనంతో సింగరేణి పనులు చేయవలసిన సివిల్ డిపార్ట్మెంట్ సిబ్బందిని తాను ఉండే అపార్ట్మెంట్లో సైతం పనులు చేయించడం చర్చకు దారి తీస్తుంది. సదరు అధికారి కాంట్రాక్టర్ లను సైతం వేధిస్తూ ప్రతి పనికి కమిషన్ రూపంలో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటన్నిటికీ కారణం ఆ అధికారి ఏళ్ల తరబడి ఇక్కడ పాతుకుపోయి పెత్తనం చెలాయిస్తు న్నాడని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సివిల్ డిపార్ట్మెంట్ పై ప్రత్యేక దృష్టి సారించి అవినీతిపరులను కట్టడి చేయాలని కార్మికులు కోరుకుంటున్నారు. సింగరేణి సంస్థలో జరిగే అవినీతి పై ప్రత్యేక దృష్టి సారించి నివారించవలసిన విజిలెన్స్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం వెనుక ఆంతర్యం ఏమిటని కార్మికులు చర్చించుకుంటున్నారు. సంస్థకు చెందిన ఆస్తులను నిరంతరం పర్యవేక్షిస్తూ నష్టం వాటిల్లకుండా అదుపు చేయాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. నిత్యం ఏదో ఒకచోట క్వార్టర్స్ ను కబ్జా చేయటం లేక సింగరేణి కరెంటును చోరీ చేయడం మొదలగు విషయాలు వెలుగు చూస్తున్న అధికారులు మాత్రం పట్టించు కోకపోవడం వెనక కారణం ఏమిటని కార్మికులు గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా విజిలెన్స్ అధికారులు మొద్దు నిద్ర విడనాడి సింగరేణి ఆస్తులపై మరియు అవినీతిపరులైన అధికారుల పై ప్రత్యేక నిఘా ఉంచి చర్యలు చేపట్టవల సిందిగా కార్మిక లోకం కోరుకుంటుంది.

**డైరెక్టర్ (పా) ప్రత్యేక దృష్టి సారించాలి**

సంస్థ లో జరిగే అవినీతి అక్రమాలపై డైరెక్టర్ (పా) ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని సంస్థలో పనిచేసే కార్మికులు కోరుకుంటున్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను తక్షణమే ఇక్కడ నుండి బదిలీ చేసి వారిపై శాఖ పరంగా చర్యలు చేపట్టాలని కార్మికులు వేడుకుంటున్నారు.

## సుడా మాస్టర్ ప్లాన్‌పై ప్రజల స్పందన

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త, నవంబర్ 4:**

స్తంభాద్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (సుడా) పరిధిలో నూతన మాస్టర్ ప్లాన్ రూపకల్పన ప్రక్రియ వేగం పుంజుకుంది. ప్రజల నుండి అభ్యంతరాల స్వీకరణ గడువు మంగళవారంతో ముగియగా, మొత్తం 613 అభ్యంతరాలు అందాయి. గడువు చివరి రోజు మాత్రమే 330 అభ్యంతరాలు రావడం విశేషం.

ఖమ్మం నగర పాలక సంస్థ ఏర్పడి 12 ఏళ్ల గడిచినా ఇప్పటివరకు కొత్త మాస్టర్ ప్లాన్ అమలు కాలేదు. పాత మున్సిపాలిటీ ప్రణాళికలో కొంత మార్పులు చేసి కొనసాగిస్తున్నారు. 2017లో సుడా ఏర్పాటుతో ఖమ్మం కార్పొరేషన్ దాని పరిధిలోకి చేరింది. ఈ పరిధికి సరిపడే బృహత్తర మాస్టర్ ప్లాన్ రూపొందించినా, ఆమోద ప్రక్రియ సంవత్సరాలుగా నిలిచిపోయింది.

**అభ్యంతరాల గడువు ముగింపు – ప్రజల అభ్యంతరాలు గణనీయంగా**

సుడా అధికారులు అభ్యంతరాల స్వీకరణకు 90 రోజుల గడువు నిర్ణయించగా, ఆ గడువు ముగిసింది. ప్రజల అభ్యంతరాలు స్వీకరించిన తరువాత టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రస్తుతం క్షేత్రస్థాయి సర్వేలు చేస్తున్నారు. వారం రోజుల్లో నివేదిక పూర్తయ్యే అవకాశం ఉంది. అనంతరం సవరించిన ముసాయిదాను డీటీసీపీ అధికారుల ద్వారా ప్రభుత్వానికి పంపనున్నారు.

**ఖమ్మం నుంచి వైరా వరకు – విస్తారమైన సుడా పరిధి**

సుడా పరిధిలో 573 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం ఉంది. ఖమ్మం కార్పొరేషన్‌తో పాటు రఘునాథపాలెం, కొనిజర్ల, ముదిగొండ, చింతకాని, వైరా, ఖమ్మం రూరల్, కూసుమంచి మండలాలు కూడా ఇందులోకి వచ్చాయి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాంతాలన్నీ కలిపి ఒకే మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేశారు.

**ఏళ్ల తరబడి సాగిన ప్రణాళికా**

జాప్యంసుడా మాస్టర్ ప్లాన్ ఆమోదం ఏళ్ల తరబడి సాగుతున్న ప్రాసెస్‌గా మారింది. బెంగళూరుకు చెందిన ఒక సంస్థకు ప్లాన్ తయారీ బాధ్యత అప్పగించగా, ఆ సంస్థ ప్రతినిధులు ఖమ్మంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రజలతో, కార్పొరేటర్లతో, నిపుణులతో సమావేశాలు నిర్వహించారు. ఆ సూచనల ఆధారంగా ముసాయిదా రూపొందించి ప్రభుత్వానికి పంపారు. కానీ నిజామాబాద్, కరీంనగర్ మాస్టర్ ప్లాన్ వివాదాల ప్రభావం కారణంగా ఖమ్మం ప్రణాళిక నిలిచిపోయింది. దాంతో నాలుగేళ్లుగా ఈ ప్రక్రియ పెండింగ్‌లో ఉంది.

**బఫర్ జోన్లు, రోడ్లు, నివాస కేటాయింపులపై అభ్యంతరాలు**

నూతన మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన 613 అభ్యంతరాలు ప్రధానంగా బఫర్ జోన్లు, నివాస మరియు వాణిజ్య ప్రాంతాల కేటాయింపు, రహదారుల విస్తరణ వంటి అంశాలపైనే ఉన్నాయి. ఈ అభ్యంతరాలన్నింటినీ పరిశీలించి తుది ముసాయిదా సిద్ధం చేస్తామని, ఆమోదం వచ్చిన వెంటనే సుడా పరిధిలో కొత్త మాస్టర్ ప్లాన్ అమలులోకి వస్తుందని సుడా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ రాజకుమార్ తెలిపారు.మాస్టర్ ప్లాన్ అమలుతో సుడా పరిధిలోని ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని, పట్టణ రూపకల్పనలో నూతన దశ ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు.

## పార్టీ ఆఫీస్ కోసం మా పొట్టలు కొడుతున్నారు

**(మొదటి పేజీ తరువాయి..)**

పోలీస్ శాఖ శాంతి భద్రత ల కోసం తీసుకున్న నిర్ణయం స్థానికంగా వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారులకు ప్రాణ సంకటమై పోయింది.గొడవకు ప్రధాన వేదిక అయిన భవన్ సమీపంలో ఏటీఎం సెంటర్,సెల్ షాపు, టు వీలర్ మెకానిక్,బియ్యం, టైలరింగ్ వ్యవస్థ ల తో పాటు రైస్ మిల్ తో పాటు పలు చిరు వ్యాపారాలు పూర్తి గా స్తంభించి పోయాయి.రైస్ మిల్ కు ప్రధాన మార్గం గా ఉన్న తెలంగాణ భవన్ దారి పోలీస్ శాఖ అధీనం లోకి తీసుకుని భారీ కేడ్స్ తో ఆ మార్గం మీదుగా రాకపోకలు నిషేధించారు. దీనితో షాపులు తీయలో ,తీయకూడదో అర్థం కాక వ్యాపారులు ఆందోళన కు గురవుతున్నారు. వీరితో పాటు రైతులు పండించిన పంట మిల్లు కు చేర్చడానికి మార్గం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొట్టుకున్న నేతలు




బాగున్నారు...కొట్లాట కాస్తా దొమ్మీ గా మారుతున్న చోద్యం చూడటమే తప్పు అడ్డుకోలేక పోయిన పోలీసులు జరిగిన సంఘటన తో ఏ సంబంధం లేని మాకు ఈ దుస్థితి ఎందుకని వ్యాపారులు పోలీసులను ప్రశ్నిస్తున్నారు. వందల మంది ఏ పోలీస్ అనుమతి లేకుండ ర్యాలీగా పోలీస్ స్టేషన్ ముందు నుంచి ఓ పార్టీ కార్యాలయం వైపు దూసకెల్తుంటే కనీసం సమాచారం కూడా సేకరించలేని స్థితి లో ఉన్న పోలీస్ శాఖ వైఫల్యం పై ఏ చర్యలు లేవు కానీ కనీసం రోజు వారీ గా వ్యాపారం సాగితే తప్ప కుటుంబం గడవని వ్యాపారులకు ఈ శిక్ష ఏంటని స్థానికులు మండి పడుతున్నారు. మణుగూరు లో రెండు ప్రధాన రాజకీయ పార్టీల ఘర్షణ కు కారణమైన భవన్ అంశం పూర్తిగా సివిల్ తగాదా...పార్టీలు విచక్షణ పాటించి ఉంటే ఈ అంశం కోర్టు ద్వారా మాత్రమే పరిష్కారానికి అవకాశం ఉంది. ఈ విషయం కొట్లాట తోటి దొమ్మితో స్వాధీన పరుచుకోవాలని గొడవకు పాల్పడ్డ పార్టీ,మాదే అని బల్లగుద్ది వాదిస్తున్న పార్టీలు సాధించింది ఏమిటన్నది అర్థం కావటం లేదు కానీ మణుగూరు లో అమలులో ఉన్న 144 సెక్షన్ స్థానిక జన జీవనానికి శరాఘాతం పరిణమించింది. జ్వాలను రగిల్చిన వారు ఏసీ రూముల్లో సేద తీరు తుంటే,రెక్కాడితే డొక్కాడని బతుకులు బలవటం దారుణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికయినా కళ్ళు తెరిచి పరిస్థితి చక్కదిద్దాలని కోరుతున్నారు.

## దీపారాధనకు సిద్ధమైన శివాలయాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఈ పౌర్ణమి రోజున శివాలయాల్లో రుద్రాభిషేకం చేయించిన వారికి సకల సంపదలు కలుగుతాయి. ఇందులో భాగంగా మహన్యాసక పూర్వక రుద్రాభిషేకం ఏకదశ రుద్రాభిషేకాలను చేయించినట్లయితే కోటి జన్మల పుణ్యఫలం ప్రాప్తిస్తుందని విశ్వాసం. కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమిని హిందువులకు వరమ పవిత్రమైన రోజు. ఇది మహాశివరాత్రితో సమానమైన పుణ్యదినం. ఈ పర్వదినాన్ని ఖిత్రిపుర పూర్ణిమఖి దేవ దీపావళిఖి అని కూడా అంటారు. మహభారత కథనాన్ని అనుసరించి కార్తికేయుడు తారకాసురుని సంహరించిన రోజే కార్తీక పౌర్ణమి. ప్రజలను నానా రకాలుగా హింసిస్తున్న తారకసురుడు ఇక లేడన్న ఆనందంతో దీపాలు వెలిగించి సంబరం చేసుకున్నారు. వేయ్యేళ్ళ రాక్షసుల పాలన అంతరించిన శుభసందర్భంగా మహ శివుడు తాండవం చేశాడని పురాణాలు చెప్పున్నాయి. కార్తీక పౌర్ణమి అటు శివునికి ఇట్లు విష్ణుమూర్తికి కూడా ప్రియమైన రోజు. ఈ రోజున దీపం వెలిగిస్తే మనం తెలిసి తెలియక చేసిపాపాలన్ని హరించుకుపోతాయి, కార్తీక సోమవారాల్లో కార్తీక పౌర్ణమి రోజున రుద్రాభిషేకం చేస్తారు.ఈ విశిష్ట దినాన సత్యనారాయణస్వామి వ్రతం చేసుకోవడం చాల శ్రేష్టమైనదిగా భావిస్తారు.ప్ర ధానంగా కార్తీక పౌర్ణమి నాడు తెల్లవారు జామున సముద్రం లేదా నదిలో స్నానం చేయడం శుభద్రం నదిలో స్నానం చేసే అవకాశం లేని వారు ఉదయానే లేచి స్నాన జపాలు ముగించి ఆలయానికి వెళ్ళి దేవున్ని దర్శించుకుంటారు. ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. రోజంతా ఉపవాసం ఉండి సా యంత్రం 365 వత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తారు. రోజుకు ఒక ఒత్తి చొప్పున ఏడాది మొత్తాన్ని సూచిస్తాయి. ఈ ఒత్తులు కొందరు దీపాలను అరటి దొన్నెపై ఉంచి నదిలో లేదా కొలనులో పదులుతారు.

ఇంకొందరు శివాలయంలో దీపాలు వెలిగిస్తారు. ఆ వీలు లేనివారు ఇంట్లోనే దేవుని ముందు లేదా తులసికోట ఎదుట దీపం వెలిగిస్తారు. కార్తీక పౌర్ణమి నాడు చేసే దీపారాధన తో ఇహ లోకంలో వర లోకంలో ముక్తి లభిస్తుంది. ఈ పర్వదినంన కేదారేశ్వర వ్రతం ఆచరిస్తారు. ఈ వ్రతం నోచుకుంటే సిరి సంపదలకు అన్నవస్త్రలకు లోటు ఉండదని పురోహితులు చెబుతారు. నగరంలోని గుంటమల్లేశ్వరస్వామి దేవాలయం . సాయిబాబా మందిరాలు. అంజనేయ స్వామి దేవాల యాలు కార్తీక పౌర్ణమి దీపారాధనకు సిద్ధమయ్యాయి.

# కుర్నవల్లిలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

*తల్లాడ, నవంబర్ 04, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామ రైతు వేదిక వద్ద మంగళవారం రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు భూసార పరీక్షల అవసరాన్ని, భూసార పరీక్షల ఆధారంగా వివిధ పంటలలో పోషకాల సమతూల్యత ప్రాముఖ్యతను, పామాయిల్ సాగు పద్ధతులపై



అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య రైతులతో భూసార పరీక్షల ఫలితాలను వివరిస్తూ, భూసార ఆరోగ్య కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏలు వి. శ్రీనివాసరెడ్డి, కె. స్వరూపారాణి, వ్యవసాయ అధికారులు బాల ప్రకాశ్, జివి. రామారావు, మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, కుర్నవల్లి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ

*తల్లాడ, నవంబర్ 04, ప్రభాతవార్త*

తల్లాడలోని సాయి బాలాజీ నర్సింగ్ హోమ్‌ను డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ డి. రామారావు తనిఖీ చేశారు. ఇటీవల కల్లూరు డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ సీతారాంను హెల్త్ డైరెక్టర్‌కు ప్రభుత్వం సరెండర్ చేసిన నేపథ్యంలో ఖాళీగా ఉండటంతో బుధవారం డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓగా రామారావు బాధ్యతలు స్వీకరించి అనుమతుల్లేకుండా ఆసుపత్రి నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో తల్లాడలోని బాలాజీ నర్సింగ్ హోమ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి కావాల్సిన మౌలిక వసతులు, వైద్య ఆరోగ్య శాఖ నుండి తీసుకున్న అనుమతులను పరిశీలించి, సంతృప్తి



వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇటీవల కాలంలో ఆసుపత్రిలో రోగుల సంఖ్య పెరగడంతో కొందరు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఈ సందర్భంగా వర్షాలు పడుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రభుత్వాదేశానుసారం వైద్యసేవలు అందించాలని ఆసుపత్రి డాక్టర్ అశోక్‌కుమార్‌ను ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఎంత వరకు



వైద్యసేవలు అందించాలే అంత వరకే గుర్తించి వైద్య సేవలు అందించమని డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓ ఆదేశించినట్లు తెలిసింది. అలాగే మెడికల్ షాప్, ల్యాబ్‌ల అనుమతులను కూడా క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌ఓ వెంట డాక్టర్ మహేష్, సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ లిస్టును ఢీకొన్న లారీ తీవ్ర గాయాలు





*మధిర నవంబర్ 4 ప్రభాతవార్త*

మధిర పట్టణంలో మంగళవారం సాయంత్రం ద్విచక్ర వాహనదారుల్ని లారీ ఢీకొన్న సంఘటనలో విశ్రాంత కండక్టర్ తీవ్ర గాయాల పాలయ్యాడు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న నంబూరి రామారావును వెనక నుండి వచ్చిన లారీ ఢీకొనడంతో కిందపడిపోయిన ఆయన రెండు కాళ్లు విరిగి తీవ్ర రక్త స్రావమైంది. హుటా హుటి న ఆయనను స్థానికంగా ఉన్న ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మధిర పట్టణంలో ప్రధాన రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయంగా దుకాణాలు ఏర్పాటు చేయడం తో అనేక సందర్భాల్లో ప్రమాదాలు జరుగుతుండడం పరిపాటిగా మారింది. ప్రధానంగా అంబేద్కర్ సెంటర్ వైఎస్ఆర్ జంక్షన్ శాంతి థియేటర్ ప్రాంతాలలో అలాగే పట్టణంలోని రాయపట్నం సెంటర్ ప్రధాన వీధిలో ట్రాఫిక్ పోలీసులకు తలనొప్పిగా మారింది. వ్యాపారస్తులు వాహనాల నిలుపుదలకు అవకాశం లేకుండా రోడ్లను ఆక్రమించే విధంగా నిర్మించిన కట్టడాలు, నిబంధన అతిక్రమించి ఏర్పాటుచేసిన దుకాణాలు ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతున్నాయని అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. ఈ క్రమంలోనే విశ్రాంత కండక్టర్ ప్రమాదానికి గురైనట్లు స్థానికులు ఆరోపించడం గమనార్హం.

## వెంకన్న కుటుంబానికి ఆర్థిక సహాయం

*కామేపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త:*

రామకృష్ణాపురం గ్రామంలో బీజేపీ సీనియర్ నాయకులు మేకల రామారావు తండ్రి మేకల వెంకన్న అనారోగ్య కారణాలతో మంగళవారం మృ తి చెందారు. ఈ విషయం పార్టీ శ్రేణుల ద్వారా తెలుసుకున్న బీజేపీ యువ నాయ కులు, ఎన్ఆర్ఐ దారావత్ మోహన్ నా యక్, బిజెపి జిల్లా సీనియర్ నేత అమిరి వెంకటేశ్వర్లు, మత్స్య సొసైటీ సభ్యుల బృందం వారి కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దల సమక్షంలో బిజెపి రాష్ట్ర నాయకులు భూక్య శ్రీను నాయక్, భాగం రంగారావు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందచ్ఛ్ర చేశారు. కార్యక్రమం లో గ్రామ పెద్దలు దొడ్డిగర్ల సుందరం, అజ్మీర రాందాస్ నాయక్, అజ్మీర పాపియా, రమేష్ సాధు, సూధనపు కోటయ్య, భానోత్ రవి తదిత రులు పాల్గొన్నారు. తొలుత వెంకన్న మృత దేహానికి వారు నివాళులర్పించారు. వెంకన్న మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## అడవి పంది వేట, వేటగాడు అరెస్ట్

*ములకలపల్లి నవంబర్ 4 ప్రభాతవార్త*



:మండల పరిధిలోని మామిళ్లగూడెం అటవీ ప్రాంతంలో మంగళవారం వన్యప్రాణి వేట ఘటన వెలుగు చూసింది. అటవీ అధికారులకు అందిన సమాచారం మేరకు, కొందరు ఉచ్చులు పెట్టి అడవి పందిని వేటాడి చంపినట్లు సమాచారం అందడంతోతక్షణమే స్పందించిన ములకలపల్లి అటవీ క్షేత్రాధికారి (రేంజర్) రవికిరణ్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని ఒక వేటగాడిని అదుపులోకి తీసుకున్నారు. మరికొంతమంది పరారీలో ఉన్నారని రేంజర్ రవి కిరణ్ తెలిపారు. అనంతరం, మృతి చెందిన అడవి పంది మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం ములకలపల్లికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం అడవిపందిని దహనం చేశారు. అటవీ అధికారులు ఘటనపై విచారణ చేసి, పట్టుబడిన నిందితులపై వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నారు. అడవి జంతువులకు హాని తలపెట్టే వారిపై కఠిన చర్యలు తప్పవని, వన్యప్రాణుల వేట చట్టరీత్యా నేరం అని రవికిరణ్ హెచ్చరించారు.

## మణుగూరు లో దొంగతనం

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 4*

మణుగూరు మండల పరిధిలోని పివి కాలనీ సి2 నివాస సముదాయం లో ముగ్గురు సింగరేణి ఉద్యోగుల నివాసంలో గుర్తు తెలియని వ్యక్తులు సోమవారం రాత్రి దొంగ తనానికి పాల్పడినట్లు మణుగూరు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..సి2 లో నివాసం ఉంటున్న బల్లెం అశోక్ ఇంటిలో రూ50 వేల , బానోతు శ్రీను కు చెందిన బ్లాక్ కలర్ యూనికాన్ బైక్ , ఎం నరసయ్య ఇంటిలో రూ 52,000 చోరీ జరిగినట్లు తెలిపారు. బాధితుల పిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## ధ్యానం సర్వరోగ నివారిణి

*కామేపల్లి, నవంబర్ 4ప్రభాతవార్త:*

తాళ్ల గూడెం గ్రామం లో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీస్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం అహింసాయుత మహా కరుణ సద్భావన శాఖాహార ర్యాలీ నిర్వహించారు. ఆ సొసైటీ ప్రతినిధులు శివ, శైల మాట్లాడారు. ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాసే అన్నారు. ధ్యానం సర్వరోగ నివారిణి అన్నారు. శాఖాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమన్నారు. శాకాహారిగా జీవించి ప్రతి జీవిని ప్రేమించాలని కోరారు. అన్ని ప్రాణు ల పట్ల ప్రేమతో ఉండాలని కోరారు. సకల జీవులు దైవ స్వరూపమే అన్నారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల రామారావు, నాగమణి, పుచ్చకాయల విజయ్, భవాని, జంగాల కృష్ణ, ప్రవళిక, తులసమ్మ, పుచ్చకాయల కోటయ్య, కంప సాటి కోటేష్, పుచ్చకాయల చందు, పుచ్చకాయ ల కృష్ణ, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, పుచ్చ కాయల చిన్న వెంకటేశ్వర్లు, పుచ్చకాయల వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## పిడుగుపాటుకు పశువులు మృతి

*టేకులపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త*



:టేకులపల్లి మండలం బోడు గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షానికి బోడు గ్రామానికి చెందిన కేగర్ల నర్సయ్య, మాడే సంజీవకు చెందిన పశువులు సమీప జామాయిల్ తోటలో మేత మేస్తున్న సమయంలో పిడుగు పడి రెండు పశువులు అక్కడికక్కడే మృతి చెందాయి.

## కాలేజీకి వెళ్లమన్నందుకు మనస్థాపంతో యువకుడు మృతి

*గుండాల, నవంబర్ 4 ప్రభాతవార్త :*



కాలేజీకి వెళ్లి చదువుకోమని తల్లిదండ్రులు మందలించడంతో మనస్థాపానికి గురై పురుగు మందు తాగి ఓ విద్యార్థి మృతి చెందిన సంఘటన మండలంలో మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై సైదా రహూఫ్ తెలిపిన వివరాల ప్రకారం చీమలగూడెం గ్రామానికి చెందిన ఈసం ప్రకాష్ (16) గుండాల గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కాగా దసరా సెలవులకు ఇంటికి వచ్చి వెళ్లడం లేదు. దీంతో తల్లిదండ్రులు పలుమార్లు కాలేజీ పోవాలని మందలించారు. దీంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో సోమవారం పురుగుమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు గుండాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ తరలించగా పరిస్థితి విషమించి మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆటో ఢీకొని వృద్ధురాలికి గాయాలు

*అశ్వాపురం, ప్రభాతవార్త. నవంబర్ 4*



జగ్గారం గ్రామంలో గుర్తు తెలియని, నెంబర్ ప్లేట్ లేని ఆటో ఢీకొని జగ్గారం గ్రామానికి చెందిన భీమనబోయిన బుచ్చమ్మ అనే వృద్ధురాలికి తీవ్రగాయాలు అయినవి. కుటుంబసభ్యులుగ్రామస్థులు వెంటనే 108 వాహనంలో మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు

## మద్యం సేవించి పట్టుబడిన వ్యక్తులకు జరిమానా ,జైలు

*దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త*

:మద్యం సేవించి వాహనాలు నడిపి పోలీసులకు పట్టుబడిన కేసులో 16 మంది వ్యక్తులకు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ భవాని నాలుగు రోజులు జైలు శిక్ష రూ : 1000/ జరిమానా విధించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు.

## 16 మందికి జరీమానా, 4 రోజుల జైలు శిక్ష

*దమ్మపేట, నవంబర్ 4 ప్రభాతవార్త:*

వ దమ్మపేట జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌లోన్యాయమూర్తి 16 మందికి జరిమానా, నాలుగు రోజుల జైలు శిక్ష విధిస్తూమంగళవారం తీర్పు ఇచ్చారు. డ్రంక్ డ్రైవ్‌లో దొరికిన 16మందికి కోర్టులోజడ్జి భవాని ఒక్కొక్కరికి రూ.1000ల జరిమానా, 4రోజుల జైలు శిక్షవిధించారు. ఈ క్రమంలో ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ మద్యం తాగివాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రెండు మట్టి ట్రాక్టర్‌ల సీజ్

*దమ్మపేట, నవంబర్ 4 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట మండలంలో అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్న రెండుట్రాక్టర్‌లను పోలీస్‌లు సీజ్ చేశారు. స్థానిక ఎస్ఐ యయాతి రాజునేతృత్వంలో మండలలోని కేశప్పగూడెం నుండి అశ్వారావుపేటకు అక్రమంగా మట్టితరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం పట్టుకొని స్టేషన్‌కుతరలించారు. కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఈ క్రమంలో ఎస్ఐ యయాతిరాజు మాట్లాడుతూ అక్రమంగా మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## ఆర్ఓ ప్లాంట్ నిర్మాణానికి విరాళం

**బూర్గంపహాడ్, నవంబర్ 5, ప్రభాతవార్త:**

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు శ్రీరామ అవధూత ఆశ్రమం నిర్వాహకులు రామదూత కళాశాల ప్రిన్సిపాల్ చిన్న కు మంగళవారం 25 వేల రూపాయల విలువగల చెక్కును విరాళంగా అందించారు. తన తండ్రి క్రీస్తు శేషులు హరేంద్ర విటల్ సేవ స్ఫూర్తితో విద్యార్థులకు అవసరమైన ఆర్వో ప్లాంట్ కొరకు తన తల్లి విజయలక్ష్మి ్మ సహకారంతో విరాళం అందించటం ఆనందంగా ఉంది అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా విరాళం అందించిన దాతలకు ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు నాగేశ్వరరావు ,ఎన్ ఎస్ కుమార్, శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్ధులకు మరింత చేయూత ఇవ్వాలి

### - వనవాసీ నిలయ కమిటీ అధ్యక్షుడు పాపారావు

**చర్ల, నవంబర్ 4 ( ప్రభాతవార్త ) :**

ఆదివాసీ విద్యార్థుల చదువులను ప్రోత్సహించేందుకు ముందుకు వస్తున్న దాతల సహకారం మరువలేనిదని వారికి మరింత చేయూతను అందించాలని వనవాసీ విద్యార్థి నిలయం అధ్యక్షులు తాటి పాపారావు అన్నారు. కొత్తపల్లి వెంకట్రావు వీరాజమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు, కోడలు కొత్తపల్లి సుభాష్ చంద్రబోస్ నాగమణి దంపతులు కొమరం భీం విద్యార్థి నిలయంకు 50 కేజీల బియ్యం వితరణగా అందచేసారు. ఈ సందర్భంగా గొంది శోభన్‌బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాపారావు మాట్లాడారు. ఆదివాసీ విద్యార్థుల ఉన్నతికి దాతలు సహాయ సహకారాలను అందించడం ఒక ఆదివాసీగా గర్విస్తున్నానని పేర్కొన్నారు. వనవాసీ కళ్యాణ పరిషత్ ఆదివాసీలకు విద్య, వైద్యం అందచేస్తూ వారి అభ్యున్నతికి పాటు పడుతోందని వెల్లడించారు. మారుమూల గ్రామాలు, కనీస మౌలిక సదుపాయాలు లేని గ్రామాలకు చెందిన ఇక్కడి విద్యార్థులు చదువులతో



పాటు ఆటపాటలలో ముందుండటం హర్షనీయమని అన్నారు. శుభ, అశుభ కార్యక్రమాలు జన్మదినంల సందర్భంగా ఆడంబరాలకు పోయి డబ్బు వృదాగా ఖర్చు చేయకుండా ఆదివాసీ విద్యార్థుల విద్యకు అందించడం శుభపరినామమని పేర్కొన్నారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగ పరుచుకొని ముందుకు సాగాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో వనవాసీ గౌరవ సలహాదారులు బివిఎస్‌ఎల్ నరసింహారావు, నిలయ కమిటీ సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, లవన్ కుమార్ రెడ్డి, దాతలు కొత్తపల్లి బోసు, కొత్తపల్లి షన్ముకి, కజ్జం భాస్కర్, మాగంటి నాగేంద్ర పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్, బకాయిలను విడుదల చేయాలి

### -ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుకు వినతి పత్రం

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :**



ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శాసనసభ్యులు డా.తెల్లం వెంకట్రావుకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ, గత నాలుగేళ్లగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు, రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే వెంకట్రావును కోరినట్లు తెలిపారు. ఎంతోమంది పేద విద్యార్థులు చదువుకుంటున్నటువంటి కాలేజీలల్లో రూ.8500 కోట్లకు పైగా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడం బాధాకరం అని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియాంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులను కాలేజీ యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన కనీసం విద్యార్థుల సమస్యలపై స్పందించే అవకాశం లేదని, మా ఫీజులు మాకు చెల్లించండి అని విద్యార్థులు రోడ్లు ఎక్కుతుంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యాసంస్థలపై విజిలెన్స్ దాడులు చేస్తామని బెదిరించటం దుర్మార్గపు చర్య అని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే ఏఐఎస్ఎఫ్ చూస్తూ ఊరుకోదని, తక్షణమే స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలవిడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఇనపల్లి పవన్ సాయి, జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు, నాయకులు రమణ, పవన్, ఉదయ్, మానస్ తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపుల కేసులో వ్యక్తికి ఆరునెలల జైలుశిక్ష

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:** వరకట్న వేధింపుల కేసులో వ్యక్తికి ఆరు నెలల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ భద్రాచలం జ్యుడిషియల్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి శివనాయక్ బుధవారం తూర్పు వెలువరించారు. వివరాలలోకి వెళితే ... బూర్గంపహాడ్ మండలం సారపాకకు చెందిన చల్లా దుర్గా లావణ్య అనే మహిళ .. తనను అదనపు వరకట్నం రూ.10లక్షలు కావాలని భర్త నరేష్ శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడని అక్టోబర్ 01, 2021న బూర్గంపహాడ్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో నాటి పోలీసులు కేసు నమోదు చేయగా 1031/2021గా కేసు నడుస్తూ రాగా బుధవారం ఈ కేసు తుది దశకు రావడంతో న్యాయమూర్తి శివనాయక్ తీర్పు వెలువరించారు.

## నిరుద్యోగుల వివరాలను డీఈఈటీ యాప్‌లో పొందుపరచాలి

### - ఐటిడిఏ పీవో బీ.రాహుల్

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాద్రి కొత్తగూడెం/ఖమ్మం జిల్లా ప్రజలు మీకు తెలిసిన నిరుద్యోగ యువతీ యువకులను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం వారి డీఈఈటీ యాప్‌ను ప్లే స్టోర్ ద్వారా వారి యొక్క ఫోన్ లో డౌన్ లోడ్ చేసుకొని రిఫరల్ కోడ్ :జేఎస్‌బీసీఎం అని టైప్ చేసి రిజిస్ట్రేషన్



చేసుకోమని సలహా అందించి వారు రిజిస్ట్రేషన్ చేసుకునేలా అవగాహన కల్పించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ యాప్ లో దాదాపు 900 కంపెనీలు డీఈఈటీ యాప్ ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించడానికి రిజిస్టర్ చేసుకున్నాయని ఆయన అన్నారు. కావున నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆయన తెలుపుతూ.. ఇంకా ఏదైన సమాచారం కోసం ఐటిడిఏ భద్రాచలంలోని రూమ్ నెంబర్ 13 భవిత సెల్ నందు సంప్రదించగలరని ఆయన కోరారు.

## అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి చేయూత

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::**

దుమ్ముగూడెం మండలం పైడిగూడెం గ్రామానికి చెందిన కణితి సమ్మయ్యకు చెందిన పూరిళ్ళు ఇటీవల విద్యుత్‌ఘాతానికి గురై కాలిపోవడంతో పలువురు దాతలు చేయూతనందించారు. నర్సాపురం గ్రామంలో గల శ్రీద్వాదశ జ్యోతిర్లింగ మహాక్షేత్రం చిన్నఅరుణాచలం వ్యవస్థాపకుడు శివనాగస్వామి బియ్యం, నిత్యావసర వస్తువులు, దుప్పట్లు, చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవా విభాగం ఉప నిర్వహకుడు చిరంజీవి, అరుణసేవ గణములు నవీన్‌రెడ్డి, అర్చకులు శివనయ్య, అరుణగిరి నాథన్ పాల్గొన్నారు. అదేవిధంగా బ్యూటిఫుల్ లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి కల్లూరి ఆదినారాయణ, సభ్యుడు శేషారావు నిత్యావసర సరుకులు అందించారు. నల్గొండకు చెందిన మరో బీఎల్‌ఎఫ్ సభ్యుడు మేకల వెంకయ్య, ఏబీసీ యువ భారత్ గ్రూప్ ద్వారా విరాళాలు సేకరించి బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామల రవివర్మ, సభ్యులు సూర్యనారాయణ, వీరాస్వామి, రామారావు, ప్రవీణ్, రఘు, గ్రామస్తులు పూజారి కుర్సం నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.



## అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల్ని నిర్మిద్దాం

### -సీపీఐ(ఎం.ఎల్)మాసలైన్ పార్టీ కెచ్చెల రంగారెడ్డి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం లచ్చగూడెం గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం అమరవీరులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్)మాసలైన్ పార్టీ రాష్ట్ర కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ .. 100 సంవత్సరాల భారత కమ్యూనిస్టు విప్లవోద్యమ చరిత్రలో స్వాతంత్రియ సాధన కోసం లక్షలాది మంది ప్రజలు, కార్యకర్తలు, నాయకులు తమ విలువైన ప్రాణాలను త్యాగం చేశారని ఆయన అన్నారు. భూమి, భక్తి విముక్తి కోసం పోరాడారని, కొన్ని ఫలితాలు సాధించుకున్నారని, ఆ క్రమంలోనే దేశానికి స్వతంత్రం వచ్చిందని కానీ ఆ ఫలితాలను దేశంలోని కొద్దిమందిగా ఉన్న పెట్టుబడిదారులు, దోపిడీదారులు స్వార్థపరులు అనుభవించడం ఇది బాధాకరమైన విషమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న దేశంలోని సమస్యలు ముఖ్యంగా రైతు ,కార్మిక , యువజన పరిష్కారం కాలేదన పేదరికం దేశంలో తాండవిస్తుందని, ధరల పెరుగుతున్నాయని, నిరుద్యోగం పెరిగిందని ఆయన అన్నారు. విద్య, వైద్యం, సాగు రంగా అభివృద్ధి కోసం రైతు రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోడీ నాయకత్వంలో బిజెపి



ప్రభుత్వం ఉన్నప్పటికీ వారు చేసింది ఏమీ లేదు అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పైగా దేశంలో మతకలహాలను దూరం అహంకారాన్ని రెచ్చగొడుతూ అధికార పబ్బాన్ని కాపాడుకుంటున్నారని ఆ ఫలితంగా దేశము అభివృద్ధి కుంటుపడుతుందని దేశ సమస్యలు ఏ ఒక్కటి కూడా పరిష్కారం కావడం కావడం లేదని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలందరూ ముఖ్యంగా యువతీ యువకులు నేడు దేశం ఎదుర్కొంటున్న నిరుద్యోగాన్ని పేదరికాన్ని పారదోలడానికి ముందుకు రావాలని. సాగు రంగం సమస్యల పరిష్కారం కోసం అమరవీరుల త్యాగాలను స్మరించుకొని ముందుకు పోవాలని పోరాడాలని, ఈ దోపిడీ సమాజాన్ని తొలగించి ప్రజారాజ్యాన్ని సాధించుకోవాలని అందుకోసం విప్లవ వీరుల త్యాగాలు స్మరించుకుంటూ ముందుకు పోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముందు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. మీ ఆశయాన్ని సాధిస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి డివిజన్ నాయకులు దాసరి సాయి వహించారు.

## శతాబ్ది ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయండి

### - సిపిఐ జిల్లా నాయకుడు అడ్డగర్ల తాతాజీ

**చర్ల, నవంబర్ 4,( ప్రభాతవార్త ):** డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో జరిగే సిపిఐ శతాబ్ధి ఉత్సవాలను భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యాలని సిపిఐ జిల్లా నాయకులు అడ్డగర్ల తాతాజీ అన్నారు. ఉత్సవాలను విజయవంతం చెయ్యాలని కరపత్రాలను మంగళవారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉత్సవాలకు 40 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారని అన్నారు. శతాబ్ధి ఉత్సవాలకు విరివిరిగా విరాళాలు ఇచ్చి ఈ ఉత్సవాల వేడుకలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు. కోడి రెక్కల రాజారావు కట్టం నాగేశ్వరరావు కోట శంకర్ బుద్దుల సిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జెవిఆర్ ఓసి పీఓకి ఘన సన్మానం...

రుద్రంపూర్, నవంబర్ 4 ప్రభాతవార్త:

సింగరేణి జె.వి.ఆర్ ఓసి ప్రాంగణంలో జె.వి.ఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ అడిషనల్ జనరల్ మేనేజర్ గా ప్రమోషన్ పొందిన సందర్భంగా ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ పాల్గొని అడిషనల్ జనరల్ మేనేజర్ ప్రహ్లాద్ ను అభినందిస్తూ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థ ప్రగతికి వెన్నెముకగా నిలిచే కార్మిక వర్గానికి మెరుగైన ప్రయోజనాలు కల్పిస్తూ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల సాధనలో స్ఫూర్తి దాయకమైన విజయాలతో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ అభినందిస్తూ సింగరేణిలోనే అత్యధికంగా జే.వి.ఆర్ ఓసి నుండి సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు అధికారులు, ఉద్యోగుల సమన్వయంతో జే.వి.ఆర్ ఓసి వార్షిక లక్ష ్యం



ఉత్పత్తి సాధనకు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , బాలాజీ ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసి , నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ సి.హెచ్.పి , జే.వి.ఆర్ ఓసి మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ ఖాజా మొయినుద్దీన్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , రఘువీర్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేంద్రరావు , నాయకులు సందీప్ , రషీద్ , రఫీ , మురళి , శివ , మొయినుద్దీన్ , రాంసింగ్ , ఇక్బాల్ , శ్రీకాంత్ , మంగీలాల్ , సాదిక్ , షట్రకు బాబు, రాంబాబు , రవి శంకర్ , గోపి , దాసరి శ్రీనివాస్ , బాలకృష్ణ, చెరుకు రాజు, మోసిన్, నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# సమర్థవంతంగా మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేపట్టాలి

**- అధికారులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష**

కొత్తగూడెం, నవంబర్ 4 ప్రభాతవార్త:




అమృత్ 2.0 పథకం కింద జీఎస్ఐ ఆధారిత మాస్టర్ ప్లాన్ రూపకల్పనను సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఇందుకోసం అవసరమైన ఖచ్చితమైన వివరాలను సంబంధిత శాఖల అధికారులు సమయానికి అందించాలని ఆయన ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో డీటీసీపీ ప్రాజెక్ట్ డైరెక్టర్ అశ్విని ఆధ్వర్యంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై మొదటి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాస్టర్ ప్లాన్ రూపొందించడం భవిష్యత్ పట్టణాభివృద్ధికి మార్గదర్శకం. అందువల్ల ప్రతి శాఖ ఖచ్చితమైన, తాజా సమాచారాన్ని అందించాలి అని అన్నారు. రెవెన్యూ శాఖ నుంచి లభించే సర్వే నంబర్లు, వాటి పరిధులు, భూమి వినియోగ వివరాలు కీలకమని, అవి మాస్టర్ ప్లాన్‌కు ఆధారంగా ఉంటాయని తెలిపారు. త్రాగునీటి సరఫరా అంశంపై ప్రజారోగ్య మరియు మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో సమగ్ర సమాచారం అందించాలని సూచించారు. రోడ్లు, భవనాలు శాఖ అధికారులు ప్రస్తుత రహదారులతో పాటు బైపాస్ రహదారుల నిర్మాణానికి అనువైన ప్రదేశాలను సూచించాలని ఆదేశించారు. అటవీ, విద్యుత్, రవాణా, రైల్వే, పరిశ్రమలు తదితర శాఖలు తమ పరిధిలోని అన్ని వివరాలను సమగ్రంగా సమర్పించాలన్నారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా డిజిటల్ మ్యాపింగ్ నిర్వహించి భూ వినియోగ మ్యాపులు రూపొందించవచ్చని, తాజా డేటాను ఆధారంగా చేసుకుని ప్లాన్లను నవీకరించవచ్చని కలెక్టర్ తెలిపారు. సమగ్ర ప్రణాళిక ద్వారా భవిష్యత్ పట్టణాభివృద్ధికి అవసరమైన భూమి వినియోగం, భవన నిర్మాణం, రవాణా మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి దోహదపడుతుందని వివరించారు. జనాభా పెరుగుదల మరియు పట్టణ విస్తరణను దృష్టిలో ఉంచుకుని ప్రజల అవసరాలకు అనుగుణంగా గృహాలు, త్రాగునీరు, రహదారులు మరియు ఇతర సదుపాయాలను ప్రణాళికాబద్ధంగా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రక్రియను ఆర్‌డిఓలు మరియు తహసీల్దార్లు పర్యవేక్షి ంచాలన్నారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, ఆర్‌డిఓ మధు,సి పి ఓ సంజీవరావు, మున్సిపల్ కమిషనర్ సుజాత, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రేపు జాబ్ మేళా

కొత్తగూడెం టౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త:

జిల్లాలోని నిరుద్యోగ యువకుల కోసం ఈనెల ఆరవ తేదీ గురువారం నాడు పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి కొండపల్లి శ్రీరాం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెంలోని భారత్ హుండై ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో వివిధ విభాగాలు పనిచేసేందుకు మొత్తం 15 ఖాళీలకు గాను ఉద్యోగాలు కల్పించేందుకు ఏర్పాటు చేశారని, 22 నుండి 30 సంవత్సరాల మధ్య వయసు ఉన్న నిరుద్యోగ యువకులు చేసుకోవాలని కోరారు. సేల్స్ కన్సల్టెంట్స్, సర్వీస్ అడ్వైజర్ పోస్టు ఖాళీగా ఉన్నాయని ఉదయం 10 గంటల నుంచి జరిగే ఇంటర్వ్యూకు సంబంధిత సర్టిఫికెట్లతో అభ్యర్థులు హాజరు కావాలని, పూర్తి వివరాల కోసం ఏడుస్తున్న మూడు 7036902902 నంబర్ను సంప్రదించాలని కోరారు.

# రైతుల ప్రయోజనాల దృష్ట్యా బంద్‌లో ఎవరూ పాల్గొనరాదు

**- జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

కొత్తగూడెం, నవంబర్ 4 ప్రభాతవార్త:



జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, మరియు సిసిఐ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... నవంబర్ 6వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ పిలుపునిచ్చిన బంద్ నేపథ్యంలో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిన్నింగ్ మిల్లులను బంద్ చేయరాదని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిల్లులను యథాతథంగా కొనసాగించాలనే నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. జిల్లాలో ఎల్1, ఎల్2, ఎల్3 రకాల సమస్యలు లేకపోవడంతో, బంద్ అవసరం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలోని రైతులు వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున, పత్తి కొనుగోలు, ప్రాసెసింగ్ ప్రక్రియలో అంతరాయం కలగకుండా అన్ని మిల్లులు నిరాటంకంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు పత్తి తేమ శాతం 12శాతం మించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెటింగ్ శాఖ అధికారులు తేమ శాతం పై రైతులకు అవగాహన కల్పించి, పత్తి నాణ్యతను కాపాడే విధంగా సూచనలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా మార్కెట్ యార్డులలో పత్తి ఆరబెట్టడానికి తగిన సౌకర్యాలు కల్పించి, పత్తి తడివేయకుండా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా కలెక్టర్ సూచించారు. నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి రైతులు మద్దతు ధర పొందాలని కలెక్టర్ సూచించారు. రైతులు సమయానికి పత్తిని మార్కెట్‌కు తీసుకురావడంతో పాటు, మిల్లులు నిరాటంకంగా కొనుగోలు చేయడం ద్వారా జిల్లా వ్యవసాయ ఉత్పత్తి వ్యవస్థ సజావుగా కొనసాగుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి, సిసిఐ బయ్యర్లు, జిల్లా మార్కెట్ కమిటీల కార్యదర్శులు, జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.



# సివిల్ డిపార్ట్మెంట్లో కూడా...

**- రోజురోజుకు పెరిగిపోతున్న అవినీతి ఆరోపణలు**

**- క్వాటర్స్‌లను తమ అనుచరులకు కట్టబెడుతున్నారు**

**- పర్సంటేజీల కోసం కాంట్రాక్టర్లకు వేధింపులు**

**- పసిగట్టాల్సిన విజిలెన్స్ జాడలేదు**

**- డైరెక్టర్ (పా) ప్రత్యేక దృష్టి సారించాలి**

కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 4 ప్రభాతవార్త:

ఎంతో ఘన కీర్తి కలిగిన సింగరేణి సంస్థలో కొంతమంది అవినీతిపరులైన అధికారుల వల్ల సంస్థ ప్రతిష్ట దిగజారుతోంది. ఇటువంటి అవినీతి పరుల వల్ల సంస్థకి కోట్లలో నష్టం వాటిలుతున్న అధికారులు నిమ్మకి నీరెత్తినట్టు ఉండడం విస్మయానికి గురిచేస్తుంది. కొత్తగూడెం కార్పొరేట్ సివిల్ డిపార్ట్మెంట్ లో అధికారుల తీరు వల్ల సంస్థకు అనేక రకాలుగా నష్టం వాటిల్లుతుంది. సంస్థలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు పేరుతో అన్ని గనులు డిపార్ట్మెంట్లలో అధికారులు, కార్మికులకు అవగాహన కల్పిస్తూ అవినీతి ఆక్రమాలకు పాల్పడకుండా సంస్థ ప్రగతికి పాటుపడతామంటూ ప్రతిజ్ఞలు కూడా చేయిస్తున్నారు. ఇన్ని జరుగుతున్నా కానీ కొంతమంది అవినీతిపరులతో మార్చుకోవడం లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు.

**- క్వాటర్స్ లను తమ అనుచరులకు కట్టబెడుతున్నారు..**

సింగరేణి కార్మికుడు 30 నుండి 40 సంవత్సరాలు తన రక్తాన్ని కరిగించి సంస్థకు లాభాలు తెచ్చి పెడుతున్నా, రిటైర్ అయిన తర్వాత ఒకటి లేక రెండు నెలలకే క్వాటర్ ను ఖాళీ చేస్తే తప్ప కార్మికులకు రావాల్సిన డబ్బులను విడుదల చేయరు. కానీ కొంతమంది అధికారుల అండదండలు ఉంటే ఏళ్ల తరబడి సింగరేణి క్వార్టర్స్ లో నివాసం ఉండవచ్చు అనటానికి సివిల్ డిపార్ట్మెంట్ అధికారుల పనితీరు నిదర్శనం. కార్పొరేట్ సివిల్ డిపార్ట్మెంట్ లో ఒక అధికారి తన వద్ద కాంట్రాక్ట్ లేబర్ గా పనిచేసే తన అనుచరుడికి ఏకంగా ఐదు సంవత్సరాలుగా క్వార్టర్ ఇప్పించడం లో విజయం సాధించాడనే చెప్పాలి. తన వద్ద పనిచేసే వ్యక్తికి క్వార్టర్ కేటాయించడం తో సదరు వ్యక్తి ఏకంగా ఐదు సంవత్సరాలు నుండి ఉచిత కరెంటు ఉచిత నీరు, నివాసం ఏర్పరచుకొని యదేచ్ఛగా తన జీవితాన్ని కొనసాగిస్తున్నాడు. ఐదు సంవత్సరాల నుండి ఎంత కరెంట్ వాడారు అనేది అధికారులు లెక్కలు వేయగలరా, ఒక సామాన్య వ్యక్తికి హెచ్ డి కోటర్స్ కేటాయించడంపై కార్మికులకు ఆశ్చర్యాన్ని కలిగించింది.

**- పర్సంటేజీల కోసం కాంట్రాక్టర్లకు వేధింపులు**

ఇదిలా ఉంటే సింగరేణి ఇచ్చే వేతనంతో సింగరేణి పనులు చేయవలసిన సివిల్ డిపార్ట్మెంట్ సిబ్బందిని తాను ఉండే అపార్ట్మెంట్లో సైతం పనులు చేయించడం చర్చకు దారి తీస్తుంది. సదరు అధికారి కాంట్రాక్టర్ లను సైతం వేధిస్తూ ప్రతి పనికి కమిషన్ రూపంలో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటన్నిటికీ కారణం ఆ అధికారి ఏళ్ల తరబడి ఇక్కడ పాతుకుపోయి పెత్తనం చెలాయిస్తున్నాడని కార్మికులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు సివిల్ డిపార్ట్మెంట్ పై ప్రత్యేక దృష్టి సారించి అవినీతిపరులను కట్టడి చేయాలని కార్మికులు కోరుకుంటున్నారు. సింగరేణి సంస్థలో జరిగే అవినీతి పై ప్రత్యేక దృష్టి సారించి నివారించవలసిన విజిలెన్స్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం వెనుక ఆంతర్యం ఏమిటని కార్మికులు చర్చించుకుంటున్నారు. సంస్థకు చెందిన ఆస్తులను నిరంతరం పర్యవేక్షి స్తూ నష్టం వాటిల్లకుండా అదుపు చేయాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. నిత్యం ఏదో ఒకచోట క్వార్టర్స్ ను కబ్జా చేయటం లేక సింగరేణి కరెంటును చోరీ చేయడం మొదలగు విషయాలు వెలుగు చూస్తున్న అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం వెనక కారణం ఏమిటని కార్మికులు గుసగుసలాడుతున్నారు. ఇప్పటికైనా విజిలెన్స్ అధికారులు మొద్దు నిద్ర విడనాడి సింగరేణి ఆస్తులపై మరియు అవినీతిపరులైన అధికారుల పై ప్రత్యేక నిఘా ఉంచి చర్యలు చేపట్టవలసిందిగా కార్మిక లోకం కోరుకుంటుంది.

**- డైరెక్టర్ (పా) ప్రత్యేక దృష్టి సారించాలి**

సంస్థలో జరిగే అవినీతి అక్రమాలపై డైరెక్టర్ (పా) ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలని సంస్థలో పనిచేసే కార్మికులు కోరుకుంటున్నారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను తక్షణమే ఇక్కడ నుండి బదిలీ చేసి వారిపై శాఖ పరంగా చర్యలు చేపట్టాలని కార్మికులు వేడుకుంటున్నారు.

# 26 సంవత్సరాలుగా మృత్యువుతో పోరాడి పోరాడి (ఓడి) ఆగిపోయిన గుండె!!

**- ఎదిగిన..... వంశోద్ధారకుడుకి వయసుకు మించి సేవ చేసిన తల్లిదండ్రులు...**

**- తనయుడుతో తలకొరివి పెట్టించు కోవాలనీ ఆశ ఉన్న తండ్రికితన వంశోద్ధారాకుడికి తలకొరివి పెట్టిన ఓ తండ్రి దీన గాథ..**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**



ప్రతి కుటుంబంలో వంశోద్ధారకుడు పుట్టాడు అంటే ఆ ఇంట సంతోషం చెప్పనక్కరలేదు అనుకుంటా.....అది మళ్లీ మొదట కుమార్తె కాగా రెండవ సంతానంగా కుమారుడు జన్మిస్తే ఇక గారాబం... అంతా ఇంతా కాదు కొడుకు ఎదిగి తండ్రికి అండగా నిలుస్తాడు అని ప్రతి తండ్రి ఆశపడతాడు అది సహజం అదే ఆశ ఓ తండ్రికి మాత్రం తీరని దుఃఖాన్ని మిగిల్చిన ఘటన చంద్రుగొండ మండలంలో చోటు చేసుకున్నది. 26 సంవత్సరాలుగా తన కొడుకు కు మందులు లేని వింత వ్యాధితో మృత్యువుతో పోరాడి... పోరాడి.... చివరికి కార్తీక పౌర్ణమి . పురస్కరించుకొని ఆ తండ్రి కళ్ళముందే గుండె ఆగి ఓడిపోయిన మోహన్ సాయి కృష్ణ పై ప్రభాతవార్త ప్రత్యేక కథనం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం. దుమ్ముగూడెం గ్రామానికి చెందిన రేపాక సత్యనారాయణ లక్ష్మీ ౹ రాజేశ్వరి కిఅమ్మాయి. అబ్బాయి ఇద్దరు సంతానం విద్యుత్ శాఖలో ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని హాయిగా గడుపుతున్న క్రమంలో రెండవ సంతానంగా 24/01/2000 న జన్మించిన మోహన్ సాయి కృష్ణ పుట్టుకతోనే అనారోగ్యంతో జన్మించడంతో దగ్గర్లోనే ఉన్న వైద్యులకు చూపించగా బాబుకు ఉన్న జబ్బు అర్థం కాకపోవడంతో ఖమ్మం తో పాటు హైదరాబాద్. భాగ్యనగరం తరలించి ఖరీదైన వైద్యం చేయించగా అసలు విషయం వెలుగులోనికి వచ్చింది. మోహన్ సాయి కృష్ణకు ఉన్న జబ్బు లక్ష మందిలో ఒకరికి ఉంటుంది ప్రస్తుతానికి ఈ జబ్బుకి అందుబాటులో వైద్యం లేదు దీన్ని (ఆర్ట్ విజం)అనే వ్యాధి అంటారు ఈ వ్యాధితో మెదడు ఎదుగుదల లేక మతిస్థిమితం కోల్పోవడం మాట రాకపోవడం వింతగా ప్రవర్తించడం ఉంటుంది బ్రతికినంత కాలం బాబు ప్రవర్తన మాత్రం తగ్గించే అందుకు అలానే నిద్రపోయే అందుకు మాత్రమే మందులు వాడాలి అంటూ వైద్యులు తెలపడంతో మనోవేదనకి గురైన సత్యనారాయణ కుటుంబం ఏమి చేయలేక పెరుగుతున్న బాబుకు సేవలు చేస్తూ కాపాడుకుంటూ జిల్లాలో వివిధ మండలాల లో విధులు నిర్వహిస్తూ గత రెండు సంవత్సరాల క్రితం చంద్రుగొండలో ఎస్ ఎల్ ఏ గా విధులు నిర్వహిస్తూ చంద్రుగొండ లో కుటుంబంతో ఓ ఇంట్లో అద్దెకి ఉంటున్నాడు కార్తిక పౌర్ణమి కావడంతో పూజలు చేసుకునేందుకు ఏర్పాట్లలో సత్యనారాయణ భార్య లక్షి ౹ రాజేశ్వరి ఉండగా సోమవారం మధ్యాహ్నం సమయంలో మోహన్ సాయి కృష్ణ పడుకున్నాడు పడుకున్నట్లుగానే గుండె ఆగి మృతి చెందడంతో ఒక్కసారిగా ఆ ఇంట్లో



మోహన్ సాయి కృష్ణ ఫైల్ ఫోటో

విషాదఛాయలు కలుముకున్నాయి. మంగళవారం అటుగా వెళ్లిన ప్రభాతవార్త ప్రతినిధి కుమారుడు మృతదేహం వద్ద కూర్చున్న సత్యనారాయణ ను పలకరించగా తన మోన రోదన విన్న అక్కడున్న అందరూ కంటతడి పెట్టినారు తను 26 సంవత్సరాలుగా కొడుకుకు చేసిన సేవలు గుర్తు చేసుకోవడంతో తనకు వంశుద్ధారకుడు పుట్టాడు తనకు వయసు పైబడిన తర్వాత అండగా ఉంటాడు తధార్ణాంతరం తనకు తలకొరివి పెడతాడు అనుకుంటే కొడుకుకే తాను తలకొరివి పెట్టాల్సి వస్తుందని ఊహించలేదు అన్నారు.ప్రమాదకరమైన వ్యాధి వచ్చి చెట్టు అంత కొడుకుకు అన్ని తానై 26 సంవత్సరాలుగా సేవలు చేస్తూ కళ్ళ ముందు కొడుకు ఉన్నా చాలు అనుకొన్న ఇంతలో గుండెపోటు వచ్చి కొడుకు మృతి చెందడం తమ కుటుంబానికి తీరని దుఃఖాన్ని మిగిల్చింది అన్నారు.వయసు పైబడిన సరే తన కొడుకు కోసం సేవ చేయడం అన్నదితండ్రి యొక్క ప్రాముఖ్యత ప్రస్తుత సమాజంలో సత్యనారాయణ తన కొడుకుకు చేసిన సేవను చూస్తే నాన్న స్థానం ప్రతి ఒక్క కొడుకు గుర్తుంచు కోవలసిన అవసరం ఎంతైనా ఉంది ఇకపోతే మంగళవారం మోహన్ సాయి కృష్ణ భౌతికాయాన్ని మండలంలో పలు రాజకీయ నాయకులు తో పాటు విద్యుత్ శాఖ అధికారులు సందర్శించి నివాళులర్పించినారు చంద్రుగొండ స్మశాన వాటికలో సాయి కృష్ణ అంత్యక్రియలు నిర్వహించినారు.




## ప్రమాదకరంగా మరిన చెరువుకట్ట రహదారి..

**- పంచాయతీ అధికారికి విద్యాశక్తి బాలసభ సభ్యులు వినతి**

**ములకలపల్లి నవంబర్ 4 ప్రభాతవార్త:**



పాలవాగు చెరువుకట్ట రహదారి పూర్తిగా ప్రమాదకరంగా మారిందని విద్యాశక్తి బాలసభ సభ్యులు మంగళవారం పంచాయతీ కార్యదర్శి రజిత కు వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టతోగు గ్రామానికి చెందిన విద్యార్థులు తిమ్మంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలకు రావాలంటే పాలవాగు చెరువు కట్ట నుండి రావాలి. చెరువు కట్టపై పిచ్చి మొక్కలు పొదలు ఏపుగా పెరగడంతో నడవడానికి దారి కనిపించని పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రాంతం అడవిని తలపించేలా ఉండటంతో విససర్పాలు,కీటకాలు సంచరించే అవకాశం ఉంది. దీనితో విద్యార్థులకు ప్రాణాపాయం పొంచి ఉందని అన్నారు.పంచాయతీ అధికారులు చొరవ తీసుకుని చెరువు కట్టపై ఏపుగా ఎదిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని కోరారు.వినతి పత్రం అందించిన వారిలో గుడ్ షెఫర్డ్ సిబ్బంది సాగర్, హెచ్ఎం శంకర్ విద్యార్థులు పోతుగంటి జయదీప్ జితేష్ హరిదీప్ పార్థు లాస్య గ్రామస్తులు క్రాంతి, రమాదేవి పాల్గొన్నారు.

## పక్కా ప్రణాళికతో కూలీలకు ఉపాధి, అభివృద్ధి పనులు..

**- ఈజీఎస్ ఏపీవో రామారావు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 4:**



ప్రభుత్వ నిబంధనల ప్రకారం పక్కా ప్రణాళికతో నిరుపేద కూలీలకు ఉపాధి కల్పించడంతోపాటు, ప్రజల అవసరానికి అనుగుణంగా అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని జాతీయ గ్రామీణ ఉపాధిహామీ ఏపీవో రామారావు అన్నారు. ఏపీవోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. ఉపాధి హామీ పథకం 2026,27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టే పనుల గుర్తింపు కోసం ఇప్పటికే కార్యాచరణ ప్రణాళిక తయారైందని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ నుంచే ఉపాధి హామీ పథకం పనుల ప్రణాళిక కార్యక్రమం ప్రారంభం కావాల్సి ఉన్నా స్థానిక సంస్థల ఎన్నికల నియామవళితో వాయిదా పడ్డాయని అన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేనందున జిల్లా గ్రామాభివృద్ధి శాఖ సూచనల మేరకు మొదటి విడతగా అక్టోబర్ 15న అన్ని గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా గ్రామస్తుల ఆమోదంతోనే పనుల గుర్తింపుకు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సారి ఇందిరమ్మ ఇళ్ల పనులకు ఉపాధి హామీ పథకంలో అవకాశం కల్పించనున్నారు. ప్రణాళికలో భారీ వర్షాల నేపథ్యంలో పొలాల్లో పేరుకుపోయిన ఇసుక మేటలను తొలగించడం, జల సంరక్షణకు కట్ట కాల్వలు, కందకాల తవ్వకాలు, ఇంకుడు గుంతలు నిర్మాణం వంటి పనులను అధిక ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. పథకంలోని 266 రకాల పనులను ఆయా గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలో పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. గ్రామసభ ద్వారా పనులను గుర్తించడమే కాకుండా, ఆయా గ్రామాల్లో అవసరమైన పనులకు సంబంధించిన దరఖాస్తులను గ్రామ కార్యదర్శులకు కూడా అందజేయవచ్చని ఆయన తెలిపారు.




## కష్టపడితే సాధ్యంకానిదంటూ ఏమీ లేదు...

**- ఆశా గీతాంజలి 2025 అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావుకు సన్మానం..**

**పాల్వంచ టౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త:**




కష్టపడితే సాధ్యంకానిదంటూ ఏమీ లేదు అని వక్తలు అన్నారు. పాల్వంచ కేటీపీఎస్ రిటైర్డ్ ఏడీఈ వై వెంకటేశ్వరరావుకు ఆశా గీతాంజలి 2025 అవార్డు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా తీసుకున్న సందర్భంగా మంగళవారం ఘనంగా సన్మానించారు. ఖాసీం పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు, శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి అధ్యక్షులు భాష, తెలంగాణ పాల్వంచ కళాకారుల సంఘం అధ్వర్యంలో స్థానిక పూర్ణ టీ స్టాల్ నందు వెంకటేష్ రావుకి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసిం శ్రీ వెంకటేశ్వర కళానాట్యమండలి అధ్యక్షులు జునియర్ గద్దర్ భాష రంగస్థల నంది అవార్డు గ్రహీత పాకాల పాటి రోశయ్య చౌదరి, పూర్ణ, నూర్ బాషా సంఘం అధ్యక్షుడు కమాల్, మోలా మెహబూబ్, శ్రీను, బాషా, హరి, సాయి తేజ, గోవర్ధన్, శ్రీను, రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ ను సందర్శించిన ట్రైని అసిస్టెంట్ కలెక్టర్

**ఆళ్లపల్లి 04 నవంబర్ ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో మర్కోడు గ్రామంలో ట్రైనిఅసిస్టెంట్ కలెక్టర్ మంగళవారం అంగన్వాడి కేంద్రం వివిదపాఠశాలలను సందర్శించారు. విద్యాభ్యాసంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకం నాణ్యతను పరిశీలించారు. అనంతరం రేగళ్ల రేంజ్ రెంజర్ జస్వంత్ ప్రసాద్ ఆధ్వర్యంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ ఫారెస్ట్ సిబ్బంది దట్టమైన అడవి ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రకృతి వనం చాలా అద్భుతంగా ఉందని ఈ అటవిశాఖలో పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఈ దట్టమైన అటవీ ప్రాంతంలో స్థానిక జీవనవైవిద్యం సంరక్షణ చర్యలు మరియు సున్నితమైన పర్యావరణ వ్యవస్థల నిర్వహణ అధ్యయనం చేశామని అన్నారు. ఈ శిక్షణ సమయంలో ఈ విబిన్న విభాగ సంబంధిత అంశాలపై ప్రయోగిక అవగాహన తెలుసుకున్నామని అటవీ సరిహద్దులను రక్షి ంచడం మరియు అక్రమ కార్యకలాపాలు అరికట్టడం పచ్చదనం కోసం మొక్కల పెంపకం నాటిన మొక్కలు నిలువశాతాన్ని అంచనా వేయడం తెలుసుకోవడం జరిగిందని అటవీ ప్రాంతంలో నివసించే స్థానిక సమజాల మధ్య ఉన్న సంబందం వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగిందని మనిషి వన్యప్రాణి మద్యల ఘర్షణ నివారణ నివాసాల ప్రాంతాల సంరక్షణ చర్యలపై అవగాహన తెలుసుకున్నామనీ వారన్నారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామారావును హత్య చేసిన హంతకులకు భట్టి అండ ఉంది...

- హత్యను పక్కదారి పట్టించేందుకే కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం...
- కేసును నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్న పోలీసులు
- తదనంతర పరిణామాలకు బాధ్యత పోలీసులదే
- పోలీసులు చేతకాకపోతే మాకు వదిలేయండి.. పట్టుకుంటాం..
- సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు

చింతకాని ప్రభాతవార్త నవంబర్ 4:



పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం రాష్ట్ర నాయకుడు ,మాజీ సర్పంచ్ సామినేని రామారావుని హత్య చేసిన హంతకులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అండ పుష్కలంగా ఉందని సిపిఎం మదిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పేర్కొన్నారు సామినేని రామారావు హత్యకు నిరసనగా మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. చింతకాని చివర నుంచి గ్రామ ప్రధాన వీధుల గుండా స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి ప్రదర్శన స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు సాగింది. చింతకాని బస్టాండ్ సెంటర్లో జరిగిన బహిరంగ సభలో మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ సామినేని రామారావు హత్య జరిగి నేటికీ ఐదు రోజులు అవుతున్న పోలీసులు విచారణలో ఎటువంటి పురోగతి లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. రామారావుని పాతర్లపాడు కాంగ్రెస్ గుండాలు అత్యంత పాచవికంగా, దుర్మార్గంగా హత్య చేశారన్నారు. సామినేని రామారావుది రాజకీయ హత్య కాదని కాంగ్రెస్ నాయకులు పదేపదే ఆరోపణలు చేయటంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పాతర్లపాడులో



కాంగ్రెస్ గెలవదని నిర్ధారణ కావడంతోనే రామారావుని కాంగ్రెస్ గూండాలు హత్య చేశారన్నారు. దసరా సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు గ్రామము నుంచి భారీ సంఖ్యలో జనం రావటంతో కాంగ్రెస్ నాయకులు తట్టుకోలేకపోయారని అందులో భాగంగానే రామారావుని హత్య చేశారన్నారు. సిపిఎం నాయకులకు మతిభ్రమించి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించటాన్ని తీవ్రంగా ఖండించారు. మతిభ్రమించే మాట్లాడుతున్నది మేము కాదు కాంగ్రెస్ నాయకులేనని, అందుకు పదేపదే తప్పుడు ప్రచారం చేయడమే నిదర్శనం అన్నారు. రామారావు హంతకులను కాపాడేందుకే కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారానికి దిగారన్నారు. రామారావు హత్య జరిగి ఐదు రోజులు అవుతున్న పోలీసులు ఎందుకు నిందితులను అరెస్టు చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇందులోనే పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అన్నారు. పదేపదే తప్పుడు ప్రచారం చేస్తే హత్య పక్కదారిని పట్టించవచ్చునని ఉద్దేశంతోనే కాంగ్రెస్ నాయకులు రామారావుపై దిగజారి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇతర ప్రాంతాలలో హత్యలు జరగలేదా, అక్కడ హత్యలు ఎందుకు జరిగాయి అంటూ కాంగ్రెస్ నాయకులు లేవనెత్తుతున్నారంటే రామారావు హత్యను పరోక్షంగా తామే చేశామని కాంగ్రెస్ నాయకులు ఒప్పుకుంటున్నారన్నారు. పోలీసులకు రెండు మూడు రోజులు గడువు ఇస్తున్నాం, ఈ గడువులో రామారావు హంతకులను అరెస్టు చేయకపోతే తదనంతరం జరిగే పరిణామాలకు పోలీసులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలని లేకపోతే జరిగే పరిణామాలకు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము వత్సవాయి జానకి రాములు గడ్డం కోటేశ్వరరావు ఆలస్యం రవి బల్లి వీరయ్య తోటకూరి వెంకట నరసయ్య యజ్ఞ నారాయణ దొడ్డ చంద్రరావు నక్కన బోయిన శాంతారావు దేశ బోయిన ఉపేందర్ షేక్ మోలా మాదినేని రవి కాటబత్తిని వీరబాబు ఓబీనబోయిన అచ్చయ్య బయ్య శ్రీను బాలాజీ రామకోటయ్య రామలింగం నమ్మక కృష్ణమూర్తి మడుపల్లి కిరణ్ జల్లే పుల్లయ్య అన్ని గ్రామాల శాఖ కార్యదర్శులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయాలి

- సీసీఐ నిబంధనలను మార్చాలి
- బిఆర్ఎస్ ఇంచార్జి లింగాల కమల్ రాజు

మధిర నవంబర్ 4 ప్రభాతవార్త :

సీసీఐ కత్తి కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసి నిబంధనల పేరుతో రైతులకు పత్తి కొనుగోలులో న్యాయం జరగడం లేదని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్రాజు అన్నారు. మంగళవారం మధిర మండల పరిధిలోని ఖాజీపురం లోని కాటన్ మిల్లులో కొనుగోలు ప్రక్రియను లింగాలతో పాటు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసిఐ పెట్టిన నిబంధనల మేరకు 18 శాతం కంటే ఎక్కువ తేమ ఉంటే కొనుగోలు చేయకపోవడం వలన రైతులకు నష్టం జరుగుతున్నదని అన్నారు. అలాగే అలాగే స్లాట్ బుకింగ్ వలన కూడా సరైన ప్రయోజనం జరగడం లేదని, ఎకరానికి 7:00 పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తామన్న నిబంధనలను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో లాగానే గ్రామాలలోనే పత్తి తేమ నాణ్యతను పరిశీలించిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తరలించడం చేపట్టాలని అన్నారు. సీసీఐ పత్తి కొనుగోలు



కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ యార్డులో మాత్రమే ఏర్పాటు చేయాలని దీని ద్వారానే రైతులకు న్యాయం జరుగుతుందని లింగాల కమల్రాజు అన్నారు.సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన వారం రోజులు కాలంలో కేవలం 180 క్వింటాల పత్తిని మాత్రమే కొనుగోలు చేశారని అన్నారు. అందుకని ఈ కేంద్రం రైతులకు ఉపయోగపడాలి అంటే సీసీఐ నిబంధనలో మార్చాలని రైతులని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిత్తూరు నాగేశ్వరరావు బొగ్గుల భాస్కర్ రెడ్డి అరిగే శ్రీనివాసరావు చావా వేణు వంకాయలపాటి నాగేశ్వరరావు కటికల సత్యనారాయణ రెడ్డి వీరారెడ్డి మోరబోయిన ప్రసాద్ మేడిశెట్టి నాగేశ్వరరావు ఆళ్ల నాగబాబు వెంపటి నాగేశ్వరరావు అమరవాది కోటిరెడ్డి లతో పాటు రైతులు పాల్గొన్నారు.

# భూమికోసం భుక్తి కోసం పోరాడిన అమరవీరుల అడుగుజాడల్లో నడవాలి

- టియుసిఐ జిల్లా కార్యదర్శి జి.రామ

ఖమ్మం అర్బన్ నవంబర్ 4(ప్రభాతవార్త):

భూమికోసం భుక్తి కోసం పోరాడిన అమరవీరుల అడుగుజాడల్లో నడవాలని టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి. రామయ్య అన్నారు.కార్మికుల హక్కుల కోసం తమ అమూల్యమైన జీవితాలను టి యుత్యాగాలు చేసిన కార్మిక నాయకులు కామ్రేడ్ డివి కృష్ణన్న రామారావు, నెల్లిమర్ల అమరవీరులు ఎందరో కార్మిక నాయకులు కార్మికుల కోసం,కష్టజీవుల కోసం పోరాడారని స్మరించుకున్నారు. మంగళవారం ఇండస్ట్రీ ఏరియా పారిశ్రామిక ప్రాంతాలో టియుసిఐ నగర కమిటీ ఆధ్వర్యంలో అమరవీరులను స్మరిస్తూప్రదర్శన చేశారు, అనంతరం అమరవీరుల సంతాప సభ, నగర అధ్యక్షులు ములకలపల్లి లక్షీ ్మనారాయణ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సభలో జి.రామయ్య మాట్లాడుతూ.. భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల రాజ్యం కోసం పోరాడి తమ ప్రాణాలనుతృణపాయంగా అర్పించిన వీరుల ఆశయ సాధన లో నడవాలని వారు కోరారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కగార్ పేరుటన ప్రజల తరఫున పోరాడుతున్న విప్లకారులను ఎన్కౌంటర్ల పేరుట కాల్చి చంపటం దుర్మార్గమైన చర్యని ప్రజల పక్షాన పోరాడే వారిని అణిచి వేస్తుందని విమర్శించారు, మోడీ ప్రభుత్వం ప్రజల తరఫున పోరాడే వారిని అర్బన్ నక్సలైట్ల పేరిట అరెస్టులు చేసి ఏళ్ల తరబడి జైల్లో పెడుతుందని వారు ఆరోపించారు, వీటికి వ్యతిరేకంగా పోరాడుతూ ఎందరో వీరులు తమ ప్రాణాలను త్యాగం చేశారని వారు కొనియాడారు ,కావున కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం మరింత చైతన్యంతో ముందుకు సాగాలని అమరుల ఆశయాల బాటలో నడిచి తమ హక్కులను కాపాడుకోవాలని వారు కోరారు , ఈకార్యక్రమాలో టి యు సి ఐనగర నాయకులు బొమ్మ కంటి రమేష్, బజార్, వెంకన్న ,శ్రీను ,రాము, శంకర్ , సైదులు, కోటి నాగేశ్వరరావు,వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు




# పిహెచ్‌సికి పేషంట్ కేర్ బెడ్ విరాళం

బోనకల్, ప్రభాతవార్త:




మండల కేంద్రమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పేషంట్ కేర్ బెడ్ ను విరాళంగా రామాపురం గ్రామానికి చెందిన గుడిపూడి రామకృష్ణ ,గుడిపూడి వెంకటేశ్వర్లు మంగళవారం పిహెచ్సి వైద్యులకు అందజేశారు రామాపురం గ్రామ అభివృద్ధి తో పాటు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మాజీ సర్పంచ్ గుడిపూడి వీరభద్రయ్య రాములమ్మల జ్ఞాపకార్థంగా వారూ కుమారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పేషంట్ కేర్ బెడ్డున అందజేయడం జరిగిందని పి ఎస్ సి వైద్యులు వి స్రవంతి తెలిపారు నిత్యం రోగులు కొరకు ఉపయోగించే బెడ్స్ ను దాతలు ముందుకు వచ్చి విరాళం గా ఇవ్వటం ఎంతో హర్షించిదగిన విషయమని వారు కృతజ్ఞతలు తెలిపారు బెడ్స్ ను విరాళంగా అందజేసిన కుటుంబ సభ్యులు గుడిపూడి రామకృష్ణ వెంకటేశ్వర్లు ను పలువురు అభినందించారు.

# ఖమ్మం ఈస్తటిక్స్ 2025 సాహితీ అవార్డుల ఫలితాల ప్రకటన

ఖమ్మం కల్చరల్ నవంబర్ 4 ప్రభాతవార్త:

ఖమ్మం ఈస్తటిక్స్ సాహిత్య పోటీకి కథలను, కవిత్వ సంపుటాలను ఆహ్వానించగానే స్పందించిన తెలుగు కవులకు, కథకులకు కృతజ్ఞతలు. 90 కి పైగా కవితా సంపుటులు, 140 కి పైగా కథలు వచ్చాయి. కమిటీ అభ్యర్థన మేరకు కవిత్వానికి ముగ్గురు, కథలకు ముగ్గురు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. కవిత్వం విభాగంలో పలమనేరు బాలాజీ కవితా సంపుటి లోపలేదో కదులుతున్నట్టు 40వేల రూపాయల బహుమతిని గెలుచుకుంది. మరో ఇద్దరికి ప్రత్యేక ప్రశంసగా ప్రోత్సాహక అవార్డులు ఇవ్వాలని న్యాయ నిర్ణేతల సూచన మేరకు కమిటీ నిర్ణయించింది. రేణుక అయోల కవితా సంపుటి రవిక పాయల మురళీకృష్ణ ఖిగచ్చం చెట్టుకు అటూ ఇటూ ప్రత్యేక ప్రశంసకు అర్హతగా ఎంపికయాయి.కథల విభాగం లో ఉత్తమ కథగా వి. ఆర్ రాసాని తేనెకల్లు 25 వేల రూపాయల బహుమతిని గెలుచుకుంది . ద్వితీయ ఉత్తమ కథగా ఆలూరి అరుణ్ కుమార్ అంజమ్మ 15 వేల రూపాయల బహుమతిని , తృతీయ ఉత్తమ కథగా యాములపల్లి నర్సి రెడ్డి కావలి పదివేల రూపాయల బహుమతిని గెలుచుకున్నాయి.ప్రతి సంవత్స రంలాగానే బహుమతులు గెలుచుకున్న కథలతో సహా పోటీకి వచ్చిన కథలలో పన్నెండు కథలను ఒక సంపుటిగా ప్రచురించాలని ఖమ్మం ఈస్తటిక్స్ కమిటీ నిర్ణయించింది.ఎం. సుగుణాకర రావు అపో్ప దీపోభవ, సుంకోజు దేవేంద్రాచారి శివుడాజ్ఞ, ఎం. ప్రగతి ఉంకువ, సంజయ్ ఖాన్ మూడో కన్ను, గౌతమ్ లింగా ఖి నల్లమల్లె చెట్టు, జీ.విశ్రీనివాస్ నేలరాలిన పువ్వు, బి. కళా గోపాల్ ఖిఇష అసంతం, గుమ్మడి రవీంద్రనాథ్ అనగనగా ఒక హంస, ఆర్వీ. రమణ శాస్త్రీ అసూయ కథలు సాధారణ ప్రచురణకు ఎంపికయాయి.న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన ఆరుగురికి ఈస్తటిక్స్ కమిటీ సభ్యులు రవిమారుత్, ప్రసేన్, సీతారాం, వంశీ కృష్ణ,మువ్వా శ్రీనివాసరావ్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఫణిమాధవి కన్నోజు, గౌరవాధ్యక్షులు ఓల్గా, ఎల్ ఎస్ ఆర్ ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. నవంబర్ 9 న ఖమ్మంలో జరిగే అవార్డుల ప్రదాన కార్యక్రమంలో విజేతలకు నగదు బహుమతి తో పాటు షీల్డ్ అందించనున్నట్టు కమిటీ ప్రకటించి విజేతలకు అభినందనలు తెలిపారు.

# పార్టీ ఆఫీస్ కోసం మా పొట్టలు కొడుతున్నారు

- మణుగూరులో ఘర్షణ ఎవరి వైఫల్యం..
- జ్వాల రగిల్చింది ఎవరు? బలై పోతుంది ఎవరు?

పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ప్రభాతవార్త:





నవంబర్ 4పోట్ల గిత్తలు పోరాడుకుంటే లేగ దూడ చనిపోయిందని వెనకటి నానుడి పినపాక నియోజకవర్గం మణుగూరులో ఇదేనానుడిని నిజం చేస్తూ రెండు ప్రధాన పార్టీలు పార్టీ కార్యాలయం కోసం యుద్ధం చేస్తే సమీపంలోని చిరు వ్యాపారుల బతుకులు చిద్రమైపోయాయి. ఆదివారం మణుగూరు పట్టణంలో తెలంగాణ భవన్ వద్ద చోటుచేసుకున్న విధ్వంసకర ఘటన నేపథ్యంలో పోలీస్ శాఖ శాంతి భద్రత ల కోసం తీసుకున్న నిర్ణయం స్థానికంగా వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారులకు ప్రాణ సంకటమై పోయింది.గొడవకు ప్రధాన వేదిక అయిన భవన్ సమీపంలో ఏటీఎం సెంటర్,సెల్ షాపు, టు వీలర్ మెకానిక్,బియ్యం, టైలరింగ్ వ్యవస్థ ల తో పాటు రైస్ మిల్ తో పాటు పలు చిరు వ్యాపారాలు పూర్తి గా స్తంభించి పోయాయి.రైస్ మిల్ కు ప్రధాన మార్గం గా ఉన్న తెలంగాణ భవన్ దారి పోలీస్ శాఖ అధీనం లోకి తీసుకుని భారీ కేడ్స్ తో ఆ మార్గం మీదుగా రాకపోకలు నిషేధించారు. దీనితో షాపులు తీయలో ,తీయకూడదో అర్థం కాక వ్యాపారులు ఆందోళన కు గురవుతున్నారు. వీరితో పాటు రైతులు పండించిన పంట మిల్లు కు చేర్చడానికి మార్గం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొట్టుకున్న నేతలు బాగున్నారు...కొట్లాట కాస్తా దొమ్మీ గా మారుతున్న చోద్యం చూడటమే తప్ప అడ్డుకోలేక పోయిన పోలీసులు జరిగిన సంఘటన తో ఏ సంభంధం లేని మాకు ఈ దుస్థితి ఎందుకని వ్యాపారులు పోలీసులను ప్రశ్నిస్తున్నారు. వందల మంది ఏ పోలీస్ అనుమతి లేకుండ ర్యాలీగా పోలీస్ స్టేషన్ ముందు నుంచి ఓ పార్టీ కార్యాలయం వైపు దూసకెల్తుంటే కనీసం సమాచారం కూడా సేకరించలేని స్థితి లో ఉన్న పోలీస్ శాఖ వైఫల్యం పై ఏ చర్యలు లేవు కానీ కనీసం రోజు వారీ గా వ్యాపారం సాగితే తప్ప కుటుంబం గడవని వ్యాపారులకు ఈ శిక్ష ఏంటని స్థానికులు మండి పడుతున్నారు. మణుగూరు లో రెండు ప్రధాన రాజకీయ పార్టీల ఘర్షణ కు కారణమైన భవన్ అంశం పూర్తిగా సివిల్ తగాదా...పార్టీలు విచక్షణ పాటించి ఉంటే ఈ అంశం కోర్టు ద్వారా మాత్రమే పరిష్కారానికి అవకాశం ఉంది. ఈ విషయం కొట్లాట తోటి దొమ్మీతో స్వాధీన పరుచుకోవాలని గొడవకు పాల్పడ్డ పార్టీ,మాదే అని బల్లగుద్ది వాదిస్తున్న పార్టీలు సాధించింది ఏమిటన్నది అర్థం కావటం లేదు కానీ మణుగూరు లో అమలులో ఉన్న 144 సెక్షన్ స్థానిక జన జీవనానికి శరాఘాతం పరిణమించింది. జ్వాలను రగిల్చిన వారు ఏసీ రూముల్లో సేద తీరు తుంటే,రెక్కాడితే డొక్కాడని బతుకులు బలవటం దారుణమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికయినా కళ్ళు తెరిచి పరిస్థితి చక్కదిద్దాలని కోరుతున్నారు.

# పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుని పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, నవంబర్ 4 ప్రభాతవార్త:

పాఠశాలల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయుల పాత్ర, వారి కృషి కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం సుజాతనగర్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన పాఠశాల నిర్వహణ, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, సౌకర్యాలు వంటి అంశాలను సమీక్షి ంచారు. స్వచ్ఛత కాంపైన్ 5.0 కార్యక్రమం కింద పాఠశాలలో చేపట్టిన శుభ్రతా చర్యల గురించి ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ రోజున పాఠశాలలో ఏ ఏ పనులు చేపట్టారు అని ఉపాధ్యాయులను అడిగి , ఈ రోజున చేయవలసిన పనులు సక్రమంగా జరగకపోవడంతో కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం చేపడుతున్న ప్రతి విద్యా కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయుల సమన్వయంతో, విద్యార్థుల భాగస్వామ్యంతో, తల్లిదండ్రుల సహకారంతో అమలు చేసినప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.పాఠశాల అభివృద్ధి అనేది కేవలం భవన నిర్మాణం లేదా వసతుల పెంపు కాదు, అది ఒక సమగ్ర ప్రక్రియ. అందులో ప్రధానోపాధ్యాయుడు కీలక నాయకత్వ పాత్ర పోషించాలి. విద్యా ప్రమాణాలు, క్రమశిక్షణ, పరిశుభ్రత, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం ఇవన్నీ ప్రధానోపాధ్యాయుని దిశానిర్దేశంపై ఆధారపడి ఉంటాయి, అని అన్నారు. పాఠశాలలోని టాయిలెట్లను పరిశీలించిన కలెక్టర్, కొన్ని టాయిలెట్లు మూసివేసి తాళం వేసి ఉంచినట్లు గమనించి అసహనం వ్యక్తం చేశారు.



విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత కోసం అందుబాటులో ఉన్న వసతులను వినియోగించకపోవడం నిర్లక్ష్యమని పేర్కొని, వెంటనే టాయిలెట్లను తెరిచి మరమ్మతులు పూర్తి చేయాలని పాఠశాల మేనేజ్మెంట్ గ్రాంట్ ద్వారా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్రాగునీటి సౌకర్యం తగిన విధంగా లేని విషయం గమనించిన కలెక్టర్, పాఠశాలలో కొత్త బోర్ వేయడం కోసం తక్షణమే ప్రతిపాదనలు సమర్పించాలని విద్యాశాఖాధికారి , మిషన్ భగీరథ ఈ ఈ కు ఆదేశించారు. విద్యార్థులకు నిరంతరంగా శుద్ధమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇది పీఎం శ్రీ పాఠశాల కావడంతో, ఆటస్థల అభివృద్ధి నిధులను సక్రమంగా వినియోగించి, విద్యార్థుల క్రీడా ప్రతిభను పెంపొందించే దిశగా అన్ని ఆటలకు సంబంధించిన కోర్టులను ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం పెంపొందుతుందని, క్రమశిక్షణతో పాటు సమూహ భావన కూడా పెరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాల ప్రాంగణం బయట నిర్మాణంలో ఉన్న భవిత కేంద్రంను కూడా ఆయన పరిశీలించారు. భవనం చాలా లోతులో నిర్మించబడినందున వర్షపు నీరు నిలిచే ప్రమాదం ఉందని గమనించి, సరైన ఎత్తు పెంచి మిగతా నిర్మాణ పనులు కొనసాగించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. భవిత కేంద్రాలు పాఠశాలలకు విలువైన వనరుల కేంద్రాలుగా మారాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని, కాబట్టి వాటి నిర్మాణం నాణ్యతతో కూడినదిగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడి, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, మరియు విద్యార్థుల ప్రతిభను పెంపొందించే పద్ధతులపై చర్చించారు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాల స్థాయిలో మార్పు తీసుకురాగలడని, వారి కృషితోనే ప్రభుత్వ పాఠశాలలు మరింత ఆదర్శవంతమైనవిగా మారుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎన్. సతీష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిఎల్ఆర్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

- రజాక్‌కు వినతి పత్రం ఇస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు

రుద్రంపూర్, నవంబర్ 4 ప్రభాతవార్త: సింగరేణి సత్తుపల్లిలో కాంట్రాక్ట్ పద్ధతిలో నిర్వహిస్తున్న ఉద్యోగుల పలు సమస్యలను పరిష్కరించాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు వినతి పత్రం ఇచ్చిన ఉద్యోగులు. కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ పద్ధతిలో సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల పలు సమస్యలు పరిష్కరించాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేసిన వైస్ ప్రెసిడెంట్ రజాక్. ముఖ్యంగా సింగరేణి యాజమాన్యం సింగరేణి ప్రభావిత ప్రాంత భూ నిర్వాసితులకు ఉద్యోగం కల్పించాలని కోరారు. అదేవిధంగా జే.వి.ఆర్ ఓసీలో కాంట్రాక్ట్ పద్ధతిలో వివిధ డిపార్ట్మెంట్లో నిర్వహిస్తున్న ఉద్యోగులను కొనసాగించాలని కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జి.ఎం మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రజాక్ తెలిపారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఐఎన్టియుసి బ్రాంచ్ నాయకులు తీగల క్రాంతికుమార్ , నాగ ప్రకాష్ , మల్లారపు కొమరయ్య , రామారావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ ఓసి , బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులు తాళలేకనే ఆత్మహత్యాయత్నం...

- సీఐ వేధింపులే కారణమని కుటుంబ సభ్యుల ఆందోళన
- కింది స్థాయి సిబ్బంది అంటే అంత చులకనా..?

కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 4 ప్రభాతవార్త:




అఖిల, కానిస్టేబుల్

తన పై అధికారి అకారణంగా వేధిస్తూ నిందలు... అవమానాలకు గురిచేయడం భరించలేక కిందిస్థాయి సిబ్బంది ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఓ అధికారి తనను మానసికంగా వేధింపుల గురి చేయడమే కారణమంటూ బాధితురాలు చెప్పడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... ఈ ఘటన కొత్తగూడెం పట్టణంలో సోమవారం జరిగింది. వీఎం బంజరకు చెందిన అఖిల కొత్తగూడెం సర్కిల్ ఎక్సైజ్ స్టేషన్లో కానిస్టేబుల్గా పనిచేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం డ్యూటీ ముగించుకొని వెళ్లిన అఖిల ఇంటికి వెళ్లగానే స్పృహ తప్పి పడిపోయింది. గమనించిన కుటుంబ సభ్యులు హాస్పిటల్ కు తీసుకెళ్లి ట్రీట్మెంట్ అందించారు. తర్వాత జరిగిన విషయాన్ని తె లుసుకోగా.. సీఐ వేధింపులు తట్టుకోలేక ట్యా బ్లెట్లు మింగి ఆత్మహత్యకు యత్నించినట్లు అఖిల తన కుటుంబ సభ్యులకు చెప్పారు. దీంతో వారు సోమవారం ఎక్సైజ్ స్టేషన్ వద్దకు చేరుకొని ఆందోళనకుదిగారు. అఖిలను సీఐ చులకనగా చూస్తున్నారని, ఆఫీస్లో ఎవరితో మాట్లాడినా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని, అఖిలతో మాట్లాడిన వారిని సైతం సీఐ బెదిరిస్తున్నారని వాపోయారు. సీఐ వేధింపులు తట్టుకోలేక అఖిల ఆత్మ హత్యకు యత్నించిందని ఆరోపించారు.

### - కింది స్థాయి సిబ్బంది అంటే అంత చులకనా..?

ఓ అధికారి తన అధికార దర్పాన్ని చూపించుకునేందుకు కిందిస్థాయి సిబ్బందిపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం... వారిని తక్కువగా చూడడం... అకారణంగా నిందలు వేస్తుండటంతో సిబ్బంది తీవ్ర మనోవేదన గురవుతున్నారు. కొత్తగూడెం ఎక్సైజ్ సీఐగా విధులు నిర్వహిస్తున్న అధికారిణి మహిళా కానిస్టేబుల్ పై ప్రవర్తించిన తీరు బాధితురాలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడే దానికి దారితీసింది. ఖిఖిసిబ్బందితో దురుసుగా ప్రవర్తిస్తూ ఎవరితో ఫోన్ మాట్లాడుతున్నావ్... నువ్వు చేస్తున్న ఉద్యోగం ఏంటి... నీ ప్రవర్తన మార్చుకోవాలి... నీ ప్రవర్తన బాగాలేదుఖిఖి అంటూ... తరచూ వేధింపులకు గురి చేస్తుందని తనను చులకనగా చూస్తూ అధికారి తనతో మాట్లాడటం భరించలేకపోయాను... అంటూ బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తుంది.. ఒకే శాఖలో విధులు నిర్మించినప్పుడు అధికార దర్పం చూపించవచ్చు... కానీ అసలు కిందిస్థాయి సిబ్బంది మనుషులే కాదు... తమ కింది బానిసలు అన్నట్లు వ్యవహరించడం తీరు సరి కాదంటూ జిల్లా ప్రజలు సోదరా అధికారి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### - అసలు ఏమి జరగలేదు: ఎక్సైజ్ సీఐ



ఎక్సైజ్ సీఐ జయశ్రీ

నా నోటీసులో ఏమీ రాలేదు... ఈరోజు వరకు నాకు తెలియదు. ఆమె హ్యాపీ గానే ఉంటుంది. అసలు ఆమెను నేను వేదించలేదు. అసలు కారణం ఏంటో నేను తెలుసుకొని చెప్తాను. అసలు ఆత్మహత్య యత్నం జరిగి ఉంటె నా నోటీసు కి వచ్చేది కదా... ఆమె మళ్ళి ఎలా డ్యూటీ లో కి వస్తుంది. ఆమె సెంట్రీ డ్యూటీ చేస్తుంది. ఏమైనా ఉంటె ఆమెతోనే మాట్లాడి నేను తెలుసుకొని ఉన్నతాధికారులకు తెలియజేస్తాను.

## పాఠశాల పరిశీల శుభ్రంగా ఉంచాలి

- జిల్లా విద్యాధికారి నాగలక్ష్మి

లక్షీ ్మదేవిపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త:



ప్రతిరోజు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా వి ద్యా ధి కా రి నాగలక్షి ్మ అన్నారు. మండలంలోని ఎంపీ యుపిఎస్ రేగళ్ల పాఠశాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తహసిల్దార్, ఎంపీటీవోలతో కలిసి పాఠశాల ఆవరణలో పరిశుభ్రత, తాగునీరు, వాష్ రూమ్ పరిశీలించారు. ప్రతి తరగతిలోని పిల్లల సామర్థ్యాలను పరీక్షించి, సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలని సూచించారు.

## అన్నం సేవా ఫౌండేషన్ లో అఖండ హరినామ సంకీర్తన

**ఖమ్మం అర్బన్, నవంబర్ 4(ప్రభాతవార్త):**

కార్తీక పౌర్ణమి పర్వదినము శ్రీ అవధూతేంద్ర భక్తమండలి సమాజం శ్రీమాన్ గొట్టిపర్తి శివాజీ గురువు భక్త బృందం అధ్వర్యంలో అన్నం సేవా ఫౌండేషన్ లో హరే రామ హరే రామ రామ రామ హరే హరే హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అనే నామస్వరంతో అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ అండ్ ఫౌండర్ అన్నం శ్రీనివాసరావు , షేక్ నాగుల్ మీరా



, ఎకో క్లబ్ ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డాక్టర్ కడవెండి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు .

## వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పని చేయాలి

**- ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శ్రీజ**

**- విద్యార్థుల హాజరు శాతంపై దృష్టి పెట్టాలి**

**- ప్రభుత్వ విద్యా సంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, సమస్యలపై సమీక్షించిన ఇంచార్జ్ జిల్లా కలెక్టర్**



**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 4, ప్రభాతవార్త :**

జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా పని చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ విద్యాసంస్థలపనితీరుపై ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ సంబంధిత శాఖల అధికారులు, కెజీబివి, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్స్, కాంప్లెక్ హెడ్ మాస్టర్ లు, ఎం.ఈ.ఓ లతో సమీక్షించారు.ఎఫ్.ఆర్.ఎస్, అపార్, ఆధార్ కార్డు, పబ్లిక్ పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధత, తదితర అంశాలపై ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ..విద్యార్థి జీవితంలో పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు చాలా కీలకమని, జిల్లాలో ప్రభుత్వ విద్యా సంస్థల నుంచి 10వ తరగతి, ఇంటర్ చదివే పిల్లలు రాబోయే పబ్లిక్ పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వారానికి రెండుసార్లు ఫోన్ చేసి పిల్లల చదువుపై ఫాలో అప్ చేయాలని అన్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారు పరిశీలించి, అందులో వారికి అవసరమైన మేర అదనపు శిక్షణ అందించాలని, ముఖ్యమైన పాఠ్యాంశాలను అనేకసార్లు బోధిస్తూ పాస్ అయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని, ప్రతి క్యాటగిరి లోని విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ హెడ్ మాస్టర్ లకు సూచించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది ఎఫ్ఆర్ఎస్ లో వంద శాతం నమోదయి, హాజరు వేయాలని, విద్యార్థుల హాజరు శాతంపై శ్రద్ధ పెట్టాలని, గైర్హాజరవుతున్న విద్యార్థులను ఫాలో అప్ చేసుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థికి అపార్ నెంబర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు గల సమస్యలు గుర్తించి, త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ తెలిపారు. యుడైస్ పోర్టల్ లో నమోదైన ప్రతి విద్యార్థి వివరాలు నమోదు చేయాలన్నారు. మండల విద్యాధికారులు సమర్థవంతంగా పర్యవేక్షణ చేయాలన్నారు. మండలవారిగా, విద్యాసంస్థల వారిగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం సమీక్ష చేసి, హాజరు శాతం 90 శాతానికి ఎక్కువగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, ప్రిన్సిపాళ్లు ఎవరి విధులు వారు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు.ఈ సందర్భంగా హైస్కూల్ హెడ్ మాస్టర్ల హ్యాండ్ బుక్ ను ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారులు, కేజీబివి ప్రత్యేక అధికారులు, కళాశాల ప్రిన్సిపల్స్, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

**- ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని కళాశాలలకు తాళాలు**

**- ఫార్మసీ పరీక్షలను బహిష్కరించిన విద్యార్థులు**

**- కళాశాలల జీవనమరణ సమస్య ఇది: కళాశాలల మేనేజ్మెంట్**



**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 4, ప్రభాతవార్త:**

గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బిటెక్, డిగ్రీ, వృత్తి విద్యా కళాశాలలు నిర్వహిస్తున్న కళాశాలల బంద్ రెండో రోజు మంగళవారం సంపూర్ణంగా జరిగింది. ఉమ్మడి జిల్లాలోని ప్రవేట్ ఇంజనీరింగ్, డిగ్రీ, వృత్తి విద్యా కళాశాలలు, ఫార్మసీ, పాలిటెక్నికల్, పీజీ కళాశాలలు మూతపడ్డాయి. మంగళవారం జరగాల్సిన బి ఫార్మసీ పరీక్షలను విద్యార్థులు బహిష్కరించి తమ గురువులకు మద్దతు తెలిపారు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పీజీ కళాశాల నుండి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయం వరకు విద్యార్థుల ర్యాలీ నిర్వహించి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడంతో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దున్నపోతుకు వినతి పత్రం అందించి వినూత్న నిరసన నిర్వహించారు.

కళాశాలల జీవనమరణ సమస్య ఇది... కళాశాలల మేనేజ్మెంట్.

ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లించాలని ప్రవేట్ వృత్తి విద్యా కళాశాలల మేనేజ్మెంట్ సభ్యులు కోరారు. మంగళవారం స్థానిక శ్రీ చైతన్య కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో మేనేజ్మెంట్ సభ్యులు పాల్గొని భవిష్యత్తు కార్యాచరణ పై వ్యూహరచన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలకు జీవనమరణ సమస్యగా రియంబర్స్మెంట్ ఫీజు బకాయిలు ఉన్నాయి అన్నారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను ప్రభుత్వం గత మూడేళ్లుగా ఇవ్వకపోవడంతో కళాశాలలను నిర్వహించలేని దుస్థితి ఏర్పడిందన్నారు. అందుకే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం చెల్లించేంతవరకు నిరవధిక బంద్ పాటిస్తున్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో వృత్తి విద్యా కళాశాలల మేనేజ్మెంట్ బాధ్యులు ఎస్విఐటి కళాశాల చైర్మన్ ఆర్ జె సి కృష్ణ, ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు, బొమ్మ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు, శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డేర్ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య.. సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి ఎంపీ రఘురాం రెడ్డికి ఆహ్వానం



**ఖమ్మం కల్చరల్ నవంబర్ 4 ప్రభాతవార్త:**

పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా ప్రముఖ నటుడు బ్రహ్మాజీ ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి రావలసిందిగా కోరుతూ..ఆ చిత్రం బాధ్యులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని ఆహ్వానించారు. చిత్ర దర్శకులు వేముగంటి, ఖమ్మం నగరానికి చెందిన ఈ మూవీ మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్ మంగళవారం హైదరాబాద్ లోని ఎంపీ నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 21వ తేదీన బల్లేపల్లి లోని నేచర్ వ్యాలీలో జరిగే షూటింగ్ ఆరంభ వేడుకకు తప్పక హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. లక్షలాది మొక్కలు నాటి, వాటి సంరక్షణకు జీవితాన్ని అంకితమిచ్చిన గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా సినిమా అంటే.. భావితరాలకు స్ఫూర్తి నింపేలా ఉండాలని ఆకాంక్షి స్తూ శుభాకాంక్షలు తెలిపారు.




## సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకాలు

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 4 ప్రభాతవార్త:**



ఖమ్మం ట్రంక్ రోడ్ లో గల గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో కొలువైన సుబ్రహ్మణ్యస్వామి కి భక్తులు అభిషేకాలు జరిపారు. కార్తీక మాసం మంగళవారం సుబ్రహ్మణ్య స్వామికి అభిషేకాలు జరపడం పూజలు చేయడం ఆనవాయితీ. సుబ్రహ్మణ్యస్వామి విగ్రహానికి పాలతో అభిషేకం చేసి అనంతరం పుష్పాలంకరణ చేశారు. అర్చకులు దాములూరి కృష్ణ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.






## చిమ్మపుడిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఇంటి నెంబర్లు కేటాయింపు

**రఘునాధపాలెం నవంబర్ 4 ప్రభాతవార్త:**

రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు లాటరీ పద్ధతి ద్వారా ఇంటి నెంబర్లను కేటాయించారు. జిల్లా కలెక్టరేట్ ఆఫీసులో జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో గ్రామంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అతి పేదవాళ్లయిన వారిని గ్రామసభలో గుర్తించి మంగళవారం రాండమై జేషన్ పద్ధతిలో లాటరీ ద్వారా వారి యొక్క ఇంటి నెంబర్లను గుర్తించి ఇవ్వడం జరిగింది. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన దక్కని ఇండ్లు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సారవతో ఈరోజు వారికి దక్కినందుకు తుమ్మల నాగేశ్వరరావు కు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులకురుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేసినారు .ఈ కార్యక్రమంలో చిమ్మపూడి గ్రామ శాఖ అధ్యక్షుడు జోనబోయిన పావయ్య తూము సత్యనారాయణ పరిమిశెట్టి నరేష్ చింతల రమేష్ గోవర్ధన్ మొదలగు వారు పాల్గొన్నారు.



# పశువులను వ్యాధుల నుంచి రక్షించేందకు టీకాలు వేయాలి

**- జిల్లా పశుసంవర్ధ, పశువైద్య అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు**



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 04ః

రైతులు పశువులను వ్యాధుల నుంచి రక్షించేందుకు నిరంతరం టీకాలు వేయాలని జిల్లా పశుసంవర్ధ, పశువైద్య అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండలంలోని సాంబాబుగూడెం, మున్సిపాలిటీలోని మణుగూరు, చినరావిగూడెం గ్రామాల్లో నిర్వహించిన పశువుల్లో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి రైతు పశువులను వ్యాధుల నుంచి రక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకుని క్రమంగా టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 334పశువులకు టీకాలు వేసినట్లు మణుగూరు మండల పశువైద్యఅధికారి డాక్టర్ సరస్వతి తెలిపారు. ఈ క్యాక్రమంలో పశువైద్య సిబ్బంది ప్రతాప్, సత్యనారాయణ, వీరభద్రం తదితరుల పాల్గొన్నారు.




# రెస్ట్ షెల్టర్‌లు ఏర్పాటు చేయాలి

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 04ః



సింగరే కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా పీకేఓసీ-4లో సింగరేణి కార్మికుల కోసం రెస్ట్ షెల్టర్‌లు ఏర్పాటు చేయాలని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు కోరారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-4గని వద్ద మాట్లాడుతూ అనేక రకాల సమస్యలతో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. యజమాన్యం సమాస్యల పరిష్కారంలో నిర్లక్ష్య వహిస్తుందన్నారు. ఇప్పటికైన సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, పూర్ణచందర్‌రావు, రాజేందర్, తిరుపతి, మధుకర్, రమేష్‌బాబు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు కోర్టు మేజిస్ట్రేట్ కె. సూరిరెడ్డి**



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 04ః

పిల్లలు సురక్షితంగా, ఆనందంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడిషియల్ కోర్టు మేజిస్ట్రేట్ కె. సూరిరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మున్సిపాలిటీలోని శివలింగాపురం గ్రామంలో గల బాలల సదనంను సందర్శించి పరిశీలించారు. ఆయన చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి ఎదుర్కొంటున్న సమస్యలను, ఇబ్బందులను, సౌకర్యాల లభ్యతతో పాటు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఏదైన సమస్య తలెత్తితో తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అంకం సర్వేశ్వరరావు, బార్ అసోసియేషన్ న్యాయవాదులు రవికుమార్, విజయరావు, పద్మావతి, పోశం భాస్కర్, రమేష్ పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడితే కేసులు నమోదు

**-మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 04ః



మణుగూరులో పార్టీ ఆఫీస్ విషయంలో గత రెండు రోజులుగా రెండు పార్టీల నడుమ జరిగిన గొడవ విషయంలో కొంతమంది వ్యక్తులు, పార్టీల నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియాలో వివిధ రకాలుగా రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడుతూ శాంత్రి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా సరే ఈ పార్టీ ఆఫీస్ గొడవ విషయమై సోషల్ మీడియాలో వీడియోలు రూపంలోగాని పోస్టుల రూపంలోగాని రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టిన వారిపై చట్ట పరమైన కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# అండర్ 17 క్రీడా ప్రాంగణన్ని పరిశీలించిన డిపిఓ అనూష

పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 04:



మండల పరిధిలోని ఏడువుల బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాలలో జరగనున్న రాష్ట్రస్థాయి అండర్ 17 కబడ్డీ పోటీల క్రీడా ప్రాంగణాన్ని జిల్లా పంచాయతీ అధికారి అనూష స్వయంగా పరిశీలించారు. మండలంలో మంగళవారం పర్యటించిన డిపిఓ ఈ బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాలలో నవంబర్ 8 9 10 నా జరిగే రాష్ట్ర స్థాయి అండర్ 17 కబడ్డీ క్రీడల నిర్వహించే క్రీడా ప్రాంగణాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి 500 మంది క్రీడాకారులు, 150 మంది కోచులు సహకరిడాకారులతో పాటు క్రీడలు వీక్షి ంచేందుకు 5000 మంది వీక్షకులు వస్తారని తెలిపారు. వీరందరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా సరైన ఏర్పాట్లను గడువు కంటే ముందే పూర్తి చేయాలని సూచించారు. క్రీడలలో పాల్గొనే విద్యార్థినిలకు సెయింట్ మేరీస్ పాఠశాలలో వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని బాలురకు జిల్లా పరిషత్ పాఠశాలలో వసతులు ఏర్పాట్లు చేయాలని క్రీడల ఆర్గనైజింగ్ పీడీ వీరన్న కు సూచించారు. మొదటిసారి ఈ ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అండర్17 క్రీడా పోటీల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మంచినీరు, మెడిసిన్ కిట్స్, పారిశుద్యం, విద్యుత్ సౌకర్యం వసతి ఏర్పాట్లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. క్రీడ నిర్వహణలను విజయవంతం చేసి ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకొచ్చేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిఎల్పిఓ సుధీర్, తాసిల్దార్ గోపాలకృష్ణ, ఎంఈఓ నాగయ్య, ఏఈ విద్యుత్ వేణుగోపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కంది తిరుపతిరెడ్డి, పీడీలు వీరన్న, పంచాయతీ కార్యదర్శులు, కంది చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు విజయభాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**- భద్రత ఏర్పాట్లు పరిశీలించిన డిఎస్పి**



నవంబర్ 8,9,10 న ఎడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించనున్న అండర్ 17 కబడ్డీ పోటీల నిర్వహణలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలలో భాగంగా మణుగూరు డిఎస్పి వంగా రవీందర్ రెడ్డి మంగళవారం స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక పోలీస్ అధికారులతో కలిసి క్రీడా ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా చర్యలలో భాగంగా వీక్షకులకు, క్రీడాకారులకు అతిథులకు ఏలాంటి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పార్కింగ్ ప్రదేశంనీ ముందస్తు ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులు ఆదేశించారు. క్రీడాకారుల వసతి కేంద్రాల వద్ద ఎటువంటి అసాంఘిక చర్యలు చేపట్టకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంటి పరీక్షలు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 04ః

లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు విజన్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని సంతోష్‌నగర్ గ్రామంలోని బాలవెలుగు పాఠశాలలో విజన్ ఫర్ కిడ్స్ కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ముత్తంశెట్టి నాగేశ్వరరావు, బి. సురేష్, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రంధాలయాల అభివృద్ధికి కృషి చేయండి

**- కలెక్టర్ను కలిసిన చైర్మన్ వీరబాబు, కార్యదర్శి కరుణకుమారి**



కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 4 ప్రభాతవార్త:

జిల్లా కేంద్ర గ్రంధాలయాభివృద్ధితో పాటు జిల్లాలో ఉన్న పలు గ్రంధాలయా అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ గ్రంధాలయ చైర్మన్ వీరబాబు మంగళవారం కలెక్టర్ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రంధాలయంలో అనేక మోలిక సదుపాయాల అవసరం ఉందని, అదే విధంగా జిల్లాలో ఉన్న పలు గ్రంధాలయాల అభివృద్ధికి స్థల సేకరణ అవసరం ఉందని అన్నారు. గ్రంధాలయాలను అభివృద్ధి పర్చడం ద్వారా అనేక మంది పోటీ పరీక్షలకు సిద్ధ వడే వారికి, పాఠకులకు ఉపయోగ కరంగా ఉంటుందని ఆ వినతి పత్రంలో కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, గ్రంధాలయాల మోలిక సదుపాయాల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కలెక్టర్ను కలిసి వారిలో ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అమరుల ఆశయాలను సాధిద్దాం

## - సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయిని రాజు

ఇల్లందు రూరల్ నవంబర్ 4 ప్రభాతవార్త :

భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరుల ఆశాలు సాధిద్దామని సిపిఐ ఎంఎల్ మాస్ లేని రాష్ట్ర నాయకులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మాణిక్యారం గ్రామంలో అమరవీరుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి భుక్తి పీడిత తాడిత ప్రజల విముక్తి కోసం అమరులు పోరాటం చేసి ప్రాణత్యాగం చేశారన్నారు. అమరవీరుల ఆశయ సాధనలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుర్ర వెంకన్న , సావిత్రి , రామ్మూర్తి , కిరణ్, కోటన్న,దేవా ,లస్కర్ ,కొటేష్, గాంధీ, యాదగిరి, వెంకన్న ,కల్తి వెంకన్న ,పాషా, సమ్మన్న ,జగ్గులు, రాములు ,రమేష్ ,బాలాజీ ,కృష్ణ, బద్రి ,పాపన్న,తదితరులు పాల్గొన్నారు.



# మృతుడుకి నివాళులు అర్పించిన టియుసిఐ నాయకులు

ఇల్లందు , నవంబర్ 4 ప్రభాతవార్త :



గుండెపోటుతో మృతి చెందిన లారీ ఓనర్ కు టి యు సి ఐ నాయకులు షేక్ యాకుబ్ షా వలి నివాళులు అర్పించారు. మంగళవారం పట్టణంలోని 14 నెంబర్ బస్తి లో నివాసం ఉంటున్న లారీ ఓనర్ బండి వెంకన్న గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టి యు సి ఐ నాయకులు ముత్తిడి భౌతిక కాయాన్ని సందర్శించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడు బండి వెంకన్న మొక్కవోన్న లోడుతో ఆంధ్ర రాష్ట్రంలోని నల్లజర్ల ప్రాంతానికి వెళ్లారని అక్కడ దిగుమతి కాకపోవడంతో మనోవేదనకు గురై గుండెపోటుతో మృతి చెందడం జరిగిందన్నారు. ఇల్లందులో బొగ్గు లేకపోవడంతో లారీ ఓనర్లు, డ్రైవర్లు, గుమస్తాలు, కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. సింగరేణి అధికారులు, జిల్లా మంత్రులు ఇల్లందుల్లో బొగ్గు బావులను ఏర్పాటు చేసి ప్రాంతంలోని యువతతో పాటుగా లారీ ఓనర్లు, డ్రైవర్లు, గుమస్తాలు, కార్మికులు, వ్యాపారస్తులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనోపాధిని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకుడు మల్లెల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమర వీరుల ఆశయ సాధనకై పోరాడుదాం: న్యూడెమోక్రసీ

## - లింగన్న స్థూపం దగ్గర జెండా ఆవిష్కరణ

గుండాల, నవంబర్ 4 ప్రభాతవార్త :

ఈ సమాజంలో జరుగుతున్న దోపిడీని వ్యతిరేకిస్తూ పోరాడి అమరులైన వీరుల ఆశయాల సాధనలో పోరాడాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కోరం సీతారాములు,ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ గుండాల మాజీ ఎంపీపీ ముక్తి స్నత్య లు పిలుపునిచ్చారు.నవంబర్ 1 నుండి 9 వరకు న్యూ డెమోక్రసీ ఇచ్చిన రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గుండాల మండలం రోళ్లగడ్డ ప్రతిఘటన పోరాట యోధుడు కామ్రేడ్ లింగన్న స్థూపం వద్ద సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి ఆర్ఎం నరేష్ జండా ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సంతాప సభకు మండల నాయకులు గడ్డం లాలయ్య అధ్యక్ష వహించగా గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం జిల్లా నాయకులు కోరం సీతారాములు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం ఎంతోమంది అమరవీరులు తమ అమూల్యమైన ప్రాణాలని ఈ విప్లవద్యమంలో పేద ప్రజల కోసం అర్పించారని వారన్నారు. కేంద్ర ప్రభుత్వం నేడు అడవుల్లో ఉన్న ఖనిజ సంపదను దోచుకోవడం కోసం అడవికి మూలవాసులైన ఆదివాసులని బయటికి గెంటి వేయడం కోసం నూతన అటవి సంరక్షణ నియమాలు తీసుకొస్తుందని ఆరోపించారు. ఆ క్రమంలోనే అడవులలో ఆదివాసులని నక్సలైట్లుగా ముద్ర వేసి ఎన్కౌంటర్లు చేస్తున్నారని వారన్నారు. 79 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఇంకా 90 కోట్ల మంది రేషన్ బియ్యం తింటున్నారంటే ఈ దేశ అభివృద్ధి ఎంత చెందిందో అర్థం చేసుకోవాలని వారు అన్నారు. మన ఓటుతో గెలిచిన పాలకులు కార్పొరేట్ శక్తులకు జేబు సంస్థగా మారి మన రాజ్యాంగాన్ని చట్టాలను రద్దుచేసి కార్పొరేట్ శక్తులకు అనుసంధానమైన కొత్త చట్టాలను చేస్తున్నారని వారు అన్నారు. ఇవన్నీ ప్రశ్నించినందుకే అనేకమందిని ఉపా కేసులు టాడా కేసులు రాజ ద్రోహం అర్బన్ నక్సలైట్లని నిర్బంధిస్తుందని వారు అన్నారు. ఈ దేశంలో పేదరికం ఉన్నంతకాలం దోపిడీ చేసే వ్యవస్థ ఉన్నంతకాలం పోరాటాలు ఉంటాయని ఆ పోరాటాల వెలుగులో అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలని పోరాడుతామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మండల నాయకులు యాసారపు వెంకన్న, పెంటన్న, మంగన్న, లక్ష్మీ నారాయణ, పొట్టన్న, భూక్యా వెంకన్న, ఎల్లన్న, నాగేశ్వరరావు, నరసన్న, తాటి రమేష్, కల్తి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉంది

## - రైతుకు నష్టం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

## - ఎమ్మెల్యే కోరం కనకయ్య





ఇల్లందు, నవంబర్ 4 ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని , రైతులకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తే ఉపేక్షి ంచేది లేదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం ఇల్లందు వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడుతుందన్నారు. తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతుల ను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు లబ్ధి చేకూర్చాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం క్వింటాకు రూ.2400 మద్దతు ధర నిర్ణయించిందన్నారు. ఇల్లందు పరిసర ప్రాంతాల్లో కొంతమంది వ్యాపారులు , దళారులు రైతుల శ్రమ దోపిడీ చేస్తున్నారని, సొంతంగా ధర నిర్ణయించి కొనుగోలు చేస్తున్నట్లుగా సమాచారం వచ్చిందన్నారు. దళారుల ఉచ్చులో పడకుండా రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. రైతులను మభ్యపెట్టి మోసం చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. రైతులు కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఇల్లందు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రైతులందరూ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డీఎస్పి చంద్రభాను, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మార్క్ ఫెడ్ డి ఎం సునీత, ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్, సొసైటీ చైర్మన్ మెట్ల కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ మండల్ రాము, ఏడిఏ లాల్ చంద్, ఏవో సతీష్ , సెక్రటరీ సుచిత్ర, మానిటరింగ్ ఆఫీసర్ రాజేష్, నాయకులు పులి సైదులు, పూణెం సురేందర్, భార్గవ్ ,బిక్షం, కృష్ణ ,కిరణ్ ,కృష్ణ ప్రసాద్ ,నరసయ్య ,శ్రీను ,రమేష్, మల్లమ్మ ,రాము, వెంకటేశ్వర్లు , పద్మ ,లలిత, స్రవంతి, రాజు, వెంకటేశ్వర్లు, వెంకటమ్మ ,మధు, సాంబమూర్తి ,సూర్యం, శ్రీనివాస్, సదానందం, బక్కయ్య ,సంపత్ తదితరులు పాల్గొన్నారు.




ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ప్రజా నాయకులు గుగులోత్ ధర్మ రెండవ వర్ధంతి సభను జయప్రదం చేయండి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్

టేకులపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త :



నవంబర్ 5వ తేదీన మంగపేట లో జరిగే సిపిఎం సీనియర్ నాయకులు గుగులోత్ ధర్మ రెండవ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం కోయగూడెం లో జరిగిన ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గుగులోత్ ధర్మ కు టేకులపల్లి మండల ప్రజలకు అవినాభావ సంబంధం ఉందని అన్నారు, మండలంలో కోయగూడెం ఓసి నిర్వాసితులు,పోడు భూముల సమస్యల పరిష్కారానికి అనేక పోరాటాల నిర్వహించారన్నారు,గుగులోత్ ధర్మ రెండవ వర్ధంతి సందర్భంగా మంగపేటతండ వద్ద విగ్రహావిష్కరణ,స్థూపావిష్కరణ సభ ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం,రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొంటారని తెలిపారు.ఈ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు,ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నర్సింహారావు, మండల కమిటీ సభ్యులు కదుదుల వీరన్న, పూనెం స్వామి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# చలో కలెక్టరేట్ విజయవంతం చేయండి: ఏఐకెఎంఎస్

టేకులపల్లి, నవంబర్ 4, ప్రభాతవార్త:

రైతాంగ సమస్యలను పరిష్కరించాలని అకాల వర్షం తో తడిసి ముద్దయిన పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని పంట నష్టపోయిన రైతాంగానికి 50000/ ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఈ నెల 10వ తారీఖున కలెక్టర్ కార్యాలయమును జరుగు ధర్నాకు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మంగళవారం రాజారామ్ తండా మూరుట్ల తదితర గ్రామాలలో ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం బేతంపూడి గ్రామంలో జరిగిన కలెక్టరేట్ ధర్నా జయప్రదం కై జరిగిన సన్నాహక సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్,ఏ ఐ కె యం ఎస్ జిల్లా నాయకులు ఎట్టి నరసింహారావు, భుక్య హర్జా, మాట్లాడుతూ చలో కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు మండలంలోని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.వర్షాలతో రైతాంగం దిక్కు తోచని స్థితిలో ఉన్నారని పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకొని భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ మండల కార్యదర్శి గుగులోతు రామచంద్, భూక్య నర్సింగ్, భూక్య కిర్య, మేకల వినోదు, పూణెం సమ్మయ్య,పూసం రుక్మమ్మ,ధరావత్ వెంకన్న, ఆంబోతు బాలు, బానోతు వెంకట్రాం,పివైల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, కోడెం రవి. బీక్య తదితరులు పాల్గొన్నారు.



## పడకేసిన పారిశుద్ధం , తాగునీళ్లు కటకట మారప్పగూడెం మహిళల ఆందోళన

దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 4 ప్రభాతవార్త

:మండల పరిధిలోని మారప్పగూడెం గ్రామంలో గత వారం రోజులుగా పారిశుధ్యం పడకేసింది. మంచినీటి సమస్య గ్రామాన్నివేదిస్తుంది. దీనితో సమస్యలపై ఆగ్రహించిన గ్రామ మహిళలు పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. గత వారం రోజుల నుంచి తాగడానికి నీళ్లు లేక,



పారిశుద్ధం, వీధి దీపాలు వెలగక ఇబ్బందులు పడుతున్నామని అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు



ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో చెత్త, చెదారం పేరుకుపోయి కంపు కొడుతుందని, దోమలు పెరిగి అనారోగ్య బారిన పడుతున్నామని తెలిపారు. వాటర్ ట్యాంక్ ద్వారా అందించే నీళ్లను కూడా ఆపేశారని నీటి సమస్యతో రోడ్డెక్కి పరిస్థితి ఏర్పడిందన్నారు. నీటి సమస్యతో బోరుబావి దగ్గర బార్లు తీరే పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే పంచాయతీ అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకొని మారప్పగూడెం పంచాయతీ కార్యదర్శి సంఘటన స్థలానికి చేరుకొని మహిళలను సముదాయించే ప్రయత్నం చేశారు. గ్రామస్తులు వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్పందించి గ్రామ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. పారిశుద్ధం ,మంచినీటి వీధిలైట్ల,సమస్యలను పై అధికారుల దృష్టికి



తీసుకెళ్తానని కార్యదర్శి వివరణ ఇచ్చారు. ఈ సంఘటన పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## రంగాపురంలో అమరవీరుల సంస్మరణ సభ

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కోయ రంగాపురం గ్రామంలో మంగళవారం అమరవీరుల సంస్మరణ సభకొంగాల వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సభను ఉద్దేశించి సిపిఐఎంఎల్మాస్ లైన్ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినేపల్లి ప్రభాకర్మాట్లాడుతూ 8 దశాబ్దాల పార్లమెంటరీ పాలనలో స్వదేశీ పాలకులు దేశంలో కులం,మతం, పేదరికం, నిరుద్యోగాన్ని రూపుమాపి, ప్రజలకు మౌలిక వసతులుకల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలోనరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు స్వదేశీ, విదేశీకార్పొరేట్ పెట్టుబడిదారి వర్గాలకు మోకరిల్లి దేశ సంపదను అప్పనంగాకట్టబెడుతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. ఇటీవల రాష్ట్రంలో కురిసినమొంథా తుఫాన్ వలన నష్టపోయిన ప్రజలను రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆదుకోవాలని ఇండ్లు కూలిపోయిన పేదలకు పక్కా ఇండ్లునిర్మించాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.30 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రజలంతా విప్లవోద్యమ వీరులస్ఫూర్తితో దోపిడీ, పీడన, కుల,మత, ఆర్థిక అసమానతలు లేని




నూతన ప్రజాతంత్రవిప్లవం కోసం జరిగే వర్గ పోరాటాల్లో క్రియాశీలక భాగస్వాములు కావాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కంగాల కల్లయ్య,వాసం బుచ్చిరాజు, కంగాలశంకర్, సోడెం ముత్యాలు, కారం ఎర్రయ్య, ధర్మల రాముడు, కోర్సా సురేష్, కారం సీతారాములు, జల్లి నారాయణ, కుంజా వెంకటేష్, మడివి లక్ష్మి, కోర్సా ముత్తమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## టిడిపి నూతన కార్యాలయం ప్రారంభం




దమ్మపేట నవంబర్ 4 ప్రభాతవార్త

మండల కేంద్రం దమ్మపేటలో నూతనంగా నిర్మించిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ వేడుకలో జిల్లా తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర తెలుగు రైతు అధ్యక్షులు కాసా కిష్టమోహన్, అశ్వారావుపేట టీడీపీ నియోజకవర్గం ఇంచార్జ్ కట్టం స్వామి దొర, ముఖ్య అతిథులుగా పాల్గొని టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కట్టా ఎర్రప్ప , దమ్మపేట ములకలపల్లి మండల అధ్యక్షులు ఎండి వలీపాషా, చెన్నయ్య, వెంకటేశ్వరరావు, తెలుగు రైతు మండల అధ్యక్షులు గడ్డిపాటి సత్యనారాయణ, నాయుడు వీరస్వామి, నాయుడు సుబ్బారావు, నాయుడు బాబూరావు, భోగి సత్యం, చక్రపు ప్రసాదు, పారు పల్లి భద్రం, ఎస్ కె మౌలాలి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో కార్మికుల సంక్షేమం




దమ్మపేట, నవంబర్ 4 ప్రభాతవార్త:

కార్మికుల కనీసవేతనాలు నిర్దిష్ట గడువులో సవరించకపోవడంతో కార్మికులసంక్షేమం ప్రమాదంలో పడుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టలఅర్జున్ అన్నారు. మంగళవారం మందలపల్లి సిఐటియు కార్యాలయంలో సోయం సూరమ్మఅధ్యక్షతన జరిగిన మహాసభలో అర్జున్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికచట్టాలను కార్మికులకు ఉపయోగపడే హక్కులను హరించి వేస్తుందన్నారు. స్కీమ్‌వర్కర్లుగా పనిచేసే ఆశ, అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం కార్మికులకు కేంద్రబడ్జెట్ లో నిధులు సక్రమంగా కేటాయించ లేదని వీరికి రావాల్సిన వేతనాలుసకాలంలో రాకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోవడం లేదనిపైగా కొన్ని రంగాలలో కార్మికులు తీసుకుంటున్న వేతనాలను తగ్గిస్తుందనిఅన్నారు. ఉద్యోగ భద్రత కోసం కనీస వేతనాల కోసం చట్టబద్ధ సౌకర్యాలపైకార్మికులు ఐక్యంగా ఉద్యమించినప్పుడే తమ హక్కులను నిలబెట్టుకుంటారనిఅన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోగా మండల కార్యదర్శిగా మురారి రఘునుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు సోయం సూరమ్మ, ఈశ్వరమ్మ, బత్తులక్ష్మీను, సునీత లను మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలోరైతు సంఘం మండల నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు బయట నాగేశ్వరరావురామకృష్ణ, భద్రమ్మ, కుమారి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు ఎస్‌బిఐ బ్యాంక్ సేవలకు అంతరాయం



అశ్వారావుపేట రూరల్, నవంబర్ 4 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేట పట్టణంలో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులనేపథ్యంలో స్థానిక ఎస్‌బిఐ బ్యాంక్ సేవలకు అంతరాయం ఏర్పడిరది. రోడ్డువిస్తరణలో భాగంగా బ్యాంక్ ముందుభాగంలో డ్రైనేజీ నిర్మాణం కోసం దాదాపు10అడుగుల లోతు గొయ్యి తీసి పనులు చేస్తున్న క్రమంలో బ్యాంక్‌లోపలికివెళ్ళేందుకు ప్రమాదకరంగా మారింది. దీంతో బ్యాంక్ కార్యకలాపాలకు అంతరాయంఏర్పడిరది. పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వినియోగదారులు అత్యవసరమైతేమాత్రమే బ్రాంచ్‌ను సందర్శించాలని కోరుతూ బ్యాంక్ మేనేజర్ నోటీస్‌నుఏర్పాటు చేశారు. మరమ్మత్తులు పూర్తయ్యే వరకూ పరిమిత స్థాయిలో బ్యాంక్ కార్యకలాపాలను నిర్వహించనున్నట్లు బ్యాంక్ మేనేజ్‌మెంట్ తెలిపింది.

## మున్నూరు కాపు సంఘ కార్తీక సమారాధన పోస్టర్ ఆవిష్కరణ



అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 4 ప్రభాతవార్త:

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 9 ఆదివారం నిర్వహించతలపెట్టినకార్తీక మాస వన సమారాధన పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. కార్తీక వన సమారాధనను జయప్రదం చేయాలనికోరుతూ మండలంలోని ఊట్లపల్లి, నారాయణపురం, నల్లబాడు, వేదాంతపురం, అశ్వారావుపేట పట్టణంలోని చిన్నంశెట్టి బజార్, శివయ్య గారి బజార్ లలోపర్యటించి పోస్టర్‌లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘంఅధ్యక్షులు కురిశెట్టి నాగబాబు, ఉపాధ్యాయుల సూర్యప్రకాష్‌రావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, పసుపులేటి రామస్వామి, తిరుమల శెట్టి అప్పారావు, బండి సురేష్, పసుపులేటి ఫణీంద్ర, కట్టా శ్రీనివాసరావు, చిక్కం గోపాలకృష్ణ, కొల్లు రమేష్, దాసరి రాంబాబు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకి దూరంగా ఉండాలి

కూసుమంచి, నవంబర్ 4 ( ప్రభాతవార్త) :

యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సమాజంలో ఆదర్శవంతమైన జీవితాన్ని కొనసాగిస్తూఉన్నతంగా జీవించాలని తహశీల్దార్ రవి కుమార్ అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలో మంగళవారం హెల్పింగ్ హ్యాండ్స్ ,రీచ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నివారణ పై జాతీయ జెండాలు చేతబూని విద్యార్థులతో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు మత్తు పదార్థాలకు,జల్సాలకు అలవాటు పడి ఉజ్వల భవిష్యత్ ను నిర్వీర్యం



చేసుకోవద్దని సూచించారు. నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని, లక్ష్య సాధనకై శ్రమించాలని తెలిపారు. ఎంపీడీవో జశ్వంత్ కుమార్ మాట్లాడుతూ యువకులు తెలిసీ తెలియని వయసులో దురలవాట్ల బారిన పడి విలువైన జీవితాలను కోల్పోవద్దని తెలిపారు. ప్రధానంగా మత్తుని కలిగించే గంజాయి, సిగరేట్, నార్కోటిక్ డ్రగ్స్ కి దూరంగా ఉండాలని కోరారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల కదలికలను నిశితంగా గమనించాలి సూచించారు. ఎస్సై నాగరాజు మాట్లాడుతూ యువత మత్తును కలిగించే పదార్థాల జోలికి పోవద్దని అన్నారు. మత్తు పదార్థాలను వినియోగించిన, రవాణా చేసిన పోలీస్ కేసు నమోదు కావడంతో పాటుగా చట్ట రీత్యా చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు. ప్రధానంగా వివాదాలకు దూరంగా ఉండాలని, చిన్న గొడవలే పెద్దగా మారుతాయని తెలిపారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సాయికుమార్, అధ్యాపకులు ఉదయ్, రాజేష్, రవీందర్, నరేందర్, వంశీ, నాగరాజు, వినోద్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు శ్రమకు..సాంకేతిక సాయం!

**సబ్సిడీ ద్వారా రైతులకు యంత్రాల పంపిణీ**

**.రైతుల శ్రమను తగ్గించి..దిగుబడి పెంచడానికి ప్రభుత్వం కృషి.**

*ఏన్కూరు, నవంబర్ 04, ప్రభాత వార్త:*

రోజురోజుకి మారుతున్న వాతావరణ పరిస్థితు లు..వ్యవసాయ కూలీల కొరత..ఖర్చుల పెరుగుదల నేపథ్యంలో ఆధునిక సాంకేతిక పరికరాలు..రైతులకు మిత్రులుగా మారాయి.వ్యవసాయ పనిముట్లు రైతుల శ్రమ ను తగ్గించి సమయాన్ని ఆదా చేస్తూ ఉత్పత్తిని పెంచుతున్నాయి.పరికరాల ప్రాముఖ్యత..వెనకటి రోజుల్లో..ఎద్దులు..చేతి పనిపై ఆధారపడి సాగిన వ్యవసాయం..ఇప్పుడు యంత్రాల ఆధారంగా వేగవంతం అవుతుంది.బ్యాటరీ ప్రేయర్లు..పవర్ స్ప్రేయర్లు..రో టవేటర్లు..కల్టివేటర్లు..షీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్లులు.. బ్రష్ కట్టర్లు..గడ్డికట్టు యంత్రాలు వంటి పరికరాలు రైతుల పొలాలలో రోజువారి పనులు సులభతరం చేస్తున్నాయి. ఈ పరికరాల వల్ల ఒకే రోజు ఎక్కువ ఎకరాలలో పని పూర్తి చేయవచ్చు.మందులు పిచికారి సమానంగా చేస్తున్నారు.నేల పొలును సమర్థవంతంగా పూర్తవుతుంది.వి త్తనాలు సమానంగా చల్లడంలో పంట పెరుగుదల సమానంగా ఉంటుంది. రైతుల శ్రమను తగ్గించడానికి సాంకేతికత అనేక మార్గాలలో సహాయపడుతుంది

**.సబ్సిడీతో రైతులకు ఊరట..**

రైతుల శ్రేయస్సు కోసం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందించబడుతు న్నాయి.చిన్న..సన్న కారు రైతులు.. ఎస్ టి..ఎస్ సి..మహిళ రైతులకు 50 శాతం స బ్సిడీ..ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీపై పరిసరాలను అందించడానికి కృషి చే స్తుంది. సాగుకు అవసరమైన సమాచారాన్ని డిజిటల్ ప్లాట్ ఫామ్ ల ద్వారా అందిస్తుంది. రోటవేటర్ ఉపయోగించడం..వల్ల నేల పొలుసు చేయడానికి పట్టే సమయం సగానికి తగ్గుతుంది.పవర్ స్ప్రేయర్లతో మందు పిచికారి సమానంగా జరగడం వల్ల పంటలకు నష్టం తక్కువగా ఉంటుంది. ఈ విధంగా పరికరాలు రైతు శ్రమను తగ్గించి..దిగుబడిని పెంచుతు న్నాయి. ఫలి తంగా రైతు ఆదాయం కూడా పెరుగుతుంది



ప్రభుత్వం ప్రత్యేకంగా మహిళా రైతుల కూ డా యంత్రాలను నడిపి..పంట పనులలో చురుగ్గా పాల్గొంటున్నారు. .డ్రోన్ల ద్వారా పంట పర్యవేక్షణ..సెన్సార్లతో నీటి మోతాదు నియంత్రణ..యంత్రాల ద్వారా కోత ఇవన్నీ వాస్తవం అ వుతున్నాయి. సబ్సిడీ పరికరాలు రైతులకు ఆర్థిక భారం లేకుండా.. ఆధునిక సాంకేతి కత అందిస్తున్నాయి.సాంకేతికతను అంగీకరించిన రైతే..విజయవంతమైన రైతు.. అనే వాక్యం నేటి కాలానికి సరిగ్గా సరిపోతుంది.

**రైతులు సద్వినియం చేసుకోవాలి.**

**.నరసింహారావు.మండల వ్యవసాయ శాఖ అధికారి.**

రైతులు ఆధునిక పరికరాలను వినియోగించడం వల్ల..వారికి శ్రమ తగ్గుతుంది.పంట దిగుబడి పెరుగుతుంది.సబ్సిడీ పథకం ద్వారా..ప్రతి రైతు లబ్ది పొందాలి.

# సామినేనిని హత్య చేసిన గుండాలను అరెస్ట్ చేయాలి

*ఏన్కూరు,నవంబర్ 04, ప్రభాత వార్త*

:సామినేని రామారావుని అత్యంత కిరాతకంగా హత్య చేసిన దుండగులను అరెస్టు చేయాలని సీపీయం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏన్కూరు ప్రధాన సెంటర్లో ధర్నా నిర్వహించారు. పా తర్లపాడు మాజీ సర్పంచ్ సామినేని రామారావుని హత్య చేసి వారం రోజు లు గడుస్తున్నా ఇప్పటి వరకు పోలీసులు దుండగులను పట్టుకోకపోవడం పోలీస్ వ్యవస్థకు సిగ్గుచేటు అన్నారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సొం త నియోజకవర్గం మధిరలో



ఇప్పటికి వరకు ముగ్గురు సీపీయం నాయకులను హ త్య చేశారని..దీనికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క నైతిక బాధ్యత వహించాల ని డిమాండ్ చేశారు. మధిర నియోజకవర్గంలోఈ హత్య రాజకీయాలు మానక పో తే వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తమ్మినేని వెంకటయ్య,రేపల్లెవాడ మాజీ ఎంపీటీసీ భూక్యా లక్ష్మణ్,ఏర్పుల రాములు,సొసైటీ వైస్ చైర్మన్ రేగళ్ల తిరుమలరా వు,స్వర్ణ కృష్ణారావు,గుడ్ల వెంకటేశ్వరరావు,నేలపట్ల వెంకటేశ్వరరావు,బుచ్చల వెం కటేశ్వర్లు,ఇల్లూరి రామచంద్రరావు,బత్తుల నాగయ్య,నామా కృష్ణారావు, రేపాకుల నరసింహారావు,కర్లకంటి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# హత్యా రాజకీయాలను నిరసించండి

*కారేపల్లి నవంబర్ 4ప్రభాతవా*

స్తిపిఎం ఉమ్మడి రాష్ట్ర మాజీ కమిటీ సభ్యులు, రైతు సంఘం నాయకులు సామినేని రామారావుని పాతర్లపాడులో కాంగ్రెస్ రౌడీ మూకలు హత్య చేశారని నిరసిస్తూ హత్య రాజకీయాలకు నిరసించాలని సిపిఎం మండల కార్యదర్శి కే నరేంద్ర పిలుపునిచ్చారు. సిపిఎం ప్రదర్శన, నిరసన తెలిపారు పాతర్లపాడు లో మృదుస్వభావి55 సంవత్సరాల సుదీర్ఘ జీవితాన్ని అంకితం చేసిన 75 సంవత్సరాల వృద్ధుడని చూడకుండా అతికిరాతకంగా కత్తులతో పొడిచి నరికి చంపటం క అమానవీయతకు నిదర్శనమని పేర్కొన్నారు. హత్య జరిగి ఐదు రోజులు కావస్తున్న ఇంతవరకు నిందితులను పట్టుకోకపోవడం ప్రతిపక్షాలపై కక్ష సాధింపుకు నిదర్శనమని విమర్శించారు. . ఇప్పటికైనా ప్రభుత్వం పోలీసులు నిందితులను శిక్షి ంచకపోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిపిఎం నిరసనకు బీఆర్ఎస్ సంఘీభావం తెలిపింది బిఆర్ఎస్ జిల్లా నాయకులు ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి వాంకుడోత్ జగన్ కారేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ మంగీలాల్ మాట్లాడుతూ సామినేని రామారావు హత్య దుర్మార్గమని రాష్ట్రములో శాంతిభద్రతల మృగ్యానికి నిదర్శనమని దోషులను వెంటనే పట్టుకొని



శిక్షి ంచాలని కోరారు. ఈకార్యక్రమంలో వజ్రా రామారావు ,బానోత్ బన్సీ లాల్, కొండబోయిన ఉమావతి, తలారి దేవప్రకాష్, కరపడి సీతారాములు, తుమ్మోజు రామ్మూర్తి,ముక్క సీతారాములు, కరపటి రాంబాయమ్మ, సురబాక ధనమ్మ, రేగళ్ల మంగయ్య, పండగ కొండయ్య, జి వెంకన్న, అజ్మీరా శోభన్ బాబు, కల్తీ రామచంద్రయ్య, పాపినేని నాగేశ్వరరావు,తేజావత్ చందర్ తదితర నాయకులు సిపిఎం కార్యకర్తలు పాల్గొన్నారు

# నట్టేట మునిగిన వరి రైతు

*కారేపల్లి నవంబర్ 4 ప్రభాతవార్త*

ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో వరి పంట కోతకు అందిన సమయంలో రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు సింగరేణి మండలంలో వరి రైతులు నట్టేట మునిగారు. మండల వ్యాప్తంగా మంగళవారం గంటన్నరకు పైగా కురిసిన భారీ వర్షం వరి రైతులను ఆందోళనలకు గురిచేసింది. మూడు రోజుల క్రితం తుఫాన్ ప్రభావంతో ఇబ్బం దులు పడ్డ రైతులు మరల భారీ వర్షాలు కురు స్తుండటం తో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఎండిపోయిన పొలాలు పడిపోయిన వరి పైరు తేలియాడుతున్న వరి కంకులు ఒకవైపు తడిసిన వరి ధాన్యం కనబడుతున్నాయి ఈ సీజన్లో వేలాది ఎకరాల్లో సాగు చేసిన వరి ప్రస్తుతం వరి కోతలకు వచ్చాయి. అయితే కూలీలు దొరక్క ఇబ్బందులు పడుతున్న క్రమంలో అకాల వర్షాలు రైతులను కంట కన్నీరు తెప్పిస్తు న్నాయి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండిన పంట తడిసి ముద్దవుతుంటే రైతులు ఆం దోళన చెందుతున్నారు గాదెపాడు సీతారాంపురం మాదారం మాణిక్యారం పేరుపల్లి భాగ్యనగర్ తండా గేట్ కారేపల్లి కమలాపురం విశ్వనాధపల్లి చీమలపాడు బాజ మల్లయ్య గూడెం పాటిమీద గుంపు గ్రామాల్లో వందలాది ఎకరాల్లో వరి పైరు





నీట మునిగింది అనేకమంది రైతులు పొలాల్లో ఉన్న నీళ్లను తొలగించడంతోపాటు వరి కంకులను పొడి ప్రదేశాల్లో ఉంచేందుకు యత్నిస్తున్నారు .ఒకవైపు వర్షంతో పాటు మరోవైపు ఈదురు గాలులు రావడంతో చాపల వరి పొలాలు నేలపై ఒరిగిపోయాయి మండల వ్యవసాయ అధికారులు పంట నష్టాలు పై సర్వే చేసి రైతులను ఆదుకో వాలని రైతులు కోరుతున్నారు.




## స్వచ్ఛభారతతో పారిశుద్ధం..పరిసరాలు పరిశుభ్రత.



*ఏన్కూరు,నవంబర్ 04,ప్రభాతవార్త :*

స్వచ్ఛ భారత తో పారిశుద్ధం..పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని మం డల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భూక్యా రాములు అన్నా రు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల బీజేపీ మండల నాయకు లు..ఆసుపత్రి సిబ్బంది సమన్వయంతో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఉన్నపిచ్చి మొక్కలను..చెత్తా చెదారని శుభ్రం చేశారు. డాక్టర్ రాములు మాట్లాడుతూ. ఇంటి చుట్టూ చెత్త..మురికి చేరితే..అంటు వ్యాధులకు దా రి తీసి..అనారోగ్య సమస్యలు కారణమవుతుందని ఆయన అన్నారు పరిసరాల పరిశుభ్రత లోపిస్తే దోమల వృద్ధి చెంది రకరకాల వ్యాధులు సంక్రమిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పా ర్టీ అధ్యక్షుడు బోల్లి వెం కటేశ్వర్లు,నల్లబోతుల రమేష్,కొవ్వూరి నాగేశ్వరరావు,సూప ర్ వైజరులు,ఎంపిహె చ్ ఎస్,ఆశావర్కర్లు,ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బాబా మందిరంలో పల్లకి సేవ కోటి దీపోత్సవం

*వైరా టౌన్ నవంబర్ 4 (ప్రభాతవార్త)*



వైరాలోని శ్రీ షిరిడి సాయి మందిరం సాయి నగర్ నందు ఈరోజు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఉదయం గ 7:30 నుండి షిరిడి సాయి మందిరం నందు శ్రీ బ్రహ్మ సూత్రాత్మక భవాని శంకర స్వామివారికి అభిషేకములు పూజ కార్యక్రమాలు భక్తుల గోత్రనామా లతో పూజలు నిర్వహిస్తున్నామని మందిర కోశాధికారి లగడపాటి బోస్ తెలిపారు. కార్తీక మాసం నెల రోజులు ఉదయం 7 గంటలకు ప్రతిరోజు బాబా వారికి హారతి అనంతరం శంకర స్వామి వారికి మందిర అర్చకులు ఆశిష్ పాండే ఆధ్వర్యంలో భక్తులచే స్వయంగా అభిషేకం నిర్వహిస్తున్నామని బోస్ తెలిపారు. కార్తీక పౌర్ణమి రోజున సాయంత్రం ఏడు గంటలకు మందిరంలో జ్వాలా తోరణం పల్లకి సేవ జ్యోతిర్లింగార్చన కోటి దీపోత్స వం జరుపబడు నని కావున భక్తులెల్లరు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షములు పొందగలరని ఆయన తెలిపారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలి

*వైరా టౌన్ నవంబర్ 4 (ప్రభాతవార్త)*

పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్స్, స్కాలర్షిప్‌ను వెంటనే విడుదల చేయాలని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు రూ.8 వేల కోట్లకుపైగా ఫీజురీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలు ఉన్నాయి.బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం నిరక్ష ్యం చేస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మరింత పారదర్శకంగా అమలు చేస్తామని చెప్పి..ఇప్పటి వరకు కనీసం వారు ఇచ్చిన టోకెన్ల నిధులు కూడా ఇవ్వలేదన్నారు. గతం లో విద్యాసంస్థల యాజామన్యాలు బంద్ ప్రకటించి సంవత్స రం కాలంగా పోరాడితే రూ.1200 కోట్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం మాట తప్పిందన్నారు. పేద పిల్లల తమ చదువులను నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. భవిష్యత్ నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం లాగానే ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని ఈ విధానాలే అనుసరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని విమర్శించారు, స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్స్ విడుదల చేయకపోవడం కాకుండా ఇవాళ వాటిని విడుదల చేయాలని అడుగుతున్న ప్రైవేటు యాజమాన్యాల పైన విజిలెన్స్ దాడుల పేరుతో బెదిరిస్తున్నారని ఇది చాలా దుర్మార్గమని ఆయన అన్నారు. తక్షణమే ప్రభుత్వం చర్చలు జరిపి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్య పరిష్కరించకపోతే భవిష్యత్తులో విద్యార్థులు తల్లిదండ్రులు కలుపుకొని సిపి(ఐ)ఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

## జెవిఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్‌కు పదోన్నతి...

**- సన్మానించిన ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్...**

సత్తుపల్లి నవంబర్ 4 ప్రభాతవార్త: సింగరేణి జె.వి.ఆర్ ఓసి లో ప్రాజెక్ట్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎన్వీఆర్ ప్రహ్లాదుకు ఆ సంస్థ పదోన్నతి కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. జెవియర్ ప్రాంగణంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద్ అడిషనల్ జనరల్ మేనేజర్ గా ప్రమోషన్ పొందిన సందర్భంగా ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ పాల్గొని అడిషనల్ జనరల్ మేనేజర్ ప్రహ్లాద్ ను అభినందిస్తూ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణి సంస్థ ప్రగతికి వెన్నెముకగా నిలిచే కార్మిక వర్గానికి మెరుగైన ప్రయోజనాలు కల్పిస్తూ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాల సాధనలో స్ఫూర్తి దాయకమైన విజయాలతో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ అభినందించారు. సింగరేణిలోనే



అత్యధికంగా జే.వి.ఆర్ ఓసి నుండి సుమారు 15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు అధికారులు , ఉద్యోగుల సమన్వయంతో జే.వి.ఆర్ ఓసి వార్షిక లక్ష ్యం ఉత్పత్తి సాధనకు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా సత్తుపల్లి సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి పై అధికారులతో సంప్రదించి ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , బాలాజీ ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసి , నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ సి.హెచ్.పి , జే.వి.ఆర్ ఓసి మైనింగ్ స్టాప్ ఇంచార్జ్ ఖాజా మొయినుద్దీన్ , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , రఘువీర్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేందర్రావు , నాయకులు సందీప్ , రషీద్ , రఫీ , మురళి , శివ , మొయినుద్దీన్ , రాంసింగ్ , ఇక్బాల్ , శ్రీకాంత్ , మంగీలాల్ , సాదిక్ , షట్రకు బాబు , రాంబాబు , రవి శంకర్ , గోపి , దాసరి శ్రీనివాస్ , బాలకృష్ణ , చెరుకు రాజు , మోసిన్ ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు

## మానవ హక్కులు మనిషి గౌరవాన్ని కాపాడుతాయి...

**- హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆనందం...**

సత్తుపల్లి నవంబర్ 4 ప్రభాతవార్త: సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అవినాష్ అధ్యక్షతన మంగళవారం ఆశా కార్యకర్తలకు బహుజన అభ్యుదయ సేవా సమితి అనుబంధ సంస్థ అయిన హ్యూమన్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో మానవ హక్కులు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరిఆనందంమాట్లాడుతూ మహిళా చట్టాలు, సైబర్ నేరాలు, ఆన్లైన్మోసాలు,లీగల్ మెట్రాలజీయాక్ట్,వినియోగదారుల హక్కు చట్టాలను గూర్చి వివరించారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లలో వ్యక్తిగత ఫోటోలను షేర్ చేయవద్దని, డీపీ ఫోటోలనిమార్చుకోవాలని కోరారు. ఆన్లైన్ లో మోసపోయామని తెలిసిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేయాలని చెప్పారు. అనంతరం నేషనల్ ప్రెసిడెంట్, లీగల్ అడ్వైజర్ ఇనపనూరి మహేంద్రనాథ్ మాట్లాడుతూ మహిళలను సాయంత్రం



6 గంటల తర్వాత గానీ, ఉదయం 6 గంటల లోపు గానీ పోలీసులు అరెస్ట్ చేయకూడదని, విచారణ నిమిత్తం మహిళలను స్టేషన్ కు పిలువకూడని చట్టం చెబుతుంది. కావున చట్టాలను తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ నేషనల్ జనరల్ సెక్రటరీ, వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్లిముంత వెంకటేశ్వరావు, రాష్ట్ర అధ్యక్షులు గోగుల వెంకటేశ్వరావు, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జి పల్లెపాము డానియల్ బాల్య వివాహాలు,వృద్ధుల సంరక్షణ చట్టం, జీరో యఫ్ ఐ ఆర్ మొదలగు వాటిపై మాట్లాడారు.ఈ సందర్భంగా హాస్పిటల్ వైద్యులు అవినాష్ హ్యూమన్ రైట్స్ సొసైటీ ద్వారా చేస్తున్న సామాజిక కార్యకమాలనుఅభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ యన్ యం లు, హాస్పిటల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## దోషులను వెంటనే అరెస్ట్ చేయాలి

**పెనుబల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త:** కాంగ్రెస్ గుండాల చేతుల్లో హత్య గావించిన కామ్రేడ్ సామినేని రామారావు హత్యపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టాలని, దోషులను వెంటనే అరెస్ట్ చేయాలని సిపిఎం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుల సహకారం ప్రోత్సాహంతోనే రామారావు హత్య జరిగిందని, హత్య వెనుక ఉన్న కుట్ర దారులతో పాటు హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తలగకుండా దోషులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. మంత్రి బట్టి విక్రమార్క సాగిస్తున్నది ప్రజా పాలన అయితే కేసు విచారణకు సహకరించి దోషులను కఠినంగా శిక్షించేలా పోలీసులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. మధిర నియోజకవర్గంలో నాటి మార్సిస్ట్ అధికారంలో ఉన్న రోజులు ప్రజాస్వామ్యం



పరిణవిల్లిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కమ్యూనిస్టులతో పాటు ప్రత్యర్థులను హత్య చేయడమే కాంగ్రెస్ లక్ష్యంగా మారడం దురదృష్టకరమన్నారు. ప్రజా పాలన ముసుగు లో కాంగ్రెస్ ఆటవిక పాలన సాగించడాన్ని కమ్యూనిస్టులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. సిపిఎం నాయకులు, తడికమళ్ల చిరంజీవి, చిట్టి మోదుల కృష్ణయ్య మిద్దె స్వామి, చలమాల నరసింహారావు నల్లమల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రాలు తెరిచారు, కాటాలు మరిచారు

**- తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు భాస్కరరావు**

వేంసూర్, నవంబర్ 4, ప్రభాతవార్త:



వేంసూర్ మండలం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిసినప్పటికీ కాటాలు వేయటం, లేదని తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు భాస్కరరావు ఆరోపించారు. రైతుల ఇబ్బందులను తెలియజేస్తూ వేంసూర్ తహశీల్దార్ మాణిక్ రావుకు మంగళవారం రోజు వినతి పత్రాన్ని అందజేశారు.ఇప్పటికే తేమ శాతం పూర్తిచేసుకున్న ధాన్యం,కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్నాయని,వాటిని కాటాలు వేసి రైతుల ఇబ్బందులను తొలగించాలని పేర్కొన్నారు.తుఫాన్ పై తుఫాన్ వస్తున్న ఈ తరుణంలో,ఎప్పటికప్పుడు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కాటాలు వేసి తరలించాలని విజ్ఞప్తి చేశారు.కొనుగోలు విషయంపై తహశీల్దార్ స్పందించాలని కోరారు.

## ఫిరాయింపు నాయకులకు డిప్యూటి సిఎం భట్టిని విమర్శించే కనీస నైతిక అర్హతలేదు

కల్లూరు, నవంబర్ 04, ప్రభాతవార్త





సి.పి.ఎం. నాయకుడు సామినేని రామారావు హత్యోదంతంపై బి.ఆర్.ఎస్ నాయకులు సండ్ర వెంకట వీరయ్య, లింగాల కమల్ రాజ్ లు కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న పసలేని, పనికి రాని, నిరాధార ఆరోపణలను కల్లూరు మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం బ్రహ్మ రెడ్డి, సౌత్ ఇండియా రాహుల్ గాంధీ యూత్ ఫోర్స్ నాయకుడు చీళ్ళ నాగేశ్వరరావులు ఒక పత్రికా ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. అసలు హత్యారాజకీయాలకు పెట్టిన పేరే సి.పి.ఎం. పార్టీ అని, దానిలో పని చేసిన ఫిరాయింపు నాయకులే సండ్ర, లింగాల కమల్ రాజే లని, వీరికి డిప్యూటి సి. ఎం. భట్టి విక్రమార్కను విమర్శించే కనీస నైతిక అర్హత లేనేలేదని, కేసు విచారణలో వుండగా రాజకీయ విమర్శలతో ప్రక్కదారి పట్టించొద్దని, తగిన ఆధారాలుంటే పోలీస్ శాఖ ముందుంచి, విచారణకు సహకరించితే మంచిదని వారు సలహా ఇచ్చారు.




## ప్రగతిశీల ఉద్యమాలను ఉధృతం చేద్దాం...

**- మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకుందాం..**

**- పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షుడు పృథ్వి...**

**- సత్తుపల్లిలో 23వ మహాసభల సందర్బంగా విద్యార్థుల భారీ ర్యాలీ....**

సత్తుపల్లి నవంబర్ 4 ప్రభాతవార్త:




దేశానికి ప్రమాదకరంగా మారుతున్న కుల, మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకునేందుకు విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ప్రగతిశీల భావజాల వ్యాప్తోద్యమాలను బలోపేతం చేయాలని పిడియస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కే పృథ్వి పిలుపునిచ్చారు. సత్తుపల్లిలో మంగళవారం జరిగిన పి.డి.ఎస్.యు. 23వ జిల్లా మహాసభల సందర్భంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలో వేలాది మంది విద్యార్థులు బాలికల జూనియర్ కాలేజీ నుండి ప్రారంభమైన ర్యాలీ జె.వి.ఆర్. డిగ్రీ కాలేజీ, ఎస్.బి.ఎస్. జూనియర్ కళాశాల మీదుగా రింగ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం జెండా ఆవిష్కరణను జిల్లా అధ్యక్షుడు తిప్పరపు లక్ష ్మణ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ విప్లవ విద్యార్థి ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరుల స్మారకార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, విప్లవ జోహార్లు అర్పించారు. అనంతరం నీలం రామచంద్రయ్య భవనంలో జరిగి జిల్లా మహాసభల కు జిల్లా అధ్యక్షుడు తిప్పరపు లక్ష ్మణ్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం, కులం, మతం, దోపిడీ, పీడన, ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజం కోసం పోరాడిన వీరుల త్యాగాలు వెలకట్టలేనివిఅనివిప్లవకారులు మరణించినప్పటికీ ప్రజా పోరాటాల్లో చిరస్థాయిగా జీవిస్తారుఅన్నారు.భారత పార్లమెంటరీ పాలనకు 78 సంవత్సరాలు గడిచినా ప్రజలకు కనీస మోలిక సదుపాయాలు అందించడంలో విఫలమైందని, దేశంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి చావులుకొనసాగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను కార్పొరేట్ శక్తుల చెరలోకి నెట్టేస్తున్నాఅనిదళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలను విద్యారంగానికి దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచింది కానీ పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయడంలో విఫలమైంది అన్నారు.విద్యార్థి అమరవీరులపోరాటస్ఫూర్తితో నేటి విద్యార్థులు ముందుకు సాగి శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపన కోసం ఉద్యమించాల్సిన అవసరాన్ని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఏ వెంకన్న, పౌరహక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శ శ్రీనివాసరావు, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి బీరెలి లాజర్, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి గంట శ్రీనివాస్, మీడియా షో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, అమర్లపూడి శరత్ లుప్రసంగించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఈ జిల్లా నాయకుడు శశి, ఫాషా, యశ్వంత్, అశోక్,శ్రీను, వెంకటేష్ ,సుశాంత్ ,హరి సాదిక్ ,తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

*నేలకొండపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త:*

కంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు తుమ్మ విష్ణువర్ధన్!! పిలుపు నిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు సిఐటియు 11వ మండల మహాసభ జరిగింది. తొలుత సంఘం జెండాను సిఐటియు జిల్లా అధ్యక్షుడు తుమ్మ విష్ణువర్ధన్ ఎగురవేశారు. అనంతరం, సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో తుమ్మ విష్ణువర్ధన్ మాట్లాడుతూ అనేక ఏళ్ళుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రం లోని బిజేపి ప్రభుత్వం కాల రాసిందని ఆయన విమర్శించారు. పాలక ప్రభుత్వాల కారణంగా కార్మికుల బతుకులు భారంగా మారాయని ఆయన ఆవేదన చెందారు. పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని స్థానంలో 12 గంటల నుండి 14 గంటల వరకు పెంచడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన తర్వాత 49 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి



స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల జీవితాలను చిన్నాభిన్నం చేశారన్నారు. లేబర్ కోడ్ వలన కార్మికులకు పని భద్రత లేకపోవడంతో పాటు నిత్యం వారి సమస్యల మీద పోరాడే కార్మిక సంఘాలకు రిజిస్ట్రేషన్ కూడా లేకుండా చేశారన్నారు. కార్మికుల హక్కులు కాపాడాలంటే కార్మికులంతా ఐక్యం కావాలని ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వంపై కార్మికులు సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కార్మికుల సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మిక సంఘాలకు రిజిస్ట్రేషన్ అవకాశాలు కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులు, మధ్యాహ్నం భోజనం వర్కర్స్ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, గ్రామ దీపికలు, అంగన్వాడీల, ఆశా వర్కర్ ల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మిక వర్గాల సమస్యలు పరిష్కారం కానీ యెడల రానున్న కాలంలో కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం సిఐటియు నేలకొండపల్లి మండల కన్వీనింగ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మండల సిఐటియు కన్వీనర్ గా పగిడికత్తుల నాగేశ్వరరావుతో పాటు సభ్యులుగా చెరుకు శ్రీను, నాగయ్య, జ్యోతి, హసీనా, ఆంజనేయులు, మైసయ్య, వీరయ్య, సుధాకర్, వెంకటలక్ష్మి త్రి, రాణి, కాల్వ కోటేశ్వరరావు, గాదె వెంకటేశ్వర్లు, సుగుణ, రామారావు, రత్నం, స్టాలిన్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, పాలేరు డివిజన్ ఇంచార్జ్ షేక్. బషీరుద్దీన్, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకురాలు కోటేశ్వరి, ఆశ యూనియన్ జిల్లా నాయకురాలు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.!!

# ఇందిరమ్మ ఇళ్ళ ఫిర్యాదుల పై జాయింట్ విచారణ

*.నేలకొండపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త*

శంకరగిరితండా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల పై స్థానికులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మండల పరిషత్, రెవిన్యూ అధికారులు మంగళవారం జాయింట్ విచారణ చేపట్టారు. ఇందిరమ్మ ఇళ్ళను పొందిన లబ్దిదారులు ఇళ్ళల్లో ఉండటం లేదని, కొంత మంది విక్రయిస్తున్నారని స్థానికులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కాగా, మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ లు జాయింట్ గా విచారణ చేపట్టారు. ప్రస్తుతం ఇంట్లో ఉంటున్న వారి



గురించి ఆరా తీశారు. రెండు ఇళ్ళు ఖాళీగా ఉండటంతో వారిని పిలిపించి ఇంట్లో ఉండాల్సి ందేనని లేకుంటే రద్దు చేస్తామని హెచ్చరించారు. అదే విధంగా అర్హత లేని వారికి ఇళ్ళు మంజూరు చేశారని అన్నారు. వారికి స్థలం ఉన్నందున్న రెండింటిలో ఒకటి రద్దు చేసుకోవాలని సూచించారు. ఇళ్ళను విక్రయించే వారి గురించి వివరాలు సేకరించారు. నిబంధనలు ఉల్లంఘించి విక్రయిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. క్షేత్ర స్థాయిలో విచారణ అనంతరం నివేదికను జిల్లా కలెక్టర్ కు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ విచారణ లో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూధన్ రావు, జీపీవో జానకిరాములు, పంచాయతీ కార్యదర్శి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలి

*నేలకొండపల్లి, నవంబర్ 4 ప్రభాతవా*

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు వెల్లడించారు. మంగళవారం కొత్తకొత్తూరు గ్రామంలోని ఎస్ఎఫ్ఎస్ పాఠశాలల నందు నిర్వహించిన నేలకొండపల్లి మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం జరిగిన సభలో ఎంఈఓ బి.చలపతిరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్య తో పాటు, క్రీడలను ప్రోత్సాహిస్తుందని అన్నారు. క్రీడల వలన విద్యార్థుల మధ్య స్నేహాభావం పెంపొందించుకోవచ్చునని చెప్పారు. దేహదారుడ్యంకు క్రీడలు ఎంతో దోహదపడుతాయని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడాకారులు ఎదగాలని ఆయన ఆకాంక్షి ంచారు. ప్రభుత్వం అందించే ప్రోత్సాహం తో క్రీడలలో





ప్రతిభ ను చూపాలని అన్నారు. క్రీడల నిర్వహణ కోసం శ్రమించిన ప్రతీ ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, స్థానిక ఏఎస్సై కోటేశ్వరరావు, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్ మిక్కిలినేని జోసెఫ్, ప్రగతి, మరియప్రసాద్ తదితరులు

# అట్టహాసంగా ప్రారంభమైన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

*నేలకొండపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త:*

కార్తీక పౌర్ణమి సందర్భంగా రాజేశ్వరపురం గ్రామం నందు జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు మంగళవారం రాత్రి అట్టహాసంగా ప్రారంభమైయ్యాయి. ఈ పోటీలను ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఎర్రబోయిన నర్సయ్య, కాంగ్రెస్ నాయకులు అడపాల రామారావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో జరిగే క్రీడల్లో క్రీడాకారులు పాల్గొని జాతీయ స్థాయి వరకు రాణించాలని వారు చెప్పారు. క్రీడల వలన క్రీడాకారులు పరస్పరం స్నేహ సంబంధాలు ఏం పొందుతాయని వారు చెప్పారు. కనుమరుగవుతున్న గ్రామీణ క్రీడలను కాపాడాల్సి న భాద్యత నేటి యువత పై ఎంతో బాధ్యత ఉందని అన్నారు. జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికి వారు కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ చిట్యాల రమేష్, యం. సుధీర్, పగిళ్ల ఆశోక్, రెడ్డబోయిన నవీన్, ఎన్.బాబు తదితరులు పాల్గొన్నారు.






# రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

*నేలకొండపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త:*

ఇటీవల కురిసిన తుఫాన్ వల్ల పంట నష్ట పోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. పంటల నష్టం వివరాలను అధికారులు సమగ్రంగా సేకరించాలని ఆయన కోరారు. ఈ మేరకు మంగళవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి యం.రాధకు మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో బిజేపి ప్రతినిధి బృందం వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూతుఫాన్ కారణంగా నేలకొండపల్లి మండలం లోని అన్ని గ్రామల్లో వరి, ఇతర పంటలు నష్ట పోయిన నేపథ్యంలో మండల వ్యాప్తంగా అధికారులు క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పర్శిలించి, రైతులను ఆదుకోవాలని ఆయన చెప్పారు. అదే విదంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫసల్ భీమా పథకం అమలు చెయ్యాలని, పంటల నష్ట వివరాల నివేదికను ప్రభుత్వానికి వెంటనే పంపాలని ఆయన చెప్పారు. అధికారులు నిరక్ష ్యం వీడి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజేపి మండల ప్రధాన కార్యదర్శి బాజా రామకృష్ణ, ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, మండల నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్షవర్ధన్, పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, గుండెపోంగు క్రాంతి, ఎలిగేటి నరసింహారావు, ఎలిగేటి వెంకటేష్, బానోత్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకండి



*నేలకొండపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త:*

ధాన్యం విక్రయించే విషయంలో రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కూసుమంచి వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్ వెల్లడించారు. మంగళవారం అనాసాగరం, ఆచార్లగూడెం గ్రామాలలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా కూసుమంచి ఏడిఏ సతీష్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు మద్దతు ధరను అందించేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. రైతులు తొందరపడి దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని ఆయన చెప్పారు. నాణ్యత ప్రమాణాలు పాటించి రైతులు మద్దతు ధరను పొందాలని ఆయన చెప్పారు. రైతాంగం కోసం మండలంలో 20 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ రైతాంగం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వ్యవసాయాధికారి యం.రాధ, డీసీఎంఎస్ సిబ్బంది నవీన్, గోపి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు సత్యంకి మాతృవియోగం



*తిరుమలాయపాలెం, 04(ప్రభాత వార్త)*

మండల సీనియర్ జర్నలిస్ట్ చిరసవాడ సత్యం మాతృమూర్తి నాగమ్మ అనారోగ్యంతో వారి స్వగృహంలో కన్నుమూశారు. మంగళవారం జర్నలిస్టులు ఆమె భౌతిక గాయాన్ని సందర్శించి, పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కుమారులు సత్యం, వెంకటేశ్వర్లును పరామర్శించి ఓదార్చారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, అభ్యుదయ భావాలు కలిగిన కలిగిన నాగమ్మ కుమారులను, కుమార్తెను ఆదర్శ పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. గ్రామస్తులు, బంధువుల అశ్రునయనాల నడుమ నాగమ్మ అంతిమయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఉబ్బని సుందర్, గోవింద వెంకట్, పప్పుల సుధాకర్, మేకల నాగరాజు, కూరపాటి విజయ్, గుజ్జ

# చేప పిల్లల విడుదలకు పక్కా కార్యాచరణ అమలు

**ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**నవంబర్ 6 నాటికి మండల, గ్రామ కమిటీలను నియమించాలి**

**చేప పిల్లల పంపిణీపై సమీక్షించిన అదనపు కలెక్టర్**




**ఖమ్మం, నవంబర్ 4 ప్రభాతవార్త**

నీటి వనరుల్లో చేప పిల్లల విడుదలకు పక్కా కార్యాచరణ అమలు చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లో మంగళవారం చేప పిల్లల పంపిణీపై మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఇంచార్జ్ కలెక్టర్, సంబంధిత మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ..చేప పిల్లల పంపిణీకి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రతి మండలంలో ఉన్న నీటి వనరులలో చేప పిల్లల పంపిణీ విడుదల పక్కాగా జరిగేలా చూడాలని అన్నారు. కాలుష్యం అధికంగా ఉన్న నీటి వనరులలో, వరద అధికంగా వస్తూ ఓవర్ ఫ్లో అవుతున్న నీటి వనరులలో చేప పిల్లలను వెంటనే విడుదల చేయవద్దని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 882 చెరువులలో ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. 35 40 ఎం.ఎం., 80100 ఎం.ఎం. సైజ్ చేప పిల్లలు నీటి వనరుల ఆధారంగా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.ఎంపిడిఓ, ఇరిగేషన్ ఏఈ, మండల వ్యవసాయ అధికారి, ఫిషరీస్ కో ఆపరేటివ్, ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, మత్స్యకార సంఘాల సభ్యులతో మండల స్థాయి కమిటీలు, పంచాయతీ కార్యదర్శి, ఏ.ఈ.ఓ, ఫిషరీస్ కో ఆపరేటివ్ సభ్యులతో గ్రామ కమిటీలను గురువారం నాటికి ఏర్పాటు చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో ఉన్న నీటి వనరులలో వేసే చేప పిల్లల పంపిణీ వివరాలు టీమత్స్య యాప్ లో నమోదు చేయాలని అన్నారు. నీటి వనరుల్లో నిర్దిష్ట సంఖ్య, సైజ్ లో చేప పిల్లలు విడుదల చేసేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. 35 40 ఎం.ఎం. చేప పిల్లల ప్యాకెట్స్ మండలానికి వస్తాయని, వాటిని ర్యాండెంగా క్రాస్ చెక్ చేసి నిర్దిష్ట సంఖ్యలో చేప పిల్లలు ఉన్నాయా లేదా ధృవీకరించుకోవాలని అన్నారు. ప్యాకెట్ లో ఆక్సిజన్ సరిగ్గా ఉండేలా చూడాలని అన్నారు. నీటి వనరుల్లో చేపలు విడుదల చేసే సమయంలో కమిటీ సభ్యులు, మత్స్యకారులు అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. మత్స్యకార కో



ఆపరేటివ్ సొసైటీ సభ్యులతో చర్చించి చేప పిల్లలు విడుదల షెడ్యూల్ తయారు చేసుకొని 15 రోజులలో చేప పిల్లల విడుదల పూర్తి అయ్యేలా చూడాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజూ చేప పిల్లల విడుదలకు సంబంధించి నివేదిక రూపొందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యశాఖ అధికారి శివ ప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, వ్యవసాయ శాఖ ఏడిఏలు, నీటి పారుదల శాఖ అధికారులు, ఎంపీడీఓ లు, మత్స్య శాఖ ఫీల్డ్ అసిస్టెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ రోడ్డుపై... రోజూ నరకయాతన..!

**గుండ్లరేవు రైతులు, రైతు కూలీల గోస ..**

**ఆ దారిలో దాదాపు వందల ఎకారాల్లో సాగు..**

**సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు విన్నపం**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 4:**

మండల కేంద్రానికి సుమారు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న గుండ్లరేవు గ్రామం అది.. ఇక్కడ సుమారు 270 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. వీరిలో ఎక్కువమంది గిరిజన కుటుంబాలకు చెందిన వారు. వీరంతా రైతులు, రైతు కూలీలు. భార్యాభర్తలు, కుటుంబ సభ్యులు అందరూ కలిసి రాత్రి పగలనక ఆరుగాలం శ్రమించి పంటలు పండిస్తుంటారు. పంటలు పండినా, పండకపోయినా... లాభం వచ్చినా, నష్టం వచ్చినా... ఎంత కష్టమైనా సరే వారంతా వ్యవసాయం చేయాల్సిందే. సాగు భూమి ఉన్న రైతులు పంటలు సాగు చేస్తుంటే, లేనివాళ్లు ఆ భూముల్లో వ్యవసాయ కూలీలుగా పనిచేస్తుంటారు. కానీ గుండ్లరేవు గ్రామంలోని అందరినీ ఎంతోకాలంగా ఓ పెద్ద





కష్టం వెంటపడుతోంది. ఆ సమస్య ఎన్నటికీ వారిని వీడనంటోంది. అదే గుండ్లరేవు నుంచి ఎలకలొడ్డు వైపు వెళ్లే సుమారు నాలుగు కిలోమీటర్ల రోడ్డు మార్గం. వ్యవసాయ భూములన్నీ ఆ ప్రాంతం వైపే ఉన్నాయి. దాదాపు 300 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఆ ప్రాంతంలో రైతులు పత్తి, మిర్చి వంటి పంటలను సాగు చేస్తుంటారు. ఏడాది మొత్తంగా ఆ మార్గంలో వారు రాకపోకలు చేయాల్సిన పరిస్థితి. రైతులు,



రైతు కూలీలకు ఇంతగా అవసరమున్న రోడ్డు అభివృద్ధికి నోచుకోకపో వడంతో ఆ రోడ్డుపై నడవడానికి సైతం, రోజూ నరకయాతన పడుతున్నారు. పంటలకు వాడేందుకు ఎరువుల బస్తాలను తీసుకువెళ్లడం, పండించిన పంటలను ఇంటికి చేర్చేందుకు సైతం వారికి పెద్ద సమస్యగా మారింది. వర్షాకాలం మొత్తంగా రోడ్డు అధ్వాన్నంగా మారుతుంది. చివరకు ట్రాక్టర్లు కూడా ఆ మార్గంలో వెళ్లలేని పరిస్థితి. మొత్తం మీద కొన్నేళ్లుగా గ్రామంలోని రైతులు, రైతు కూలీలకు గుండ్లరేవు నుంచి పంట పొలాల మీదుగా ఎలకలొడ్డు వరకు ఉన్న రోడ్డు పెద్ద సమస్యగా మారింది. సంబంధిత జిల్లా అధికారులు పరిశీలించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.




## ఫర్నిచర్ రంగంలో నైపుణ్యం సాధించాలి

**దరఖాస్తుకు నేటి వరకు చివరి అవకాశం**

**రేపు కలెక్టరేట్‌లో డ్రాయింగ్ టెస్ట్**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం, నవంబర్ 4 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువత ఫర్నిచర్ తయారీ రంగంలో నైపుణ్యాలను అలవర్చుకుని ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. ఎన్ఎస్టిఐ-ఎఫ్ఎఫ్ఎస్సీ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడు తున్న మూడు నెలల ఫర్నిచర్ అసిస్టెంట్ రెసిడెన్షియల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ లో పాల్గొనదలచిన అభ్యర్థులు బుధవారం లోపు క్రింది గూగుల్ ఫారం ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఫర్నిచర్ డిజైన్‌లో అభ్యర్థుల ప్రతిభను అంచనా వేసేందుకు డ్రాయింగ్ టెస్ట్ గురువారం ఉదయం 10 గంటలకు భద్రాద్రి కొత్తగూడెం కలెక్టరేట్‌లో నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 15వ తేదీ నుంచి శిక్షణ హైదరాబాద్‌లో ప్రారంభమవుతుందని, ఈ శిక్షణ పూర్తిగా రెసిడెన్షియల్ విధానంలో నిర్వహించబడుతుందని, అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలు జిల్లా యంత్రాంగం, సీఎస్ఆర్ సహకారంతో అందజేయబడతాయని ఆయన వివరించారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఫర్నిచర్ తయారీ రంగంలో నైపుణ్యం సాధించి స్వయం ఉపాధి అవకాశాలను విస్తరించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. మరింత సమాచారం కోసం 79958 06182, 77994 70817 నంబర్లకు సంప్రదించాలని చెప్పారు.

## రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలలో భద్రాద్రి జిల్లా విద్యార్థుల పతాకాల పంట

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 4 ప్రభాతవార్త:**




మహబుబాబాద్ జిల్లా డోర్నకల్ నందు ఈ నెల 2 నుండి 4 వరకు జరిగిన 69వ రాష్ట్ర స్థాయి ఎస్జీఎఫ్ క్రీడ పోటీలలో భద్రాద్రి జిల్లా కు చెందిన విద్యార్థులు వెయిట్ లిఫ్టింగ్ అండర్ 17 బాలుర విభాగం లో ఇద్దరికీ బంగారు పతకం, ఒక వెండి, ఒక కాంస్య పతకం సాధించడం జరిగింది. ఇందులో ఒకరు కొమ్ముగూడెం హైస్కూల్ విద్యార్థి కాగా మిగితా ముగ్గురు దుమ్ముగూడెం మండలంకి చెందిన విద్యార్థులు కె ధనుష్ ( బంగారు), బి. నౌశిక్(బంగారు),పి.అశ్రీత్ దివాకర్(వెండి ), ఎం. యశ్వంత్(కాస్యం) సాధించారు. ఈ నలుగురిలో ఇద్దరు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అవ్వడం పట్ల కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్జీఎఫ్ సెక్రటరీ వాసిరెడ్డి నరేష్, జిల్లా క్రీడల అధికారి పరందామారెడ్డి, కోచ్, కం పీడీ పి చైతన్య, టీం మేనేజర్ విజయ్ కుమార్, కొమ్ముగూడెం పీడీ రాము అభినందనలు తెలిపారు.

# రైతు సమస్యల పై ఉద్యమాలు ఉధృతం

*వైరా రూరల్ నవంబర్ 4 (ప్రభాతవార్త)*

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.మంగళవారం తెలంగాణ రైతు సంఘం వైరా మండల 4 వ మహాసభ విప్పలమడక గ్రామంలో ఘనంగా నిర్వహించారు.రైతు మహాసభలు ప్రారంభ సూచికగా తెలంగాణ రైతు సంఘం జెండా సినీయర్ రైతు నాయకులు నల్లమల కోటేశ్వరరావు ఎగురవేశారు.తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షులు మేడా శరబంధి అధ్యక్షతన జరిగిన మహాసభ లో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలు ,కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ నిబంధనలు పత్తి రైతులను గోస పెడుతున్నారని అన్నారు .ఎకరానికి 7 క్వింటాళ్ల పరిమితి ఎనిమిది లోపు తేమశాతం కిసాన్ కాపాస్ రిజిస్ట్రేషన్ పత్తి రైతులను ముప్పు తిప్పలు పెడుతున్నాయని పత్తి కొనుగోలు నిరాకరణ కై ప్రభుత్వం తీసుకొచ్చిన కఠిన నిబంధనలు ఎత్తివేసి ప్రభుత్వం ప్రకటించిన క్వింటాళ్ల కు ఎనిమిది వేల నూట పది రూపాయలు మద్దతు ధర కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అధిక వర్షాలతో పత్తి నాణ్యత దెబ్బతిన్నదని ఒకవైపు దిగుబడి తగ్గి రైతులు లబోదిబో అంటుంటే సీసీ నిబంధనలు మద్దతు ధరలు పొందకుండా చేస్తున్నాయని అన్ని నిబంధనలు ఎత్తివేసి మద్దతు ధరకు ప్రభుత్వం పత్తి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అమెరికా పెట్టుబడిదారులు తమ దేశం నుంచి వ్యవసాయ ఉత్పత్తులను భారతదేశానికి ఎగుమతి చేసేందుకు భారతదేశంలో పండే ఆహార పంటలు పత్తి మొక్కజొన్న పంటలను దెబ్బతీసే కుట్ర చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలపై అమెరికా






ప్రభుత్వం ప్రపంచ వాణిజ్య సంస్థలో కేసులు వేయటం ద్వారా ఇబ్బందులకు గురి చేస్తుందని అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఇండియా దిగుమతి చేసుకుంటే మనకు ఉరితాడు అవుతుందని అన్నారు అమెరికా ఒత్తిడి మేరకే విద్యుత్ ప్రైవేట్ ఈకరణ దిశగా అడుగులు వేసేందుకు అక్టోబర్ 9న విద్యుత్ సంస్కరణల సర్క్యులర్ రాష్ట్ర ప్రభుత్వాలకు పంపిందని విద్యుత్ సంస్కరణలు అమలు అయితే తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ ఉచిత విద్యుత్ లేకుండా పోతుందని అన్నారు మన దేశం వ్యవసాయ రంగంలో గణనీయమైన ప్రగతి సాధించినప్పటికీ రైతులు ఆదాయం లేక ఇబ్బందులు పడుతున్నారని గిట్టుబాటు ధరలు రైతుకు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ధన్ దాన్య యోజన పథకం కేవలం తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని మూడు జిల్లాలు జనగాం జిల్లాలోని అమలు చేయుటకు సంకల్పించడం ద్వారా అనుకున్న ఫలితాలు సాధించలేరని దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ సక్రమంగా అమలు కాలేదని రెండు లక్షల రూపాయలు దాటిన రైతులకు రుణమాఫీ చేస్తామని ముందస్తుగా బ్యాంకులకు రుణం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పి నేడు మాట మార్చి రైతులకు అన్యాయం చేసిందని ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ సంపూర్ణంగా చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదిరి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా కౌలు రైతులు సాగులో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని వారికి అవసరమైన సబ్సిడీలు బ్యాంకు రుణాలు ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు రైతులకు నేటి వరకు ఉపయోగకరంగా లేదని సాగు భూమి కలిగిన ప్రతి రైతుకు పట్టాదారు పాస్ పుస్తకం భూభారతి లో భాగంగా అందజేయాలని డిమాండ్ చేశారు దేశీ అవసరాలు అనుగుణంగా పంటల ప్రణాళికలు రూపొందించిఅమలు చేయాలని కోరారు. మహాసభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు చింత నిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు, , మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, తోట నాగేశ్వరరావు, మాజీ సర్పంచులు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జాన్ పాపయ్య, తొటకూర బాబురావు, ఎస్ కె మొయిద్దిన్ ,నీటి సంఘం మాజీ ఛైర్మన్ కొల్లా వెంకటేశ్వరరావు, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ మాగంటి తిరుమలరావు, డైరెక్టర్ బాణాల కృష్ణమాచారి, గాలి సాంబశివరావు,రైతు మహిళా నాయకురాలు గాలి అరుణ, ఎస్ కె మజీద్ బి ,రహినా,గరిడేపల్లి సుబ్బారావు, ఎస్ కె జానిమియా, అమరనేని అప్పారావు తోపాటు వందలాది మంది రైతులు పాల్గొన్నారు

## తుర్గ కాశ సంక్షేమ వైరా మండల అధ్యక్షుడుగా కమల్ ఏకగ్రీవ ఎన్నిక



*వైరా రూరల్ నవంబర్ 4 (ప్రభాతవార్త)*

తెలంగాణ తుర్కకాశ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ ఇమామ్ ఖమ్మం జిల్లాలోని వైరా మండల కమిటీని జింకల గూడెం గ్రామంలో ఏర్పాటు చేశారు. గ్రామ, మండల కమిటీ అధ్యక్షులుగా షేక్ కమల్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ప్రధాన కార్యదర్శి షేక్ ఇమామ్ వలి, ఉపాధ్యక్షులు షేక్ హాసన్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆటో సైదా,కోశాధికారి నాగుల్ మీరా, కమిటీ మెంబర్లు షేక్ హుస్సేన్, షేక్ జానీ, షేక్ మస్తాన్, షేక్ ఖాసిం, సయ్యద్ కరీం, సయ్యద్ అబ్దుల్, లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా షేక్ కమల్ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లా తురక కాశ సంక్షేమ సంఘం కమిటీల ఆదేశానుసారం తుర్కకాశాల అభివృద్ధికై తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## కామేపల్లి లో ఉరుములు,మెరుపులతో భారీ వర్షం అధిక వర్షాలతో ఆందోళనలో రైతులు



*కామేపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో మంగళవారం ఉరుములు,మెరుపులతో గంటల కొద్దీ భారీ వర్షం కురిసింది.ఈ వర్షంతో పత్తి, వరి,మొక్కజొన్న రైతులు తీవ్ర



ఆందోళన చెందుతున్నారు.పెట్టిన పెట్టుబడులు, తెచ్చిన అప్పులు తీరకపోగా మరింత అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నామని వాపోయారు.అధిక వర్షాలు తమ పాలి శాపంగా మారాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు.వరుణ దేవుడు ఇకనైనా శాంతించి పంటలను కాపాడా లని కోరుతున్నారు.ప్రభుత్వం పంట నష్ట పరిహారం తక్షణమే అందించి ఆదుకోవా లని దీనంగా రైతులు మొరపెట్టుకుంటు న్నారు.

## భక్తులతో కిటకిటలాడుతున్న శివాలయాలు

*కామేపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త:*

కార్తీక మాసం కొనసాగుతుంది.దీంతో ఈ మాసంలో ప్రతి రోజు అధిక సంఖ్యలో భక్తు లు దేవాలయాలకు తరలివెళ్తున్నారు.ఇక శివాలయాలు దీపాల కాంతులతో,శివనా మస్మరణతో మార్మోగుతున్నాయి.మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో లక్ష్మీ ్మదేవిని పూజిస్తు న్నారు.సహజంగా ప్రతి శుక్రవారం లక్ష్మీ ్మదే విని ఆరాధిస్తారు.కానీ కార్తీక మాసంలో ప్రతి రోజు లక్ష్మీ ్మదేవిని ఆరాధి స్తుంటారు. ఈ తరుణంలో మహిళలందరూ ఎదురు చూస్తున్న కార్తీక పౌర్ణమి బుధవారం వచ్చింది.అంటే బుధవారమే కార్తీక పౌర్ణమి.ఈ రోజు చాలా విశిష్టమైన రోజు కాబట్టి కొన్ని ఆచారాలు పాటించాలని పండితులు చెబుతున్నారు.కాబట్టి కార్తీక పౌర్ణమి రోజున సూర్యోదయానికి ముందే నిద్రలేచి తలస్నానం చేయాలి.ఈ తరుణంలో దేవాలయంలో కానీ, రావి లేదా తులసి చెట్టు వద్ద గానీ, నదీతీరంలో 365 వత్తు లతో దీపారాధన చేస్తే మంచిదని పుర ణాలు చెబుతున్నాయి.అంతేకాదు.. పగలంతా ఉపవాసం ఉండి.. సూర్యా స్తమయంలో దీపారాధన చేసి.. పరమేశ్వ రుడిని.. విష్ణుమూర్తిని పూజించాలి. ఈ రోజున పవిత్ర నదుల్లో స్నానం చేస్తారు.ఈ రోజున చేసే పూజలు, దీపారాధన గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి. కార్తీక పౌర్ణమి తో పాటు గురు నానక్ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభు త్వం రేపు అధికారికంగా సెలవు ప్రకటిం చింది.కాగా కామేపల్లి మండలం రామకృష్ణాపురం సువర్చల సహిత అభయాంజనేయ స్వామి దేవాలయంలోనూ కామేపల్లి గురు మందిరం, ఊట్కూరు,పండితాపురం తదితర శివాలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తులు సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించ నున్నారు.

## సామినేని రామారావును హత్య చేసిన నిందితులను అరెస్టు చేయాలి..

*కొణిజర్ల నవంబర్ 04 ప్రభాత వార్త:*

సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు, పాతర్లపాడు మాజీ సర్పంచ్, కామ్రేడ్ సామినేని రామారావు హత్యకు నిరసనగా కొనిజర్ల మండల కేంద్రంలో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది. తొలుత మండల పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి కామ్రేడ్ మాదినేని రమేష్ సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూలమాలవేసి నివాళులర్పించినారు. అక్కడ నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై,హత్యను ఖండిస్తూ, తక్షణమే నిందితులను పట్టుకొని శిక్షి ంచాలని నినాదాలు చేస్తూ బస్వాపురం రోడ్డు నందున్న అంబేద్కర్ విగ్రహం వద్ద సభా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ (ఎం) మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ కామ్రేడ్ సామినేని రామారావు హత్యతో ఆయన ఆశయాన్ని, ప్రజా ఉద్యమాలను ఆపలేరని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ గ్రామంలో సిపిఐ (ఎం) పార్టీ ప్రజాభిమానంతో విజయం సాధిస్తుందనే కుట్ర కోణంతోనే ఆయన్ని అడ్డు తొలగించుకుంటే గ్రామంలో ఎదురు ఉండదని స్థానికంగా ఉన్న కొందరు కాంగ్రెస్ నాయకులు దురుద్దేశకుట్రపన్ని, స్థానిక ఎమ్మెల్యే అండదండలతో బయట వ్యక్తులకు సుపారీ ఇచ్చి హత్య చేసినటువంటి అనుమానాస్పద విషయం మనకు అందరికీ తెలిసిందే. ఐనా హత్య జరిగి



నేటికి ఆరు రోజులవుతున్నా ఒక్క అనుమానితున్ని కూడా పట్టుకొని విచారించకుండా, తిరిగి హత్యకు గురైన కుటుంబ సభ్యులను పోలీసులు వేడిస్తున్నారని ఇట్టి చెర్యలు తగదని అన్నారు. ఏది ఏమైనప్పటికీ 73 సంవత్సరాల వయసున్న కమ్యూనిస్ట్ నాయకున్ని హత్య చేయటం అత్యంత దుర్మార్గమైనటువంటి చర్యగా ఖండించి, హత్యలతో ప్రజా పోరాటాలను ఆపాలనుకోవడం అంటే అంతకంటే మూర్ఖత్వం విషయం మరొకటుండదని హితవు చెప్పారు.పోలీస్ వారు తక్షణమే హత్య చేసిన నిందితులను అరెస్టు చేసి చట్టపరమైనటువంటి చర్యలను తీసుకోకపోతే కమీషనర్ కార్యాలయాన్ని సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ముట్టడిస్తామని హెచ్చరించారు.అనంతరం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్, పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య మాట్లాడుతూ కొనిజర్ల సెంటర్లోనే దేశానికి రాజ్యాంగాన్ని అందించిన బి.ఆర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షి గా అడుగుతున్నా మని..హత్య చేసిన నిందిత దుండగులను వెంటనే పట్టుకొని శిక్షి ంచాలని అన్నారు. కార్యక్రమంలో వైరా డివిజన్ కమిటీ సభ్యులు దొడ్డపునేని కృష్ణార్జునరావు, బోయినపల్లి శ్రీనివాసరావు, తాత పద్మ, మహిళా సంఘం జిల్లా నాయకురాలు తాళ్లపల్లి విజయ, పార్టీ మండల నాయకులు షేక్ అఫ్జల్, కట్టా రాంబాబు,పగిడిపల్ల కాటయ్య,పుల్లూరి వెంకటేశ్వర్లు, మంగా చెన్నారావు, లింగాల చిన్న ధానయ్య, జోనబోయిన అంజయ్య, బుర్రి గోపయ్య, నామా వెంకటి, కల్వకొలను రామారావు, చల్లా నారాయణ, యాసా వెంకటేశ్వర్లు, చింతనిప్పు వెంకయ్య, బొడ్డుపల్లి వీరభద్రం, తేజావత్ హరిచంద్,షేక్ మహిబూబ్ ఆలీ, కొప్పుల సాంబయ్య, కావూరి సత్యనారాయణ, చెరుకుమల్లి పురుషోత్తం, చెరుకుమల్లి మోహన్ రావు, కంపసాటి కృష్ణ, జట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు మద్దతు ధర కల్పించాలి

**- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు**

**ఇల్లందు, నవంబర్ 4 ప్రభాతవార్త :**

అన్ని రకాల పంటలకు మద్దతు ధర కల్పించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవు నూరి మధు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముకుందాపురం, కొమరారం గ్రామంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రదర్శన ధర్నా నిర్వహించి తహసిల్దార్ రవికుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు వర్షాలకు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. పండించిన పంటలు వర్షాల వల్ల తడిసి మొలకెత్తి కొన్ని చోట్ల పూర్తిగా మరికొన్ని చోట్ల పాక్షి కంగా దెబ్బతిన్నాయి అన్నారు. తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు



చేయాలన్నారు. దళారి దోపిడి ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు తుపాకుల నాగేశ్వరరావు, నాయకులు సత్యం, నాగేశ్వరరావు ,సారంగపాణి, నరసింహారావు, కృష్ణ ,రాజయ్య, కోటన్న, వెంకన్న, మాలు ,శంకర్, సరోజన ,మోతిలాల్, నరసింహారావు ,రామచంద్రు, సదయ్య, శ్రీను, ఎర్రయ్య, కోటయ్య, వేంపల్లి వెంకటేశ్వర్లు, కుంజా నరసయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## గుగులోత్ ధర్మ వర్ధంతి సభను జయప్రదం చేయండి

**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ**

**ఇల్లందు, నవంబర్, 4 ప్రభాతవార్త :**

గుగులోత్ ధర్మ రెండవ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ అన్నారు. మంగళవారం ఏలూరు భవన్లో జరిగిన మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోగులోత్ ధర్మకు నియోజకవర్గ ప్రజలతో అవినావా సంబంధం ఉందన్నారు. జీకే ఓ సి నిర్వాసితులు, తుని కాకు పోరాటం ,భూ పోరాటాలు, పోడు భూముల సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర వహించారన్నాన్నారు. గుగులోతు ధర్మ రెండవ వర్ధంతి సందర్భంగా మంగపేట తండా లో విగ్రహావిష్కరణ, స్థూపావిష్కరణ సభ





ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులు పాల్గొంటారన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్ కుమార్ ,తాళ్లూరి కృష్ణ, మోహన్ రావు ,బోస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## మార్కుల సాధనలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సింగరేణి

**ఇల్లందు అర్బన్, నవంబర్ 4, ప్రభాతవార్త :**

సింగరేణి స్కూల్ ని సందర్శించి జి.యం ఎడ్యుకేషన్ మంగళవారం ఇల్లందు ఏరియా లోని సింగరేణి స్కూల్ ని జి.యం ఎడ్యుకేషన్ వెంకట చారి సందర్శించారు. మొదట జి.యం కార్యాలయం ఇల్లందు ఏరియా జి.యం వి.కృష్ణయ్య ఇతర ఉన్నత అధికారులు వెంకట చారిని శాల్వాతో ఘనగా సత్కరించారు. అనంతరం సింగరేణి స్కూల్ ని సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడి పిల్లల చదువు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జి.యం ఎడ్యుకేషన్ వెంకట చారి మాట్లాడుతూ, ఈ 2025 26 విద్యా సంవత్సరంలో పాఠశాల మొదటి రోజు నుండే పిల్లవానికి ఇంటిగ్రేటెడ్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరంలో ఒలింపియాడ్, గేమ్స్, ఎన్సిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్, కల్చరల్ వంటి అన్నిటిలో పిల్లలకు హోలిస్టిక్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. గత సంవత్సరం



గమనించినట్లయితే ఎస్ఎస్సి రిజల్ట్స్ లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మా విద్యార్థులు మంచి మార్కులు సాధించారు అని మీరు కూడా మంచిగా చదివి స్కూల్ కి మా సింగరేణికి మంచి పేరు తెలవని అన్నారు. ఈ కార్యక్రమం లో యస్వోటు జియం రామస్వామి, ఏజీఎం (ఐఈడీ) గిరిధర్ రావు, ప్రభాకర్ డిజిఎం (పర్సనల్) అజ్మీర తుకారాం, డీజియం (ఫైనాన్స్) మధుబాబు పర్చర్సే అధికారి దిలీప్ కుమార్, ఎన్విరాల్ మెంట్ అధికారి యాన్.సతీష్ ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు సేవించడం వల్ల భవిష్యత్ నాశనం అవుతుంది

**- టేకులపల్లి ఎస్సై ఏ.రాజేందర్**

**టేకులపల్లి,నవంబర్ 4, ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల ప్రకారంగా మంగళవారం టేకులపల్లి లోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు గంజాయి, ఇతర మత్తు పదార్థాలను సేవించడం వలన కలిగే అనర్థాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గంజాయి ద్వారా భవిష్యత్తు నాశనం అవుతుందని, విద్యార్థులు,యువత, ప్రజలు సమాజం కలిసి గంజాయిని నిరోధించాలి అని, మత్తు పదార్థాలకు దూరంగా



ఉండాలని అన్నారు. అదే విధంగా సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి,టేకులపల్లి ఎస్సై ఏ. రాజేందర్ వివరించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎస్సై ఏ.రాజేందర్ పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పత్తి రైతులను ఆదుకోవాలని తహశీల్దార్‌కు వినతి

**పెనుబల్లి, నవంబర్ 04, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాలకు ప్రతి, వరి, మిర్చి పంటలు బాగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా చూసుకుంటే ప్రతి రైతుకు విత్తనాల దగ్గర నుంచి ఎరువులు, పురుగు మందులు కల్తీ ఒక భాగమైతే దానికి తోడు అకాల వర్షాలు వెరసి తెల్ల బంగారం పండించే రైతు కంట రక్తపు నీరులు కారుతున్నాయి. కనుక ఎలాంటి నాణ్యత ప్రమాణాలు లేకుండా ప్రభుత్వం బేషరతుగా మద్దతు ధరకు సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం పత్తి కొనుగోలు చేయాలని, తెలంగాణ రైతు సంఘం పెనుబల్లి మండల కమిటీ



డిమాండ్ చేస్తూ మంగళవారం పెనుబల్లి మండలం ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం అధ్యక్షులు చిట్టిమూదు కృష్ణ, కార్యదర్శి నల్లమల అరుణ ప్రతాప్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు విఠల్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గాయం తిరుపతిరావు, తడికమళ్ళ చిరంజీవి, చిమట విశ్వనాథం, కందే సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**- మాజీ ఎంఈఓ పిల్లి శ్రీనివాసరావు**

**ఇల్లందు రూరల్ నవంబర్ 4 ప్రభాతవార్త :**

రిటైర్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని మాజీ ఎంఈఓ పిల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఈ మేరకు ఆయన మాట్లాడారు. రిటర్మెంట్ అయినా ఉద్యోగ , ఉపాధ్యాయులకు బకాయిలు రాకపోవడంతో అవస్థలు పడుతున్నారన్నారు. పెళ్లిళ్ల చేయలేక , ఇండ్ల నిర్మాణానికి తీసుకొచ్చిన డబ్బులు చెల్లించలేక, బ్యాంకు ఇఎంఐలు చెల్లించలేక, ఉన్నత చదువులకు తెచ్చిన రుణాలు ఈఎంఐ కట్టలేక, ఆరోగ్యపరంగా చికిత్సలు చేయించుకోలేక అనేక బాధలు పడుతున్నారన్నారు. కొంతమంది రిటైర్మెంట్ అయిన ఉద్యోగులు బకాయిలు తీసుకోకుండానే మృతి చెందారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు నెలలు పిఆర్సి అమలు చేస్తామన్నారు. పెండింగ్లో ఉన్న డి ఏ లన్నిటిని వెంటనే విడుదల చేస్తామన్నారు. కానీ నేటి వరకు ఈ హామీలన్నీ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు వెంటనే నిలిచిపోయిన బకాయిలను విడుదల చేసి రిటైర్మెంట్ ఉద్యోగులకు అండగా నిలబడాలని కోరారు.

## బిఆర్ఎస్ నాయకుల మాటలు హాస్యాస్పదం

**గుండాల, నవంబరు 4 ప్రభాతవార్త :**



బిఆర్ఎస్ మండల నాయకులు మాట్లాడే మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దార అశోక్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సహాయ సహకారాలతో కాంగ్రెస్ పార్టీ జెండాపై గెలిచి తర్వాత వారి స్వలాభం కోసం గులాబీ కండువా కప్పుకుని తల్లి పాలు తాగి రొమ్ము మీద తన్నిన మాదిరి తమ నాయకుడు గతం నుండి ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని కబ్జా చేసి బిఆర్ ఎస్ భవన్ గా మార్చుకున్నాడని ఆరోపించారు. ఏ అధికారం లేని నాడు కూడా మా పార్టీ కార్యాలయం మాకు కావాలని పోరాడిన ఘనత మా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకే సొంతం, అధికారం ఉన్నా లేకున్నా ఆ భవనం కాంగ్రెస్ పార్టీ కి మాత్రమే సొంతం, అయిదేండ్లుగా మా భవనాన్ని మాకు లేకుండా చేసి మా ఓపిక ను పరీక్షి ంచిన మీకు మా కాంగ్రెస్ పార్టీ శ్రేణులం అంతా కలిసి బుద్ధి చెప్పే కార్యక్రమం నిర్వహించామని అన్నారు. మీకు నిజంగా చిత్త శుద్ధి ఉంటే వారి కార్యాలయాన్ని నాడు కబ్జా చేసుండకపోతే నేడు ఈ పరిస్థితి మనకు రాకుండేది గా అని మీ నాయకుడ్ని ప్రశ్నించండి అని సూచించారు.మొదట ఆజ్యం పోసిందే మీ నాయకుడు కదా అని అన్నారు. ఎలాంటి కేసులకు భయపడేది లేదని మా భవనాన్ని మేము స్వాదీన పర్చుకోవడం కూడా నేరమేనా అని అన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం సహకరించాలి

**ఇల్లందు టౌన్, నవంబర్ 4, ప్రభాతవార్త:**



డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలని ఇల్లందు డిఎస్పి ఎన్ చంద్ర భాను కోరారు. మంగళవారం మాదకద్రవ్యాల (డ్రగ్స్) పై పోలీస్ శాఖ చేస్తున్న యుద్ధంలో చేతన్యం అనే కార్యక్రమం 21పిట్ ఏరియా విజయలక్ష్మి నగర్, తిలక్ నగర్ లలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ కు యువత అలవాటు పడి వారి బంగారు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారన్నారు. తల్లిదండ్రులు సైతం వారి పిల్లల నడవడికలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూ ఉండాలని కోరారు. డ్రగ్స్ అమ్మకాలు, సేవించడం, రవాణా చేస్తున్నట్లు తెలిస్తే పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ తాటిపాముల సురేష్, ఎస్ఐ లు సూర్య, హసీనా, పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామ పంచాయతీల మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి..

## - తహసీల్దార్ కార్యాలయం ముందు ఏఐకేఎంఎస్ ధర్నా

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 4:**

తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలు, బలమైన గాలులకు పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని (ఏఐకేఎంఎస్) అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. తహసిల్దార్ శ్రీనివాస్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ ఎంఎల్, న్యూ డెమోక్రసీ పార్టీ సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడారు. తుఫాను కారణంగా రైతులు సాగు చేసిన పత్తి, మిర్చి, బొప్పాయి, కూరగాయల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. ప్రభుత్వం




తక్షణమే క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి నష్టాన్ని అంచనా వేయడంతో పాటు, పరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులకు ఎకరానికి 25వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వల్లోజి రమేష్, ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు తెల్ల వెంకటేశ్వర్లు, బత్తుల గోపి, నరేష్, కల్తి నరసింహారావు, సీతయ్య, కూరాకుల నరసింహారావు, సురేష్, సాగర్, జీవన్, మనోజ్ పాల్గొన్నారు.

# ఖమ్మంలో సిపిఎం భారీ నిరసన ప్రదర్శన

## - సామినేని హంతకులను కాపాడే రీతిలో పోలీసుల విచారణ

## - న్యాయబద్ధ విచారణ సాగకపోతే పోలీసు కార్యాలయాల ముట్టడి

## - ఐదు రోజులైనా నిందితులను తేల్చటంలో సీపీ తాత్సారం

## - రామారావు హత్య కేసు విచారణ సాగుతున్న తీరుకు నిరసనగా ఖమ్మంలో సీపీఐ(ఎం) ప్రదర్శనలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని, నున్నా



**ఖమ్మం నవంబర్ 4, ప్రభాతవార్త:**



ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏ నియోజకవర్గంలో లేని హత్యల పరంపర కేవలం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిరలోనే ఎందుకు కొనసాగుతోందని సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి, చింతకాని మండలం పాతర్లపాడుకు చెందిన సామినేని రామారావు హత్య జరిగి ఐదురోజులు అవుతున్నా నిందితులను తేల్చటంలో పోలీసుశాఖ, సీపీ నిరక్ష్యం వహిస్తున్నాడని ధ్వజమెత్తారు. హంతకులను కాపాడే రీతిలో విచారణ సాగుతోందని ఆరోపించారు. నిందితులను వదిలి బాధితులను ఇబ్బంది పెట్టే రీతిలో ఎంక్వైరీ ఉందన్నారు. రాజ్యాంగ బద్ధంగా, న్యాయబద్ధంగా విచారణ సాగకపోతే పోలీసు కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. రామారావు హత్యకేసు విచారణ సాగుతున్న తీరుకు నిరసనగా సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ, ఖమ్మం రూరల్ మండల కమిటీల ఆధ్వర్యంలో నగరంలో మంగళవారం నిరసన ప్రదర్శన చేపట్టారు. స్థానిక పాతబస్టాండ్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ వైరా రోడ్డుమీదుగా జడ్పీ సెంటర్ వరకు సాగింది. ఈ సందర్భంగా పార్టీ ఖమ్మం డివిజన్ కార్యాదర్శి వై. విక్రమ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి మన్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేశ్తో కలిసి పోతినేని సుదర్శన్ రావు మాట్లాడారు.ఓ మంచి విప్లవకారుడైన రామారావును అక్టోబర్ 31వ తేదీన హత్యచేశారని తెలిపారు. మధిర నియోజకవర్గంలో కొనసాగుతున్న హత్యల పరంపరలో భాగంగా కాంగ్రెస్ గూండాలు కుట్ర పన్ని హత్యచేశారన్నారు. ఈ హత్య జరిగె ఇప్పటికీ ఐదురోజులు అవుతోందని, ఘటన చోటుచేసుకోగానే పోలీసు క్లూస్ టీంలు, డాగ్ స్క్వాడ్లు: వచ్చాయని, సీపీ సునీల్ దత్ వచ్చి కేసును వెంటనే ఛేదిస్తామన్నారు. ఈ కేసు విషయంలో పోలీసుశాఖ వ్యవహరిస్తున్న తీరు అత్యంత దుర్మార్గంగా ఉందని విమర్శించారు.ఖినిందితులు ఫలానా వాళ్లు... వాళ్లను పట్టుకుని శిక్షి ంచండిఖి అని రామారావు భార్య స్వరాజ్యం స్వయంగా పిటీషన్ ఇచ్చారని తెలిపారు. రామారావు గారి భార్య నిందితులు ఎవరని పేర్కొన్నారో.... వారందరూ గ్రామంలోనే ఉన్నారని చెప్పారు. కానీ పోలీసు విచారణ రామారావు కుటుంబంపై సాగుతోందా? లేక నేరస్తులను పట్టుకోవాలనే రీతిలో విచారణ చేస్తున్నారా? అని ప్రశ్నించారు. పోలీసుశాఖ వ్యవహరించే తీరు ముద్దాయిలను కాపాడే పద్ధతిలో ఉందన్నారు. భట్టి ఎప్పుడైతే ప్రధాన పదవుల్లోకి వస్తారో... అప్పుడు మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ గూండాలు ప్రజా నాయకులను చంపివేయటమే లక్ష్యంగా పనిచేస్తున్నారని ధ్వజమెత్తారు. పందిళ్లపల్లిలో అలవాల శ్రీనివాస్, గోవిందాపురం (ఎల్)లో ఎర్రబోయిన నాగేశ్వరరావు, ఇప్పుడు పాతర్లపాడులో సామినేని రామారావును అలాగే చంపివేశారన్నారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరుకు ... జరుగుతున్న హత్యలకు.. భట్టి విక్రమార్క పవర్లోకి రావడానికి మధ్య విడదీయరాని బంధం ఉందన్నారు. సీపీ సునీల్ దత్ దీనిని రాజకీయ హత్యగా పరిగణించడానికే సుముఖంగా లేరన్నారు. రాజకీయ హత్యగా పేర్కొనాలని ఎవరంటే.. వారిని ముద్దాయిగా చేస్తామని సీపీ హెచ్చరిస్తున్న తీరు అభ్యంతరకరం అన్నారు. హత్య జరిగి ఐదురోజులైంది... మీరూ వచ్చారు.. మీ కుక్కలు వచ్చాయి... మీ క్లూస్ టీంలు వచ్చాయి కదా..? ఏమి చేశారు ఇప్పటి వరకు... ఫలానా వాళ్లు ముద్దాయంటే వారిని అరెస్టు చేస్తామంటారా? అని నిలదీశారు. ఖి అధికార యంత్రాంగం ఉంది కదా... భట్టి విక్రమార్క ఉపముఖ్యమంత్రిగా ఉన్నారు కదా.. ఆయన మధిరకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు కదా... అక్కడి విచారణ పద్ధతిలో ఎంక్వైరీ చేస్తాం... పోలీసు పద్ధతిలో కాకుండా కాంగ్రెస్ రీతిలో నిర్వహిస్తాం.. నేరాన్ని తెలుసుకునే పద్ధతిలో విచారణ చేయమనిఖి సీపీ గారు చెప్పండని ప్రశ్నించారు. పోలీసువారు అలాగే విచారిస్తే ప్రజలే విచారిస్తారు... వారే దోషులను తేల్చుతారు... శిక్షిస్తారు... జాగ్రత్త అని హెచ్చరించారు. ఎందుకు మీరు విచారణను కాలేజీలు, స్కూళ్లు, ప్రిన్సిపాళ్లు, బంధువులు, రామారావు కుటుంబానికి ఎందుకు పరిమితం చేస్తున్నారని ప్రశ్నించారు.

## - దొంగలకు సద్దులు మోసే పద్ధతిలో విచారణ

దొంగలకు సద్దులు మోసే పద్ధతిలో విచారణ సాగుతోందని పోతినేని ధ్వజమెత్తారు. న్యాయమైన, రాజ్యాంగ పద్ధతిలో విచారణ చేస్తే సరేసరి... లేదంటే సీపీఐ(ఎం) సహించదని హెచ్చరించారు. "భట్టి విక్రమార్కను హెచ్చరిస్తున్నాం. మీరు ఉపముఖ్యమంత్రి అయిన తర్వాత మధిర నియోజకవర్గంలోనే హత్యలు ఎందుకు జరుగుతున్నాయో సమాధానం చెప్పాలి?, నేరస్తులు స్పష్టంగా చెబుతున్నారు... మాకు సారున్నారు... మాకు మేడం ఉన్నారు.. ఏమి చేసినా సార్, మేడం చూసుకుంటారు... అట్లాగే చూసుకుంటారా? హత్యలు, రౌడీయిజం, గూండాయిజం, అన్యాయం చేసినవాళ్లను ఇలాగే చూసుకుంటామంటే చెప్పండి... అప్పుడు ఎలా చూసుకోవాలో మేము కూడా చూసుకుంటాం... రాజ్యాంగబద్ధమైన పద్ధతుల్లో ఉండాలి తప్ప, చూసుకోవాలనే పద్ధతుల్లో మేము లేము చూసుకోవాల్సి వస్తే మాకూ చేతనవుతుంది. ఎట్లా చూసుకోవాలో.. చూసుకోవడానికి సిద్ధపడే పద్ధతిలో మేము లేం. కానీ అదే తప్పనిసరైతే తప్పక చూసుకుంటామని పోతినేని హెచ్చరించారు. పోలీసు యంత్రాంగం వెంటనే అప్రమత్తమై చర్యలు తీసుకోకపోతే ఇది ఇక్కడికే పరిమితం కాదన్నారు. మొత్తం పోలీసు కార్యాలయాలను ముట్టడిస్తామని సూచించారు. దోషులను తేలేదాకా... సరిగ్గా దోషులను నిర్ధారించి శిక్ష వేసే వరకూ ఆందోళనలు కొనసాగుతాయని, రామారావుకు విప్లవ జోహార్లు తెలుపుతూ ముగించారు.

## - అధికార పార్టీ హంతకులను తప్పించే యత్నం

## - నున్నా నాగేశ్వరరావు

అధికార పార్టీకి చెందిన హంతకులను కేసు నుంచి తప్పించే ప్రయత్నం జరుగుతోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఈ హత్యకు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. హత్యలను ఆపు చేయించకపోతే మూల్యం తప్పదన్నారు. విచారణ ప్రారంభం కాకముందే రాజకీయ హత్య కాదు అని సీపీ ఎలా అంటారని ప్రశ్నించారు. హత్య, మాఫియా రాజకీయాలను ఖండించాలని పిలుపునిచ్చారు. హంతకులను పట్టుకునే దాకా సీపీఐ (ఎం) నిద్రపోదు అన్నారు. ఉద్యమాలతోనే సమాధానం చెబుతామన్నారు. హత్యా నిందితులు మీ పక్కనే ఎందుకు తిరుగుతున్నారని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేశ్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి పద్మ, వన్టేన్, టూటౌన్, త్రీటౌన్, ఖానాపురం హావేలీ, రఘునాథపాలెం, ఖమ్మం రూరల్ మండలాల కార్యదర్శులు నాగుల్ మీరా, బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీనివాసరావు, దొంగల తిరుపతిరావు, ఎస్. నవీన్రెడ్డి, ఊరడి సుదర్శన్రెడ్డి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మీరాసాహెబ్, సంద్ర ప్రసాద్, మెరుగు సత్యనారాయణ, మెరుగు రమణ, బండారు రమేశ్, ఎంఎ జబ్బార్, తుమ్మా విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తా..

## - ఎంపీడీవో పూరేటి అజయ్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, నవంబర్ 4:**




ఇటీవల కొద్దిరోజుల క్రితం ప్రభుత్వం గ్రూప్ 1 ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఎంపీడీవోగా ఎంపికైన అభ్యర్థులను ప్రకటించింది. ఇందులో భాగంగా జూలూరుపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పూరేటి అజయ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించిన అనంతరం తొలిసారిగా జూలూరుపాడు ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని, ముందుగా అభివృద్ధిలో భాగంగా గ్రామాల్లో ప్రజల సమస్యలపై దృష్టి సారిస్తానని అన్నారు. పల్లె ప్రజలకు గ్రామాల్లో అవసరమైన మౌళిక వసతుల కల్పన కోసం ఆయా శాఖల ఉద్యోగుల సమన్వయంతో పనిచేయటం జరుగుతుందన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్య, అంతర్గత రహదారుల మరమ్మత్తులు వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ఓ ప్రణాళిక ప్రకారం మండలంలోని అన్ని శివారు గ్రామాలను సందర్శించనున్నట్లు ఆయన తెలిపారు.

# జన చైతన్య రథయాత్ర మండలంలో విస్తృత ప్రచారం

**ములకలపల్లి నవంబర్ 4 ప్రభతవార్త :**





ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ములకలపల్లి మండలంలో జన చైతన్య రథయాత్ర ఉధృతంగా ప్రచార రథంతో పార్టీ నాయకులు గ్రామ గ్రామాన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్రాయ లోక్ దళ్ నాయకులు ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వారు కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్యం పరుస్తూ, హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని కోరుతూ పార్టీ శ్రేణులు ప్రజల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేశారు.ఈ ప్రచారంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడకం ప్రసాద్ దొర నాయకత్వం వహించారు. వీరితో పాటు, ములకలపల్లి మండల అధ్యక్షులు వాడే రమేష్, కార్యకర్తలు కోండ్రు బాబురావు, పెంటయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అరోమా కాఫీ షాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**కల్లూరు, నవంబర్ 04, ప్రభాతవార్త:** కల్లూరు మున్సిపాలిటీ మెయిన్ రోడ్ లో చంద్రుపట్ల రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన అరోమా కాఫీ షాపును సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మంగళవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాఫీ షాప్ యాజమాన్యాన్ని అభినందించి, వ్యాపారంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ మండల ప్రజలు కొరకు రుచికరమైన టీ ,కాఫీ అందించాలనే ఉద్దేశంతో ఈ షాప్ ఏర్పాటు చేయడం జరిగిందని, నవంబర్ 5వ తారీఖు నుండి షాప్ లో అన్ని రకాల టీ, కాఫీ ,లెమన్, గ్రీన్ టీ ,అల్లం బెల్లం టీ మొదలైనవి



అందుబాటులో ఉంటాయని మండల ప్రజలు వ్యాపార అభివృద్ధికి సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లాకు వెయిట్ లిఫ్టింగ్ క్రీడా పతకాల పంట

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :


గత సంవత్సరం దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన దుమ్ముగూడెం విద్యార్థులు ఈ నెల రాష్ట్ర స్థాయిలో డోర్నకల్‌లో జరిగిన 69వ ఎస్‌జీఎఫ్ క్రీడలలో వెయిట్ లిఫ్టింగ్ అండర్ 17 బాలుర విభాగంలో ఆరుగురు విద్యార్థులు ప్రాతినిధ్యం వహించగా వారిలో నలుగురు విద్యార్థులు రెండు బంగారు పతకాలు, ఒక వెండి పతకం, ఒక కాంస్య పతకం సాధించారు. ఇలా సాధించిన వారిలో ముగ్గురు దుమ్ముగూడెం గ్రామానికి చెందిన వారు కావడం విశేషం. వారిలో కరుకు ధనుష్ గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారు. బీ.నౌషిక్ గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయిలో ఎంపిక




అయ్యారు.పొడకలపల్లి ఆశ్రిత్ దివాకర్ సిల్వర్ మెడల్ సాధించాడు. వీరిలో ధనుష్, నౌషిక్‌లు అరుణాచల్ ప్రదేశ్‌లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం మండల విద్యాశాఖాధికారి సున్నం సమ్మయ్య అభినందించారు.

# దుమ్ముగూడెం మండలంలో విస్తృతంగా పర్యటించిన పొదెం వీరయ్య

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలలో బుధవారం విస్తృతంగా పర్యటించారు. గిరిజన ప్రజలతో ముఖాముఖి సమావేశమై, వారి జీవన పరిస్థితులు, ప్రభుత్వ పథకాల అమలు, సమస్యలు, అవసరాలపై సమగ్రంగా తెలుసుకున్నారు.దుమ్ముగూడెం మండలం పైడిగూడెం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు ఇల్లు కాలి నీడ కోల్పోయిన కణితి సమ్మయ్యకు, పివి చారిటబుల్ ట్రస్ట్ - విజయవాడ అందించిన రూ.5వేలను ఆర్థిక సాయాన్ని పొదెం వీరయ్య చేతుల మీదుగా అందజేశారు. అనంతరం అదే మండలంలోని మానుగట్ట గ్రామాన్ని సందర్శించి అక్కడ గిరిజన కుటుంబాలతో భోజనం చేసి, వారి సమస్యలు



విద్యుత్ సౌకర్యం లేకపోవడం, అలాగే ఎస్టీ సర్టిఫికెట్‌ల గురించి వివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ గ్రామానికి దశాబ్దాలుగా రోడ్డు కనెక్టివిటీ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పొదెంకు వివరించారు.వెంటనే స్పందించిన పొదెం వీరయ్య జిల్లా కలెక్టర్‌కు లిఖితపూర్వక వినతిపత్రం అందజేస్తూ, మానుగట్ట గ్రామానికి రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, కోరారు. అలాగే ఏవైనా అటవీ సంబంధిత అడ్డంకులు ఎదురైతే వాటిని తన దృష్టికి తక్షణమే తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు వీరమాచనేని వినీల్ ఉపాధ్యక్షులు నటరాజ స్వామి తెల్లం హరికృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ది ప్రవీణ్, మండల ఎస్టీ సెల్ నాయకులు కంగళ వెంకటేష్, కట్టం కృష్ణ, మట్టా నరసింహారావు, సొందే తిరుపతిరావు, కుర్సం మారయ్య, వర్స ప్రసాద్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ వాసం రాంకుమార్, సయ్యాద్ హస్మతుల్లా, వాసిరెడ్డి సాంబశివరావు, కొల్లపూడి అమృత వరుణ్, మణికంఠ, మరియు స్థానిక నాయకులు, గిరిజన పెద్దలు, యువత, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకట్రావుని నిలదీసిన బిఆర్ఎస్ శ్రేణులు..

చర్ల,నవంబర్ 4,( ప్రభాతవార్త):

గత 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ తెల్లం వెంకట్రావు గారిని కష్టపడి ఎమ్మెల్యే గా గెలిపించిన బిఆర్ఎస్ కార్యకర్తలకు ఏ ఒక్క సంక్షేమ పథకాలు అందడం లేదని గెలిపించిన కార్యకర్తలకు అన్యాయం జరుగుతుంది అని తెల్లం వెంకట్రావు గారిని ఈరోజు చర్లలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నిలదీయడం జరిగింది గత 10 సంవత్సరాలు పార్టీ అధికారంలో ఉన్న స్థానిక్ష్మ వేరే పార్టీ కావడంతో సంక్షేమ పథకలు ఏవీ కూడా కార్యకర్తలకు అందలేదు అని ఈ సార్వత్రిక ఎన్నికల్లో కార్యకర్తలు రేయింబవళ్ళు కష్టపడి గెలిపించించారు అని కానీ ఇప్పటివరకు ఒక్క సంక్షేమ పథకం కూడా కార్యకర్తలకు అందడం లేదు అని మళ్ళీ ఇప్పుడు కూడా గతంలో లాగే వారికే మేలు జరుగుతుంది అని ఇకనైనా మిమ్మల్ని గెలిపించిన కార్యకర్తలకు సంక్షేమ పథకాలు అందేలా చేయాలి అని డిమాండ్



చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన నాయకులు కాకి అనిల్ సోషల్ మీడియా ఇంచార్జ్ పంజా రాజు తీది సెల్ అధ్యక్షులు గోరంట్ల వెంకటేశ్వరరావు యూత్ అధ్యక్ష కార్యదర్శులు అంబోజీ సతీష్ కుప్పల నిరంజన్ యూత్ నాయకులు తడికల బుల్లెబాయి సంతపురి సతీష్ గోగికర్ ప్రేమ్ కుమార్ చెన్నుమల్ల వంశి తదితరులు పాల్గొన్నారు

# వైద్యశాలను పరిశీలించి డిల్లీ బృందం

చర్ల,నవంబర్ 4,( ప్రభాతవార్త ):

మండలంలోని సత్యనారాయణపురం కొయ్యారు ప్రాథమిక ఆరోగ్యం కొయ్యారు ను డిల్లీ నుండి వచ్చిన సిఎంఆర్ "కామన్ రివ్యూ మిషన్ " డాక్టర్ గురిందర్ బర్ సింగ్ బృందం మంగళవారం సందర్శించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న అన్ని ఆరోగ్య సేవలను అన్ని నేషనల్ ప్రోగ్రాం ఏ విధంగా జరుగుతున్నాయో తెలుసుకోవడం జరిగింది. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్లలో జరుగుతున్న ఆరోగ్య సేవలను తెలుసుకోవడం జరిగింది. ల్యాబ్ లను,





ఫార్మసీని తనిఖీ చేయటం జరిగినది.ఆశా కార్యకర్తలు తమ పరిధిలో ఉన్న గ్రామాల్లో ప్రజలకు ఏ విధంగా సేవలందిస్తున్నారు వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ప్రతి సేవలను క్షణం గా పరిశీలించి. డాక్టర్ శ్రీధని మరియు సిబ్బందిని అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయలక్ష్మి మ్మ, ఎన్ సి డి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మధువరన్ మరియు మరి జిల్లా ఆరోగ్య సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అణిచివేత ఉన్నంతకాలం తిరుగుబాటు తప్పదు

## - సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు తుపాకుల నాగేశ్వరరావు

ఇల్లందు రూరల్ నవంబర్ 4 ప్రభాతవార్త :




దేశంలో దోపిడీ పీడన అణిచివేత కులం మతం ఫాసిజం ఉన్నంతకాలం తిరుగుబాటు ఉంటుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు తుపాకుల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొమరారం గ్రామంలో అమరవీరుల స్మారక వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో అమాయక ఆదివాసి గిరిజన ప్రజలను బూటకపు ఎన్కౌంటర్ చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ పరిపాలన సాగిస్తుందన్నారు. భూమి భుక్తి విముక్తి పోరాటంలో అమరులు ఎప్పటికీ శాశ్వతంగా ప్రజల హృదయాలలో సజీవంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొడుగు నరసింహారావు, మోతిలాల్, మూడు మాలు, కృష్ణ ,భద్రయ్య , నరసయ్య, పాపన్న ,సంతు, శ్రీను, జీవన్, బిచ్చ ,దేవా ,నాగన్న ,ధర్మయ్య, రామ్ చంద్ ,సక్రం ,హచ్చ, కౌసల్య, హరీష్, శ్రీను, లక్ష్మ్మ, రమేష్, సురేష్, దేవుల ,బిక్షం, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సి ఆర్ ఎం టీం డాక్టర్ గురుబిందర్ సింగ్

ఇల్లందు, నవంబర్ 4 ప్రభాతవార్త :



ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రిని కేంద్ర ప్రభుత్వానికి చెందిన సి ఆర్ ఎం టీం డాక్టర్ గురుబిందర్ సింగ్ వారి సిబ్బంది తో కలిసి సందర్శించారు. సోమవారం రాత్రి పట్టణంలోని ఇల్లందు ప్రభుత్వాసుపత్రి నీ సందర్శించి అందుతున్న సేవలు సౌకర్యాలు సదుపాయాలు రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో సేవలందించేందుకు సరిపోయే సిబ్బంది లేకపోయినా రోగులకు అందుతున్న సేవలను చూసి ఆస్పత్రి వర్గాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ జయలక్ష్మి మ్మ, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, హర్షవర్ధన్ , వైద్యులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కిరాణా షాపుల్లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

గుండాల, నవంబర్ 4 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని కిరాణా షాపుల్లో , బేకరీలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు మంగళవారం తనిఖీ చేశారు. కిరాణా షాపుల్లో కాలం చెల్లిన శీతల పానీయాలు, తిను బండారాలు విక్రయిస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శరత్, ఎనాలసిస్ ఆఫీసర్ రతన్ మండల కేంద్రంలోని కిరాణా షాపుల్లో బేకరీలో తనిఖీలు చేసి అసంతృప్తిని వ్యక్తపరిచారు. నిబంధనలు అతి క్రమించడంతో వారికి నోటీసులు అందజేశారు. ఇప్పటికైనా వ్యాపారులు కాలం చెల్లిన, నాణ్యతలేని వస్తువులను విక్రయించరాదని సూచించారు. తాము 15 రోజుల్లో మళ్లీ తనిఖీ చేస్తామని, ఇదే పరిస్థితి కనిపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల తహసీల్దార్ ఖాసీం, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.